# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 181 | గురువారం 26-6-2025 | పేజీలు : 12 | వెల-3




# జాడలేని వరుణుడు

## సారంగాపూర్‌లో దుక్కులు దున్ని సిద్ధం చేసిన భూమి

రుతుపవ ణాలు ముందే రావడంతో ఈ యేడు సాగుకు ఇబ్బం దిలేదని రైతులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. వర్షాకా లం ప్రారంభమైనా సరైన వర్షాలు లేక వ్యవసాయాధా రితంగా ఉన్న జిల్లాలో పంటల సాగు ప్రశ్నార్థకంగా మారింది. పంట కాలనానికి పక్షం రోజుల ముందు గానే కుండపోతను కురిపించింది. దీంతో రైతులు సాగు పనులు మొదలు పెట్టారు. ముందే మురి పించిన వర్షాలు అసలు సమయంలో ముఖం చాటేశాయి.

**వరుణుడి కరుణకోసం..**

మే నెలలోనే రుతుపవనాల రాకతో వర్షాలు కురిసి రైతాంగం పొలం బాట పట్టింది. పదహారు రోజుల ముందుగానే దుక్కులు సిద్ధం చేశారు. అనుకూలమైన వాతావరణం ఉండడంతో వరి నార్లు పోశారు. అనేక ప్రాంతాల్లో వెదజల్లే పద్ధతిలో వరి సాగు చేపట్టారు. పక్షం రోజులకు పైగా చినుకు రాలకపోవడంతో ఆకా శం వైపు ఆశగా చూస్తున్నారు. మొలక శాతం అం తంత మాత్రంగానే వస్తుండడంతో ముమ్మందు సాగుకు తంటాలు తప్పవనే మీమాంసలో పడ్డారు.మేలో

**అధికం... జూన్‌లో లోటు**

ఈ యేడు సాధారణం కన్నా అధిక వర్షపాతం నమోదు అవుతుందని వాతావరణ శాఖ సూచించింది. భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని అధికా రులు అంచనా వేశారు. మే నెలలో అధిక వర్షపాతం నమోదు



# తల్లికి గౌరవమూ ఇస్తాం

- 5న తల్లిదండ్రులు, విద్యార్థులు, టీచర్లతో విస్తృత భేటీ: లోకేశ్
- మహిళల ఆశీర్వాదంతోనే గద్దెనెక్కాం
- కూటమి గెలుపు ప్రజల విజయం..
- వారి విశ్వాసం వమ్ముకానివ్వను
- బ్రాహ్మణితోపాటు నేనూ ఇంటి పనులు చేస్తా
- చంద్రబాబు ప్రతి విజయం వెనుక నా తల్లి
- మచిలీపట్నం సభలో లోకేశ్ స్పష్టీకరణ

ప్రభుత్వం మహిళలకు 'తల్లికి వందనం' ఇచ్చి ఊరుకోవడం లేదని, వారిని అన్ని విధాలా గౌరవిస్తుందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి లోకేశ్ అన్నారు. మంత్రిగా బాధ్యతలు స్వీకరించాక తొలిసారి బందరు వచ్చిన ఆయన.. మూడు స్తంభాల సెంటర్‌లో జరిగిన బహిరంగ సభలో మాట్లాడారు. 'తల్లికి వందనం' లబ్ధిదారులు, బడికి వెళ్లే పిల్లల భవిష్యత్‌కు బాసటగా నిలుస్తామన్నారు. వచ్చే నెల 5వ తేదీన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తున్నామని.. తల్లిదండ్రులు తమ సమస్యలను చెప్పుకోవడానికి అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. మహిళలకు




# కలల నుంచే మంచి ఆలోచనలు

- దేశ భవిష్యత్ యువత చేతిలోనే
- 'ఆపరేషన్ సిందూర్'లో మచిలీపట్నం
- బెల్‌లో తయారైన డ్రోన్ల వినియోగం
- స్నాతకోత్సవంలో గవర్నర్ నజీర్ వెల్లడి
- అన్ని సమస్యలకు విద్యతో పరిష్కారం: లోకేశ్

యువత చేతిలోనే దేశ భవిష్యత్ ఆధారపడి ఉందని గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు. యువత కలలు కనాలని.. కలల నుంచే మంచి ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయని చెప్పారు. కృష్ణా విశ్వవిద్యాలయం 6, 7, 8 స్నాతకోత్సవ కార్యక్రమం యూనివర్సిటీలోని అల్లూరి సీతారామరాజు ఆడిటోరియంలో బుధవారం జరిగింది. ఇందులో గవర్నర్‌తో పాటు విద్యామంత్రి లోకేశ్ కూడా పాల్గొన్నారు. 'మనస్సులో భయం లేకుండా, తలెత్తుకుని ఉండేచోట, జ్ఞానం స్వేచ్ఛగా ఉండే చోట, ప్రపంచం ఇరుకైన ఇంటి గోడల ద్వారా ముక్కలుగా విభజితం కాని చోట, పదాలు సత్యపులోతు నుంచి వెలువడేచోట ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ముందుకు సాగ వచ్చు' అని విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ చెప్పిన మాటలను గవర్నర్ తన ప్రసంగంలో గుర్తు చేశారు యువత నైతిక విలువలను అలవరచుకుని, సాంకేతికపరంగా జరుగుతున్న మార్పులను అవలోకనం చేసుకుని ముందుకు సాగాలన్నారు. కమ్యూనికేషన్ ఇంజనీరింగ్‌లో కృష్ణా యూనివర్సిటీ భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బెల్)తో ఒప్పందం కుదుర్చుకుందని, ఇది శుభ పరిణామమని తెలిపారు. ఇటీవల 'ఆపరేషన్ సిందూర్'లో స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన 'ఆకాశ్‌తీర్' రక్షణ వ్యవస్థ ద్వారా మచిలీపట్నం బెల్ కంపెనీలో తయారైన డ్రోన్లు శత్రుదేశం క్షిపణుల దాడులను సమర్థంగా తిప్పికొట్టాయని చెప్పారు. మేకిన్ ఇండియా కార్యక్రమంలో ఇది కీలక పరిణామన్నారు సమాజంలో అన్ని సమస్యలకు విద్య పరిష్కారం చూపుతుందని

# "యోగాంధ్ర" పై ప్రధాని మోదీ ప్రశంసల జల్లు

- కేంద్ర కేబినెట్ సమావేశంలో "యోగాంధ్ర" పై ప్రధాని మోదీ ప్రశంసలు
- ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ ల కృషిని కొనియాడిన ప్రధాని
- ఇంత భారీ యోగా కార్యక్రమాన్ని ఎప్పుడూ చూడలేదని మోదీ వ్యాఖ్య
- యోగాంధ్ర నివేదికను ఇతర రాష్ట్రాలకు పంపుతామన్న కేంద్రం
- విశాఖ యోగా దినోత్సవంలో 3 లక్షల మందితో గిన్నిస్ రికార్డ్



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన "యోగాంధ్ర" కార్యక్రమంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. బుధవారం జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఈ కార్యక్రమం గురించి ప్రత్యేకంగా ప్రస్తావించిన ఆయన,

# అమరావతిలో క్వాంటం వ్యాలీ

- అమరావతిని గ్లోబల్ క్వాంటం టెక్నాలజీ కేంద్రంగా తీర్చిదిద్దే ప్రయత్నాలు
- జూన్ 30న విజయవాడలో సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో జాతీయ వర్క్‌షాప్
- 2026 జనవరికి అమరావతి క్వాంటం వ్యాలీ టెక్ పార్క్ ఏర్పాటు లక్ష్యం
- ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ వంటి దిగ్గజ సంస్థల భాగస్వామ్యం
- దేశంలోనే అతిపెద్ద క్వాంటం కంప్యూటర్ అమరావతిలో ఏర్పాటుకు ఐబీఎం సన్నాహాలు



# జాడలేని వరుణుడు

కాగా... జూన్‌లో వర్షాభావ పరిస్థితులతో లోటు నెలకొంది. గత యేడాది సైతం ఇదే పరిస్థితులున్నప్పటికీ...ప్రస్తుత వానాకాలం మరింత గడ్డుగానే ఉందని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఇప్పటి వరకు ఈ జూన్‌లో 60 శాతం తక్కువగా వర్షపాతం నమోదైంది.

**మురిపించి ముఖం చాటేసి..** ప్రస్తుత సీజన్‌లో ముందస్తుగానే కురిసిన వర్షాలు ఆ తరువాత వారం రోజుల పాట వర్షాలు కురవక పోవడంతో ఆందోళన చెందుతుండగా మృగశిర కార్తె ప్రారంభంలో మళ్లీ జల్లులు కురిశాయి. దీంతో పొలా లను సిద్ధం చేసుకున్న రైతులు విత్తనాలు వేసు కున్నారు. మళ్లీ వర్షాలు లేకపోగా వేసవిని తల పించేలా ఎండలు మండిపోతున్నాయి. దీంతో అన్నదా తలు ఆందోళనకు గురవుతున్నారు. ముందే వేసిన విత్తనాలకు పెరిగిన మొక్కల ప్రాణం నిలవాలన్నా, మొలకెత్తకుండా భూమిలో ఉన్న విత్తనాలు జీవం పోసుకోవాలన్నా వర్షాలు కురవాలని రైతులు చెపుతున్నారు. ఇప్పటికైనా వర్షాలు పడకపోతే రూ. లక్షల్లో పెట్టుబడులు నష్టపోతామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**జిల్లాలో వ్యవసాయ పరిస్థితి ఇలా...** జిల్లాలో 2,48,550 మంది రైతులున్నారు. ఇందులో 2.5 ఎకరాల్లోపు 1,79,826 మంది రైతులు, 2.5 నుంచి 5 ఎకరాల్లో 52,692 మంది రైతులు, 5 ఎకరాల పైన 16,032 మంది రైతులున్నారు. 2,67,431 ఎకరాలకు ఆయకట్టు ఉంది. ఇందులో ఎస్సారెస్పీ ఆయకట్టు 1,51,746 ఎకరాలు, వరద కాలువ 11,201 ఎకరాలు, చెరువులు 85,322 ఎకరాలు, కుంటలు 19,161 ఎకరాల ఆయకట్టు ఉంది.

**వానాకాలం సాగు అంచనా...** జిల్లాలో ప్రస్తుత వానాకాలం సీజన్‌లో 4,15,169 ఎకరాల్లో వివిధ పంటలు సాగు అవుతాయని వ్యవసా య శాఖ అంచనా వేసింది. ఇందులో ప్రధానంగా వరి 3,10,642 ఎకరాలు, మొక్కజొన్న 32 వేల ఎకరాలు, కందులు 1,500 ఎకరాలు, పత్తి 18 వేల ఎకరాలు, చెరుకు 500 ఎకరాలు, పసుపు 8,500 ఎకరాలు, మిరప 500 ఎకరాలు, మామిడి 38,277 ఎకరాలు, వివిధ కూరగాయలు 400 ఎకరాలు, ఆయిల్ ఫామ్ 3,750 ఎకరాల్లో సాగు అవుతాయని వ్యవసాయ శాఖ అధికారులు ప్రణాళిక రూపొందించారు.

**జిల్లాలో గత మూడు నెలల్లో వర్షం ఇలా..**

ప్రస్తుత ఏడాది ఏప్రిల్‌లో 12.1 మిల్లీ మీటర్ల సాధారణ వర్షపాతానికి 7.1 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. 41 శాతం తక్కువగా వర్షపాతం నమో దైంది. మే మాసంలో 20.4 మిల్లీ మీటర్ల సాధారణ వర్షాపాతానికి 180.2 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. మే మాసంలో 783 శాతం ఎక్కువగా వర్షపాతం నమోదైంది. జూన్ మాసంలో 21వ తేదీ వరకు 105.3 మిల్లీ మీటర్ల సాధారణ వర్షాపాతానికి 75.2 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. జూన్ మాసంలో 29 శాతం తక్కువగా వర్షపాతం నమోదైంది.

**వర్షాల కోసం చూస్తున్నాం**

**– అక్కనపల్లి జలేందర్, రైతు, యామాపూర్**

వర్షాభావ పరిస్థితులు నెలకొన్న కారణంగా పంటల సాగుపై ఆలోచిస్తున్నాం. వర్షం కురిసుంటే ఈ పాటికే పంటలు సాగు చేసే వాళ్లం. ఈ వానాకాలం సరియ్యైన విధంగా వర్షాలు లేవు. వర్షాలు కురిస్తే పంటలు సాగు చేసుకునేందుకు ఎదురు చూస్తున్నాం.

**దుక్కులు సిద్ధం చేసుకున్నాం – మార్నేని భీమయ్య, రైతు, సారంగాపూర్**

వానాకాలం సాగు కోసం దుక్కులు దున్ని సిద్ధం చేసుకున్నాం. వర్షం ఎప్పుడు కురుస్తుందా అని ఎదురుచూస్తున్నాం. గత ఏడాది ఈ సమయానికి పంటలు సాగు చేశాం. ఇప్పుడా పరిస్థితి కనిపించ దం లేదు. ఈ వానాకాలం ఏ చేస్తుందో అని దిగా లుగా ఉంది.

# తల్లికి గౌరవమూ ఇస్తాం

రాష్ట్ర ప్రభుత్వం సముచిత రీతిలో గౌరవం ఇస్తుందన్నారు. వారి ఆశీర్వాదంతోనే కూటమి గద్దె నెక్కిందని చెప్పారు. తన భార్య బ్రాహ్మణితో కలిసి తానూ కొన్ని ఇంటి పనులు చేస్తానన్నారు. సీఎం చంద్రబాబు విజయం వెనుక తన తల్లి భువనేశ్వరి ఉందని తెలిపారు. మహిళలకు తెలుగుదేశం ప్రభుత్వం ఆవిర్భావం నుంచీ సమాన హక్కులు కల్పించిందన్నారు. ప్రజలు ఊహించని విధంగా 94 శాతం సీట్లు ఇచ్చి గెలిపించారని, ఈ విజయం రాజకీయ పార్టీల నాయకులది కాదని, ప్రజావిజయమని స్పష్టంచేశారు. ఎంతో నమ్మకంతో గెలిపించిన ప్రజల విశ్వాసాన్ని వమ్ము చేయబోమన్నారు. ఏడాది సుపరిపాలనలో తొలి అడుగు వేశామని, ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నిలబెట్టుకుంటున్నామని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో తనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుతో పాటు 23 కేసులు పెట్టారని.. చంద్రబాబును అకారణంగా 54 రోజులు జైలులో ఉంచారని, రవీంద్రను 53 రోజులు పెట్టారని గుర్తుచేశారు. కార్యక్రమంలో మంత్రులు కొల్లు రవీంద్ర, వాసంశెట్టి సుభాష్, ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యేలు బోడె ప్రసాద్, కాగిత కృష్ణప్రసాద్, వెనిగండ్ల రాము, వర్ల కుమార్ రాజా, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు, డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ, మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్, కలెక్టర్ బాలాజీ, జేసీ గీతాంజలి శర్మ, ఎస్పీ గంగాధర్‌రావు, డీఈవో పీవీజే రామారావు, ఎంఈవో దుర్గాప్రసాద్, కమిషనర్ బాపిరాజు తదితరులు పాల్గొన్నారు. **జాహ్నవికి లోకేశ్ అభినందన** అమెరికా ప్రైవేటు అంతరిక్ష పరిశోధన సంస్థ టైటాన్ స్పేస్ ఇండస్ట్రీస్ చేపట్టిన టైటాన్ స్పేష్ మిషన్‌కు ఆస్ట్రోనాట్ క్యాండిడేట్‌గా ఎంపికైన పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లుకు చెందిన దంగేటి జాహ్నవిని మంత్రి లోకేశ్ అభినందించారు. బుధవారం సాయంత్రం జాహ్నవి ఉండవల్లి నివాసంలో ఆయన్ను కలిశారు. 'తెలుగు బిడ్డగా, రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు. భవిష్యత్తులో ప్రభుత్వపరంగా అన్ని విధాలా ప్రోత్సహిస్తాం. అంతరిక్షంలోకి అడుగుపెట్టబోతున్న తొలి తెలుగు మహిళగా మీరు ఘనత సాధించారు' అని ఆమెను లోకేశ్ అభినందించారు.

# కలల నుంచే మంచి ఆలోచనలు

లోకేశ్ ఈ సందర్భంగా చెప్పారు. ప్రపంచాన్ని మార్చగల సామర్థ్యం, సత్తా యువతకు ఉన్నాయని.. పట్టాలు అందుకున్న విద్యార్థులు కొత్త జీవితాన్ని ప్రారంభించాలని సూచించారు. యువత ఉపగ్రహాలను తయారు చేయాలని, నూతన సాఫ్ట్‌వేర్లను అభివృద్ధి చేయాలని, హరిత భవనాలను రూపొందించాలని, స్టార్టప్‌లను ప్రారంభించాలని పిలుపిచ్చారు. ఎన్ఎసఎల్ గ్రూప్ ఛైర్మన్ మండవ ప్రభాకరరావు, అమెరికాలోని అలబామా యూనివర్సిటీలో ట్రాన్స్లేషన్ మెడిసిన్ విభాగం ప్రొఫెసర్ ఎంఎన్‌వీ రవికుమార్, గ్రీన్‌కోసంస్థ సీఈవో చలమలశెట్టి అనిల్‌కుమార్‌లకు డాక్టరేట్లను ప్రదానం చేశారు. వివిధ కోర్సుల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన 21 మందికి బంగారుపతాకాలు, 62 మందికి పీహెచ్‌డీలు, ఇద్దరికి ఎంఫిల్ పట్టాలు, 300 మంది పీజీ విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సుభాష్, కొల్లు రవీంద్ర, ఎంపీ, ఎమ్మెల్యేలు, కలెక్టర్, ఎస్పీతో పాటు రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ మధుమూర్తి, కృష్ణాయూనివర్సిటీ వీసీ కూన రామ్‌జీ, రిజిస్ట్రార్ ఎన్.ఉష, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. తొలుత యూనివర్సిటీలోని ఫుడ్‌కోర్టు భవనాన్ని గవర్నర్... లోకేశ్‌తో కలిసి ప్రారంబించారు.

# అమరావతిలో క్వాంటం వ్యాలీ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమరావతిని అంతర్జాతీయ క్వాంటం టెక్నాలజీ కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు వేగంగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా క్వాంటం టెక్నాలజీలపై జాతీయ స్థాయి వర్క్‌షాప్‌ను అమరావతి క్వాంటం వ్యాలీ ఆధ్వర్యంలో నిర్వహించనుంది. ఈ నెల 30న విజయవాడలో జరగనున్న ఈ కీలక కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరుకానున్నారు. దీనికి సన్నాహకంగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కమ్యూనికేషన్స్ శాఖ విజయవాడలో కర్టెన్ రైజర్ కార్యక్రమాన్ని నిర్వహించింది.

2026 జనవరి నాటికి అమరావతిలో క్వాంటం వ్యాలీని పూర్తిస్థాయిలో నెలకొల్పాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ దిశగా క్వాంటం కంప్యూటింగ్, సంబంధిత టెక్నాలజీలలో భాగస్వాములందరినీ ఒకే వేదికపైకి తీసుకురావడమే ఈ జాతీయ వర్క్‌షాప్ ముఖ్య ఉద్దేశం. ఒక రోజు పాటు జరిగే ఈ సదస్సులో క్వాంటం హార్డ్‌వేర్‌తో పాటు ఇతర కీలక అంశాలపై నిపుణులతో రౌండ్ టేబుల్ సమావేశాలు ఉంటాయి. ఐబీఎం, టీసీఎస్, అమెరికన్ కాన్సులేట్ ప్రతినిధులు, నీతి ఆయోగ్ అధికారులు, వివిధ ఐఐటీల ప్రొఫెసర్లు, నిపుణులు, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు ప్లీనరీ సెషన్లలో పాల్గొంటారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు క్వాంటం వ్యాలీ ఏర్పాటులో రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతలను వివరించి, "అమరావతి డిక్లరేషన్"ను అధికారికంగా విడుదల చేయనున్నారు. దీంతో పాటు క్వాంటం స్టార్టప్, క్వాంటం డిక్లరేషన్ పుస్తకాన్ని కూడా సీఎం ఆవిష్కరిస్తారు. 2026 జనవరికి అమరావతి క్వాంటం వ్యాలీ టెక్ పార్క్ సిద్ధం రాష్ట్ర ప్రభుత్వంతో కుదిరిన ఒప్పందం ప్రకారం, ప్రఖ్యాత సంస్థలైన ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీలు అమరావతిలో క్వాంటం వ్యాలీ టెక్ పార్కును ఏర్పాటు చేయనున్నాయి. ఇందులో భాగంగా, ఐబీఎం సంస్థ దేశంలోనే అతిపెద్ద క్వాంటం కంప్యూటర్‌ను అమరావతిలో నెలకొల్పనుంది. రెండు 156 క్యూబిట్ క్వాంటం సిస్టంలను ఐబీఎం ఇక్కడ ఇన్స్టాల్ చేయనుంది. దీనికి అవసరమైన మౌలిక సదుపాయాలను ఎల్ అండ్ టీ సంస్థ సమకూర్చనుంది. టీసీఎస్ సంస్థ క్వాంటం కంప్యూటింగ్ సేవలతో పాటు హైబ్రిడ్ కంప్యూటింగ్ సొల్యూషన్స్‌ను అందించనుంది. వైద్యారోగ్యం, ఆర్థిక, ఉత్పత్తి రంగాలతో పాటు అనేక ఇతర రంగాలకు ఈ క్వాంటం వ్యాలీ సేవలందించనుంది. ఈ ప్రాజెక్టుపై ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ మాట్లాడుతూ, "అమరావతిలో 2026 జనవరి నాటికి భారతదేశపు మొదటి క్వాంటం కంప్యూటింగ్ వ్యాలీ ప్రారంభమవుతుంది. ఆంధ్రప్రదేశ్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా విద్య, వైద్యారోగ్యం, ఫార్మా, అగ్రిటెక్, మెడ్‌టెక్ సంస్థలు ఈ వ్యాలీ సేవలను వినియోగించుకోవచ్చు. భవిష్యత్తులో లక్షల మంది ఇక్కడ పనిచేసే అవకాశం ఉంది. స్టార్టప్‌లతో పాటు విస్తృతంగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. ఏపీ యువతకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా నైపుణ్య శిక్షణ కూడా అందిస్తాం. క్వాంటం టెక్నాలజీ వల్ల ఉద్యోగాలు పోతాయన్నది కేవలం అపోహ మాత్రమే. నేషనల్ క్వాంటం మిషన్ లక్ష్యాలకు అనుగుణంగానే ఈ సెంటర్ పనిచేస్తుంది. క్వాంటం కంప్యూటింగ్ ఉత్పాదకతను పెంచి తద్వారా సంపద, సమృద్ధిని సాధించేందుకు దోహదపడుతుంది" అని తెలిపారు. క్వాంటం విప్లవాన్ని అందిపుచ్చుకోవడంలో ఏపీ ముందంజ క్వాంటం టెక్నాలజీని వేగంగా అందిపుచ్చుకునే తొలి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తుందని ముఖ్యమంత్రి కార్యదర్శి పీఎస్ ప్రద్యుమ్న అన్నారు. సమీప భవిష్యత్తులో క్వాంటం టెక్నాలజీ ఊహించని వేగంతో జనజీవితంలోకి వస్తుందని ఆయన స్పష్టం చేశారు. "క్వాంటం కంప్యూటింగ్ అత్యంత వేగంగా, కచ్చితత్వంతో కూడిన ఫలితాలను అందిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా అనేక సంస్థలు అత్యంత సురక్షితమైన క్వాంటం క్రిప్టోగ్రఫీ వైపు మళ్లుతున్నాయి. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, రక్షణ రంగం, వైద్యారోగ్యం, విద్య వంటి అనేక రంగాల్లో క్వాంటం వినియోగం పెరుగుతోంది. నెలలు, సంవత్సరాలు పట్టే పరిశోధనా సమయం క్వాంటం టెక్నాలజీతో నిమిషాలు, గంటల్లోకి తగ్గిపోతుంది. రాష్ట్రంలోని యువత ఐటీ రంగంలో నిష్ణాతులు కాబట్టి, ఈ విప్లవాన్ని అందిపుచ్చుకుని నాయకత్వం వహించగల సత్తా ఏపీకి ఉంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే ఏపీ కీలక స్థానానికి చేరుతుంది. క్వాంటం వ్యాలీ ఏర్పాటుపై దేశమంతా ఇప్పుడు ఏపీ వైపు, అమరావతి వైపు చూస్తోంది" అని ప్రద్యుమ్న వివరించారు.

**దేశానికి దిక్సూచిగా అమరావతి క్వాంటం వ్యాలీ** విజయవాడలో జరిగిన కర్టెన్ రైజర్ కార్యక్రమంలో పాల్గొన్న క్వాంటం టెక్ నిపుణులు ఈ టెక్నాలజీ విద్య, వైద్యం, రక్షణ, ఫార్మా, ఉత్పాదక రంగాలకు అపార ప్రయోజనాలను చేకూరుస్తుందని అభిప్రాయపడ్డారు. టీసీఎస్ సలహాదారు, నేషనల్ క్వాంటం మిషన్ సభ్యుడు ప్రొఫెసర్ అనిల్ ప్రభాకర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో క్వాంటం కంప్యూటింగ్‌పై పరిశోధనలు జరుగుతున్నాయని తెలిపారు. ఔషధాల ఆవిష్కరణ, ఈవీ బ్యాటరీలు, బిన్ ప్యాకింగ్, కార్గో డెలివరీ, రూట్ ఆప్టిమైజేషన్, ఇమేజ్ క్లాసిఫికేషన్ వంటి అంశాల్లో క్వాంటం కంప్యూటింగ్ టెక్నాలజీని ఉపయోగించవచ్చని ఆయన సూచించారు. స్టాక్ మార్కెట్, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో కూడా ఇది విస్తృత సేవలు అందిస్తోందని, నేషనల్ క్వాంటం మిషన్‌లో భాగంగా అమరావతి క్వాంటం వ్యాలీ ఏర్పాటవుతోందని, ఇది దేశానికి ఒక దిక్సూచిగా మారుతుందని ఆయన స్పష్టం చేశారు. ఐబీఎం డైరెక్టర్ డాక్టర్ అమిత్ సింఘీ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా క్వాంటం కంప్యూటింగ్ వినియోగం, పెట్టుబడులు వేగంగా పెరుగుతున్నాయని తెలిపారు.

# "యోగాంధ్ర" పై ప్రధాని మోదీ ప్రశంసల జల్లు..

"యోగాంధ్ర" వంటి భారీ కార్యక్రమాన్ని తాను ఇంతకు ముందెన్నడూ చూడలేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన నెల రోజుల యోగా కార్యక్రమం ఒక అసాధారణ విజయమని ఆయన కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ ల నాయకత్వంలో ఈ కార్యక్రమం విజయవంతమైందని, వారి కృషి అభినందనీయమని ప్రధాని పేర్కొన్నారు. "ఇప్పటివరకు ఎన్నో కార్యక్రమాలను చూశాను, కానీ 'యోగాంధ్ర' స్థాయిలో, స్ఫూర్తితో జరిగిన కార్యక్రమాన్ని చూడలేదు. దీనిని రూపొందించి, అమలు చేసిన తీరు నా అంచనాలను మించిపోయింది," అని మోదీ తన కేబినెట్ సహచరులతో అన్నట్లు సమాచారం. వయసు, లింగ, వర్గ భేదాలు లేకుండా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలను వరుసగా 30 రోజుల పాటు యోగా కార్యకలాపాల్లో ఏకం చేయగలిగిన రాష్ట్ర ప్రభుత్వ సామర్థ్యాన్ని ప్రధాని అభినందించారు. "ఇది కేవలం ఒక కార్యక్రమం కాదు, ఇదొక ఉద్యమం" అని మోదీ అభివర్ణించారు. విశాఖపట్నంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున తాను పాల్గొన్న అనుభవం, గత 11 ఏళ్లుగా తాను హాజరైన అన్ని యోగా కార్యక్రమాల కంటే విభిన్నంగా, ఎంతో ఆనందాన్నిచ్చిందని ఆయన గుర్తుచేసుకున్నారు. "యోగాంధ్ర" కార్యక్రమ ప్రణాళిక, ప్రజలను భాగస్వాములను చేసిన తీరు, అమలు చేసిన విధానాలపై సమగ్ర నివేదికను సమర్పించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరినట్లు ప్రధాని తెలిపారు. ఆ నివేదిక అందిన తర్వాత, దానిని అన్ని రాష్ట్రాలకు పంపిస్తామని, వారు కూడా దీనిని అధ్యయనం చేసి, ఉత్తమ పద్ధతులను అనుసరించవచ్చని సూచిస్తామని ఆయన వెల్లడించారు. ఒక మంచి కార్యక్రమాన్ని ఎలా విజయవంతం చేయాలో చంద్రబాబు, లోకేశ్ లను చూసి మిగతా వారు నేర్చుకోవాలని ప్రధాని సూచించారు. "యోగాంధ్ర" విజయాన్ని అందరూ అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రులకు తెలియజేశారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో 3,02,087 మంది ఒకేచోట యోగా చేసి గిన్నిస్ ప్రపంచ రికార్డు సృష్టించిన విషయం తెలిసిందే. కొందరు తెల్లవారుజామున 2 గంటలకే కార్యక్రమ స్థలికి చేరుకోవడం విశేషం. హాజరును కచ్చితంగా నమోదు చేయడానికి క్యూఆర్ కోడ్ ఆధారిత ట్రాకింగ్ వ్యవస్థను ఉపయోగించడం, ప్రభుత్వ కార్యక్రమ నిర్వహణలో ఒక నూతన ఒరవడికి శ్రీకారం చుట్టింది. అలాగే, "యోగాంధ్ర" ప్రచారంలో భాగంగా 22,122 మంది గిరిజన విద్యార్థులు ఏకకాలంలో సూర్య నమస్కారాలు చేసి మరో గిన్నిస్ ప్రపంచ రికార్డును నెలకొల్పారు. ఈ రికార్డుల పట్ల కూడా ప్రధాని మోదీ సంతోషం వ్యక్తం చేశారు.

## క్షయ వ్యాధి, మలేరియా డెంగ్యూ వ్యాధుల నియంత్రణలో నిరంతర కృషి చేయాలి.



### ప్రజలలో ఉన్న అపోహలను తొలగించి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలను వేగవంతం చేయాలి.

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు జిల్లా బ్యూరో : జూన్ 25(పల్లె వెలుగు) క్షయ వ్యాధి, వర్షాకాలంలో వచ్చే కీటక జనిత వ్యాధులైన మలేరియా డెంగ్యూ వ్యాధుల నియంత్రణలో వైద్య ఆరోగ్యశాఖ నిరంతర కృషి చేయాలని, ప్రజలలో ఉన్న అపోహలను తొలగించి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో క్షయ వ్యాధి నిర్మూలన, కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమా లపై జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో క్షయ వ్యాధి, వర్షాకాలంలో వచ్చే కీటక జనిత వ్యాధులైన మలేరియా డెంగ్యూ వ్యాధుల నియంత్రణలో వైద్య ఆరోగ్యశాఖ నిరంతర కృషి చేయాలని, ప్రజలలో ఉన్న అపోహలను తొలగించి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలను వేగవంతం చేయాలని, జిల్లాలో ప్రతి గ్రామంలో వనరబుల్ గ్రూప్స్ వ్యక్తులను గుర్తించి, వారంలో రెండు రోజులు క్యాంపు మోడ్ మొబిలైజేషన్ ద్వారా ఆర్బీఎస్కే వాహనాలు, 108 వాహనాలలో తీసుకువచ్చి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఏటూరు నాగారంలో, జిల్లా లోని ప్రధాన ఆసుపత్రులలో వారికి ఎక్స్రే( ఎక్సరే ) తో పాటు సిబినాట్ పరీక్షలను చేయించాలని, అప్పుడే ఎక్కువ మందికి టీబీ వ్యాధిని గుర్తించవచ్చునని తెలిపారు. క్షయ వ్యాధి వ్యాప్తి నిరోధించడం పట్ల అవగాహన కల్పించడంతోపాటు మంచి పోషకాహారాన్ని అందించాలని కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ చేయాలని తెలిపారు. అనంతరం వర్షాకాలంలో వచ్చే మలేరియా డెంగ్యూ టైఫాయిడ్ డయేరియా లాంటి వ్యాధుల నియంత్రణ సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ, ఆశా కార్యకర్తలు ఫీవర్ సర్వే చేయడం, సర్వేలో పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు జ్వరం ఉన్నచో వారిపై ప్రత్యేక వైద్య సేవలను అందించాలని, ప్రతి రోజు 20 ఇంటింటి సందర్శనలో లార్వా డివాటరింగ్ చేయడం, దోమల అభివృద్ధి అరికట్టే చర్యల పట్ల అవగాహన పెంపొందించడం,

ఆశా కార్యకర్తల" డ్రైబిడే" , ఫీవర్ సర్వేలపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు, సూపర్వైజర్లు నిరంతర పర్యవేక్షణ చేయడం లాంటి కార్యక్రమాలతో కీటక జనత వ్యాధులను అరికట్టవచ్చునని వివరించారు. ప్రథమ చికిత్స కేంద్రాల ఆర్ఎంపి,పి యం పి లు ఆర్వతకు మించి వైద్యము చేయకూడదని అధిక మోతాదులో యాంటీబయాటిక్ మందులను రోగులకు ఇవ్వకూడదని, మండల పరిధిలో వైద్య ఆరోగ్యశాఖ మండలంలోని గ్రామ కార్యదర్శులతో మీటింగును నిర్వహించుకొని గ్రామాలలో నీ సానిటేషన్, పరిశుభ్రతపై చర్చించుకొని ప్రత్యేకమైన కార్యాచరణతో దోమల అభివృద్ధి నివారణ చర్యలు అంటే లార్వా స్ప్రే , ఆయిల్ బాల్ వేయడం త్రాగునీటిని క్లోరినేషన్ చేయడం లాంటి కార్యక్రమాలతో మలేరియా డెంగ్యూ వ్యాధులను నియంత్రించవచ్చునని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు మాట్లాడుతూ, ఆరోగ్య కేంద్రాల పరిధిలో రాపిడ్ రెస్పాన్స్ టీంలను ఏర్పాటు చేసుకోవాలని, పంచాయతీ రాజ్ సిబ్బందితో సమన్వయ పర్చుకోవాలని, వర్షాకాలంలో వచ్చే వ్యాధుల కు ఇచ్చే చికిత్స మందులను సమకూర్చుకోవాలని అన్ని ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ సెంటర్లలో అంగన్వాడి సెంటర్లలో ఓఆర్ఎస్ పాకెట్లను నిల్వ ఉంచుకోవాలని వైద్యాధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఓ దేవరాజ్, జిల్లా ఉపవైద్యా ఆరోగ్యాధికారి డాక్టర్ విపిన్ కుమార్ ఐటీడీఏ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ క్రాంతికుమార్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ చంద్రకాంత్, డాక్టర్ పవన్ కుమార్ , డాక్టర్ శ్రీకాంత్ డాక్టర్ రణధీర్, డెమో సంపత్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు ఏ యం ఓ దుర్గారావు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు ఆర్బీఎస్కే ఎం సి హెచ్ ప్రోగ్రాం వైద్యులు మీడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్, ఆరోగ్య కేంద్రాల పర్యవేక్షకులు ల్యాబ్ టెక్నీషియన్స్ ఆరోగ్య కార్యకర్తలు టీబి ప్రోగ్రాం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ హనుమాన్ దేవాలయ భూమిని అన్యాక్రాంతం చేయడం లేదు

### ఎన్. విజయ భాస్కర్,తహశీల్దారు. ములుగు మండలం.

ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు) జూన్ 25: ములుగు మండలం ములుగు గ్రామం సర్వే నెం. 409 విస్తీర్ణం ఎ? 1-00 గుంఎఽ వివిధ పత్రికలలో ప్రచురించబడిన తాత్కాలిక బస్టాండ్ గురించి వివరణ. తేదీ 25.06.2025 న వివిధ దిన పత్రికలలో ఆలయ భూముల లో నిర్మాణం అవుతున్న తాత్కాలిక బస్సు స్టాండ్ పై వచ్చిన వివిధ కథనాలకు వివరణ ప్రచురణ నిమిత్తం ఇవ్వటం జరిగినది. ములుగు పట్టణంలో ప్రస్తుతం వున్న బస్ స్టాండ్ ప్రాంతంలో కొత్త బస్టాండ్ నిర్మాణం చేయుటకు ప్రభుత్వం నిర్ణయించిన విషయం జిల్లా ప్రజలకు తెలిసిందే. ఇట్టి నిర్మాణ కాలంలో తాత్కాలిక ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో భాగంగా ప్రజలందరికీ చేరువ లో వుండే విధంగా ములుగు గ్రామ స.నెం: 409 లో వున్న దేవాదాయ శాఖ కు చెందిన ఒక ఎకరం భూమి గుర్తించి బస్టాండు ఏర్పాటు చేయటానికి నిర్ణయించారు. ఇట్టి నిర్ణయం లో భాగంగానే టీజీ ఆర్టీసీ సంస్థ చే తాత్కాలిక బస్ షెల్టర్ నిర్మాణం జరుగుతున్నది. ఇట్టి భూమి ఎవ్వరికీ అన్యాక్రాంతం చేయటం లేదు అని పత్రికా ముఖముగా తెలియ చేయటం జరుగుతుంది.

# జర్నలిస్టుల పై దాడి హేయమైన చర్య...

## ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడం తప్ప!



ములుగు జిల్లా బ్యూరో :, జూన్ 25( పల్లె వెలుగు ): ప్రజా సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కష్టపడుతున్న జర్నలిస్టులపై దాడికి పాల్పడడం హేయమైన చర్య అని ములుగు జిల్లా ఆంధ్రజ్యోతి స్టాఫ్ రిపోర్టర్ బొమ్మనబోయిన పృథ్వీరాజ్ అన్నారు.తాడ్వాయి మండలం ఆంధ్రజ్యోతి రిపోర్టర్ చల్లగొండ శ్రీకాంత్ రెడ్డిపై జరిగిన దాడిని నిరసిస్తూ జిల్లా కేంద్రం లోని కలెక్టర్ కార్యాలయం ఎదుట బుధవారం నల్ల బ్యాడ్జీలు ధరించి జిల్లాలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ జర్నలిస్టులు యూనియన్లకు అతీతంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ... ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి గడపకు చేరవేస్తూ, ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ... ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారదులుగా పనిచేస్తున్న విలేకరులపై దాడి చేయడం అనైతికమైన చర్య అని అన్నారు. నిజాలను నిర్భయంగా రాయడం పత్రికా ధర్మం అని, అలాంటి పత్రిక విలేకరులపై దాడి చేయడం సరికాదన్నారు. సమాజ హితం కోసం విలేకరులు స్వేచ్ఛపూరిత వాతావరణంలో పని చేసే విధంగా ప్రభుత్వాలు పనిచేయాలని కోరారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతరం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో షఫీ అహ్మద్, పిట్టల మధు, బొమ్మనబోయిన పృథ్వీ రాజ్, బైకాని నట్రాజ్, గాధం దేవేందర్, దూడబోయిన రాకేష్, రామ్మూర్తి, గంద్రకోట విష్ణు,సంపత్ సిహెచ్ సి హెచ్.రాజువర్ధన్,సంగ రంజిత్,ఆవుల వెంకన్న,సతీష్, గజ్జి రాజేష్, బానోతు వెంకన్న, గాదె సుమన్, బిక్కునూరి సుమన్, యువరాజ్, భిక్షపతి,సంజీవ్, తడుక హరీష్,పొన్నాల స్వామి బైకని వేణు పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు



# మొక్కజొన్న మొలకలను నాశనం చేసిన అడవి పందులు..





**పంట ఆరంభ దశలోనే రైతులకు నష్టాలు..**

**పంటలను కాపాడుకునేందుకు అగచాట్లు..**

మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం బసాపురం గ్రామంలో రైతులు జ్యోతుల సుబ్బారాయుడు, మద్దిలేటి, జమాల్సా మూడున్నర ఎకరాల పొలాల్లో మొక్కజొన్న విత్తనాలు నాటారు. మంగళవారం రాత్రి పొలాల్లో మొక్కజొన్న విత్తనాలను అడవి పందులు వచ్చి తిని తీవ్ర నష్టాన్ని కలిగించాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట ఆరంభం దశలోనే నష్టాల్ని చవి చూడాల్సి వస్తుందని తెలిపారు. గత రెండు రోజులుగా తొలకరి చినుకులు పడటంతో, మొక్కజొన్న విత్తనాలు మొలకెత్తి, పంటలు సమృద్ధిగా పండుతాయని ఆనందిస్తున్న రైతన్న ఆశలపై నీరు గారేలా అడవి పందులు దాడి చేసి పంటలను నాశనం చేశాయని వాపోయారు. ఇప్పటికైనా అటవీ శాఖ అధికారులు స్పందించి, అడవి పందుల బారి నుంచి పంటలను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# ఒంటిగారిపల్లె గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యకమము ను నిర్వహించిన వ్యవసాయ శాఖ అధికారులు.





## రైతులు వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేసే ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి ఎడి ఏ వి.వెంకట సుబ్బయ్య.

ముద్దనూరు పల్లె వెలుగు. జూన్ 25 ముద్దనూరు మండలంలోని ఒంటిగారిపల్లె గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమములో ఎడి ఏ వి.వెంకట సుబ్బయ్య గారు పాల్గొన్నట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఎడి ఏ వి.వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా అమలుచేసే ప్రభుత్వ పథకాల గురించి రైతులకు వివరించారు.ఖరీఫ్ లో సాగు చేసే పంటలకు తప్పనిసరిగా విత్తన శుద్ధి చేసుకోవాలి అని సూచించారు. రైతులకు అవసరమైన సూక్ష్మ పోషకాలు ప్రభుత్వం రాయితీ ద్వారా అందిస్తుంది అని కావలసిన రైతులు పేర్లు నమోదు చేసుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ పంటలు సాగు చేసిన అనంతరం పంట నమోదు చేసుకోవాలి అన్నారు.అలాగే కంది పంట సాగు చేసే రైతులకు త్వరలోనే మినీ కిట్స్ రూపంలో అందిస్తామని తెలిపారు. ప్రతి రైతు వ్యవసాయ శాఖ ద్వారా అమలుచేసే పథకాల గురించి అవగాహన పొంది సద్వినియోగం చేసుకోవాలి అన్నారు.తదుపరి గ్రామంలో సాగు చేసిన ప్రత్తి పంటను పరిశీలించి రైతులకు తగు సూచనలు సలహాలు అందించినట్లు తెలిపారు.రసం పీల్చే పురుగుల ఉధృతి లేకుండా పంటను కాపాడుకోవాలి అన్నారు.పసుపు రంగు జిగురు అట్టలను అమర్చుకోవాలి అన్నారు.పొలములో ఎకరానికి 8 చొప్పున లింగాకర్షక బట్టలు పెట్టుకోవాలి అన్నారు.అలాగే పక్షి స్థావరాలు పంట కు ఒక అడుగు ఎత్తులో అమర్చుకుంటే పక్షులు వాటి పైన చేరి పురుగు ఉధృతి ని అరికడతాయి అన్నారు.గ్రామంలో రైతులు మాట్లాడుతూ గ్రామానికి సమీపాన వామి కొండ డ్యామ్ ఉండటం వల్ల పొలాల్లోకి నీటి ఊటలు రావడం వల్ల తేమ శాతం ఎప్పుడు ఉండటం వలన పంటలు దెబ్బతింటున్నాయని అందుకు సంబంధిత అధికారులు పరిశీలించి తగు న్యాయం చేయాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ విహెచ్ ఏ యస్.వెంకట రమణ ,గ్రామ రైతులు సుదర్శన్ రెడ్డి,వెంకట రమణారెడ్డి,వి.ఉత్తమా రెడ్డి మరియు తదితర రైతులు పాల్గొన్నారు.

# మహిళా టైలర్ ఇంట్లో చోరీ



## బంగారు నగలు, నగదు ఎత్తుకెళ్లిన దుండగులు

బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 25 : బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న నారాయణపురం గ్రామానికి సమీపంలో ఉన్న బరకల కాలనీలో ఓ మహిళా టైలర్ ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు ప్రవేశించి ఇంటి తాళాలు పగలగొట్టి, ఇంట్లోకి ప్రవేశించి బీరువా పగలగొట్టి అందులోని బట్టలు చిందరవందరగా పడవేసి బంగారు నగలు, నగదును ఎత్తుకెళ్లిన సంఘటన వెలుగులోనికి వచ్చింది. బాధితురాలు చిందుకూరు లీలావతి కథనం మేరకు వివరాలు ఈ విధంగా ఉన్నాయి. బరకల కాలనికి చెందిన చిందుకూరు లీలావతి టైలర్ వృత్తిపై జీవనం కొనసాగిస్తూ ఉంది. ఈమెకు ఇరువురు ఆడపిల్లలు సంతానం కాగా పెద్దమ్మాయి రేణుక ఖమ్మం లోను చిన్నమ్మాయి తేజశ్రీ గిద్దలూరు లోను చదువుతూ ఉన్నారు. వీరు ఇరువురిని హాస్టల్లో చేర్పించేందుకుగాను ఈనెల 18న లీలావతి గిద్దలూరు కు వెళ్ళింది. ఈనెల 22న లీలావతి ఇంటి పక్కన ఉన్న చెంచు రాములమ్మ అనే మహిళ పూల కోసం లీలావతి ఇంటికి వచ్చింది. లీలావతి ఇంటి వాకిలి తెరచి ఉండటంతో ఈ విషయాన్ని వెంటనే దారిన పోతా ఉన్న ఎరుకలి సుంకన్న అనే వ్యక్తికి రాములమ్మ తెలియజేసింది. ఈ విషయాన్ని వెంటనే గిద్దలూరు లో ఉన్న లీలావతికి సమాచారం అందించారు. లీలావతి అదేరోజు రాత్రి పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేసింది. పోలీసులు అదే రాత్రి బాధితురాలు ఇంటికి వచ్చి చోరీ జరిగిన విషయాన్ని గుర్తించి



ఫోటోలు తీసుకుని వెళ్లారు. మరుసటి రోజు బాధితురాలు పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రయత్నం చేస్తుండగా క్లూస్ టీం బృందం అక్కడికి వస్తూ ఉన్నారు . నువ్వు స్టేషన్కు రావద్దు పోలీసులు చెప్పారని బాధితురాలు పేర్కొంది. సోమవారం ఉదయం క్లూస్ టీం వారు వచ్చి వేలిముద్రల ను తీసుకొని వెళ్లారు. తర్వాత బాధితురాలు



పోలీస్ స్టేషన్ కి వెళ్లి జరిగిన విషయాన్ని గురించి ఎస్ఐకి తెలిపింది. బీరువాలోని రెండు లక్షల 40 వేల రూపాయల నగదు రెండున్నర తులాల తాళిబొట్ల గొలుసు తులం పావల లక్ష్మీకాసుల దండ డిజైన్ కమ్మలు, మూడు జతల బుట్టకమ్మలు, ఒక జత మాటిల్లు చెంప స్వరాలు, పట్టీలు మొత్తం కలిపి 7 తులాల వరకు ఉంటాయని బాధితురాలు పోలీసులకు వివరించింది. ఇంత డబ్బు నీకు ఎక్కడి నుంచి వచ్చింది ఇంత బంగారు ఎక్కడిది? అంటూ ఎస్ఐ ప్రశ్నించారని బాధితురాలు పేర్కొంది. గ్రామంలో ఉన్న 36 చెట్ల పోలమ్మ అమ్ముకొని డబ్బు తెచ్చుకున్నాను అని అందులో కొంత సొమ్మును అప్పు కట్టుకొని మిగతా సమయంలో బీరువాలో పెట్టి ఊరికి వెళ్ళిపోయానని బాధితురాలు చెప్పుకుంటూ కన్నీరు అయ్యింది. ఈ విషయంపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## 'బంగారు కుటుంబాల'కు అండగా 'మార్గదర్శులు': పీ4పై సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి

రాష్ట్రంలో పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పీ4 (ప్రజల భాగస్వామ్యంతో పేదరిక నిర్మూలన) కార్యక్రమం అమలు తీరుపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 'మార్గదర్శుల' గుర్తింపు, 'బంగారు కుటుంబాల' ఎంపిక వంటి కీలక అంశాలపై ఆయన ప్రధానంగా దృష్టి సారించారు.పీ4 విధానం ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు చేయూత అందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 19,15,771 'బంగారు కుటుంబాల'ను గుర్తించినట్లు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వీరిలో ఇప్పటివరకు 87,395 కుటుంబాలను 'మార్గదర్శులు' (స్వచ్ఛందంగా సహాయం చేసే వ్యక్తులు) దత్తత తీసుకున్నారని తెలిపారు.

## శ్రీశైలం మల్లన్న సేవలో సినీ హీరో మంచు విష్ణు



పల్లె వెలుగు శ్రీశైలం.... నంద్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలం శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామి అమ్మవార్లను సినిమా హీరో మంచు విష్ణు దర్శించుకున్నారు దర్శనార్థం ఆలయ రాజగోపురం వద్దకు చేరుకున్న సినిమా హీరో మంచు విష్ణు కి అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు అనంతరం స్వామివారికి అభిషేకం అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించుకుని దర్శించుకున్నారు దర్శనంతరం అమ్మవారి ఆశీర్వచన మండపంలో వేదపండితులు వేద ఆశీర్వచనం చేయగా,తీర్థ ప్రసాదాలను అర్చకులు అందజేశారు.... అనంతరం మాట్లాడుతూ శ్రీశైల భ్రమరాంబ మల్లిక స్వామివారిని దర్శించుకున్నాను దీంతో 12 జ్యోతిర్లింగాలు యాత్ర పూర్తి చేసుకోవడం జరిగింది ఈనెల 27వ తారీఖున కన్నప్ప సినిమా రిలీజ్ అవుతుంది ప్రేక్షకులందరూ ఈ సినిమాను చూసి ఆదరిస్తారని కోరుకుంటున్నాను....




## నంద్యాల డిపో నుండి అరుణాచలం కు స్పెషల్ బస్

నంద్యాల ప్రతినిధి. పల్లె వెలుగు. జూన్ 25:నంద్యాల డిపో నందు గత రెండు సంవ్సతరాల నుండి ప్రతి నెల పౌర్ణమి రోజులలో అరుణాచలం కి సూపర్ లగ్జరీ (2o2) స్పెషల్ బస్సు నడుపబడుచున్నదని నంద్యాల డిపో మేనేజర్ గంగాధర్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూలై నెల కూడా అనగా 10.07.25 వ తేదిన ఉదయం 07:30 గం.అరుణాచలం కు బస్సు నడపడం జరుగుతుంది.అడ్వాన్స్ రిజర్వేషన్ సౌకర్యం కల్పించబడినది .రానుపోను చార్జి రిజర్వేషన్ తో కలిపి 1750 రూపాయలు అగును. నంద్యాల పట్టణ మరియు చుట్టూ ప్రక్కల గ్రామ ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగపరుచుకోవలసిందిగా డిపో మేనేజర్ ఏ. గంగాధర రావు బుధవారం తెలిపారు

# పేదలకు ఆరోగ్యశ్రీ అనేది ఒక వరం

## నియోజకవర్గ ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలి మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు



ఆదోని రూరల్ పల్లె వెలుగు జూన్ 25 రాష్ట్రంలోని నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ అనేది ఒక వరం అని ఆదోని మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు అన్నారు.సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 32 మంది లబ్ధిదారులకు 15 లక్షల రూపాయల చెక్కులు అందజేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు మాట్లాడుతూ ఆదోని నియోజకవర్గం ప్రజలపై వారి ఆరోగ్య పట్ల ప్రేమను చూపుతున్నటువంటి మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదోని నియోజకవర్గం ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తూ రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నా పేదల ఇబ్బంది పడకూడదు అనే ఉద్దేశంతో నియోజకవర్గం నుంచి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎప్పుడు అప్లికేషన్లు పెట్టిన వెంటనే శాంక్షన్ చేసి పేద ప్రజలకు అద్దిస్తున్నందుకు ఆదోని నియోజకవర్గం ప్రజలు ఎల్లప్పుడూ ముఖ్యమంత్రి ని ఆశీర్వదించాలని నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడు ఏ సమస్య వచ్చినా కులమతాలకు, పార్టీలకతీతంగా తమను సంప్రదిస్తే మీ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యకు పరిష్కార మార్గం చూపుతానని మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు అన్నారు.



## "యోగాంధ్ర" పై ప్రధాని మోదీ ప్రశంసల జల్లు.. దేశానికే ఆదర్శమన్న ప్రధాని

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన "యోగాంధ్ర" కార్యక్రమంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. బుధవారం జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఈ కార్యక్రమం గురించి ప్రత్యేకంగా ప్రస్తావించిన ఆయన, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ ల దార్శనికతను, అమలు తీరును కొనియాడారు. తాను చూసిన కార్యక్రమాల్లో ఇది అత్యంత ప్రతిష్ఠాత్మకమైనదని, ప్రభావవంతమైనదని ఆయన పేర్కొన్నారు. "యోగాంధ్ర" వంటి భారీ కార్యక్రమాన్ని తాను ఇంతకు ముందెన్నడూ చూడలేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన నెల రోజుల యోగా కార్యక్రమం ఒక అసాధారణ విజయమని ఆయన కొనియాడారు.

# బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందజేసిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి

**ఆపదలో ఉన్నవారిని అపద్భాంధవుడులా ఆదుకొని వెంటనే వైద్యం అందిస్తున్న మంత్రి కొలుసు పార్థసారధి**

**మెరుగైన వైద్యం కోసం రూ.2 లక్షల ఎల్ వో సి మంజూరు**

**పేదలపాటి గొప్ప వరం ముఖ్యమంత్రి సహాయనిది రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి**

నూజివీడుచీఫ్ బ్యూరో,జూన్ 25: పల్లె వెలుగు అపత్కాలంలో ఉన్న నిరు పేదలకు మెరుగైన వైద్యం అందించడంలో సిఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందని రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఆగిరిపల్లి మండలం ఈదులగూడెం గ్రామానికి చెందిన కె, వెంకట సుబ్బమ్మ కుటుంబానికి రూ,2 లక్ష ,ఎల్, ఓ, సి, పత్రాన్ని అందించిన మంత్రి కొలుసు పార్థసారధి, వెంకట సుబ్బమ్మ,కుటుంబ సభ్యులు తాము అనారోగ్యంతో ఆర్థికంగా బాధ పడుతున్నామని,గుంటూరులో ఒక ప్రవేటు హాస్పటల్లో చికిత్స పొందుతున్నారని వారి మెరుగైన చికిత్స కోసం ఆర్థిక సహాయం కోసం వారి కుటుంబ సభ్యులు ఉదయం మంత్రి కొలుసు పార్థసారధి దృష్టికి తీసుకురాగా కేవలం 1 గంటలో బుధవారం మెరుగైన చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి కుటుంబానికి 2 లక్షల రూపాయల ఎల్, వో,సి మంజూరు పత్రాలను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎల్,ఓ,సిని మంజూరు చేయించిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథికి,కె, వెంకట సుబ్బమ్మ , బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఆపదలో ఉన్న మా కుటుంబాలను దేవుడి లా ఆదుకొన్నారని ఇలాంటి మంత్రి



కి జీవితాంతం రుణపడి ఉంటామని,ఇలాంటి ఎమ్, ఎల్,ఎ, ను మునుపెన్నడూ చూడలేదని పది కాలాల పాటు మీరే మాకు ఎమ్, ఎల్, ఏ, గా ఉండాలని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు, కుటుంబ సభ్యులు తమ హర్షాన్ని కృతజ్ఞతను తెలియజేసారు,

# ట్రాఫిక్ నియంత్రణకు 22 నూతన ద్విచక్ర వాహనాలను జెండా ఊపి ప్రారంభించిన ... జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్





**ట్రాఫిక్ నియంత్రణకు పకడ్బందీ చర్యలు.**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ట్రాఫిక్ నియంత్రణ కోసం అత్యాధునిక టెక్నాలజీతో రూపొందించిన 2 – బుల్లెట్ వాహనాలు, 20 – అపాచి వాహనాలను జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి ఆఫీసు మంగళగిరి నుండి వచ్చిన ఈ వాహనాలను సైరన్, బ్లింకర్స్, పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టం, క్రౌడ్ కంట్రోల్ చేయడానికి అత్యాధునిక టెక్నాలజీతో రూపొందించారన్నారు. జిల్లాలోని కర్నూలు ట్రాఫిక్ పియస్ కి , ఎమ్మిగనూరు ట్రాఫిక్ పియస్ కి , ఆదోని ట్రాఫిక్ పోలీసు స్టేషన్ లకు ఈ వాహనాలు కేటాయిస్తున్నామన్నారు. విజిబుల్ పోలీసింగ్ పెరగడంతో ప్రజలు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తారని భావిస్తున్నామన్నారు. ట్రాఫిక్ అంతరాయం ఏర్పడినప్పుడు ఈ వాహనాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఎక్కడైనా ఫోర్ వీలర్ వెళ్ళలేని ప్రాంతాలలో టూ వీలర్స్ వెళ్ళి అక్కడ ట్రాఫిక్ సమస్యను తగ్గించి, ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించాలనే ముఖ్య ఉద్దేశ్యం తో పని చేస్తాయన్నారు. ప్రజల చేతిలో కర్నూలు ట్రాఫిక్ అనే వాట్సాప్ నెంబర్ ను త్వరలో ప్రారంభిస్తామన్నారు. ఎక్కడైనా ఓవర్ లోడింగ్, రాంగ్ రూట్ వంటి ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడినట్లయితే వారి ఫోటోలను తీసి ఆ వాట్సాప్ నెంబర్ కు పంపిస్తే అటువంటి వారిని ట్రాఫిక్ పియస్ లకు తీసుకువచ్చి కౌన్సిలింగ్ ఇవ్వడం , జరిమానా విధించడం జరుగుతుందన్నారు. అనంతరం డివిఆర్ గ్రూప్స్ అధినేత డి. వెంకటేశ్వర రెడ్డి జిల్లా పోలీసు శాఖకు డిజె డ్రోన్ కెమెరాను అందజేశారు. ఈ కార్యక్రమంలో సదరన్ రీజియన్ హెూంగార్డు కమాండెంట్ మహేష్ కుమార్, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, డిఎస్పీలు బాబు ప్రసాద్, భాస్కర్ రావు, ప్రసాద్, సిఐలు తేజమూర్తి, మన్సురుద్దీన్, అబ్దుల్ గౌస్, నాగరాజా రావు, రామానాయుడు ఆర్ ఐలు నారాయణ, జావేద్, సోమశేఖర్ నాయక్, ట్రాఫిక్ ఆర్ ఎస్సై హుస్సేన్, కర్నూలు, ఎమ్మిగనూరు, ఆదోని ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.ఖ

# వక్ఫ్ బచావో! దస్తూర్ బచావో"వక్ఫ్ సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలి".

పల్లె వెలుగు నంద్యాల నంద్యాల పట్టణంలోని స్థానిక డబ్ర మస్జిద్ నందు జరిగిన "నంద్యాల ముస్లిం జేఏసీ" సమావేశానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జేఏసీ కో కన్వీనర్ మౌలానా జకీర్ హుస్సేన్ హాజరయ్యారు. ఈ నెల 30 వ తేదీన సాయంత్ర 5 గంటలకు ఎస్టిబిసి కళాశాల మైదానం లో "ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్" (ఏఐఎంపీఎల్బి) ఆధ్వర్యంలో వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా జరిగే "వక్ఫ్ బచావో – దస్తూర్ బచావో" భారీ బహిరంగ సభ ను విజయవంతం చెయ్యాలని పిలుపును ఇచ్చారు. నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ నల్ల చట్టాన్ని వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, ఈనెల 30న సాయంత్రం 5 గంటలకు ఎస్టీబిసి కళాశాల మైదానంలో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నామని, దాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభ ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపుమేరకు, "సేవ్ వక్ఫ్-సేవ్ కానిస్టిట్యూషన్" నంద్యాల మరియు కర్నూలు జిల్లా ల జాయింట్ యాక్షన్ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని కన్వీనర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు బహిరంగ సభకు చెందిన గోడపత్రికను విడుదల చేశారు. ఈ బహిరంగ సభకు ఎంతో ప్రాముఖ్యత ఉందని ,ఇది ప్రశ్నార్థకమైన మన మనుగడ కోసమే అని అన్నారు. రాబోయే కాలంలో మసీదులు, మదరసాలు, కబరస్తాన్లు ఇవి ఏవి కూడా ఉండకుండా లాక్కోవాలనే కేంద్ర ప్రభుత్వ దుర్మార్గమైన వైఖరి చాలా స్పష్టంగా కనబడతుందన్నారు. దీనిని ముక్త కంఠంతో వ్యతిరేకించాలని కోరారు. ఈ బహిరంగ సభకు అందరినీ ఆహ్వానిస్తున్నామని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహిళలు, లౌకిక, ప్రజాస్వామ్య వాదులు, హిందూ సోదరులు, రాజ్యాంగ పరిరక్షకులు, న్యాయ కోవిదులు, మేధావులు అందరూ హాజరవుతారన్నారు. కేంద్రప్రభుత్వం తెచ్చిన ఈ నల్ల చట్టానికి వ్యతిరేకంగా మద్దతు ఇవ్వాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన బిల్లుకు వ్యతిరేకంగా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఎలాంటి ఆందోళన కార్యక్రమాలు చేసినా ప్రజలు ఇప్పటివరకు భారీ ఎత్తున కలిసి వచ్చి తమ సంఘీభావం తెలిపారని, అందుకు ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా ఈనెల 30న సోమవారం సాయంత్రం 5 గంటలకు ఎస్టీబిసి కళాశాల మైదానానికి ప్రజానీకం అందరు కూడా చేరుకోవాలని ఈ సభను కూడా అదే ఉత్సాహంతో విజయవంతం చేసి, కేంద్ర ప్రభుత్వ మెడలు వంచి, ఈ నల్ల చట్టాన్ని రద్దు చేసేదాకా పోరాటాలకు తమ సహకారం, సంపూర్ణ మద్దతు ఇవ్వాలని వారు కోరారు.



ఈ విలేకరుల సమావేశంలో నంద్యాల జేఏసీ కన్వీనర్ మౌలానా అబ్దుల్లా రషాది, జేఏహెచ్ అబ్దుల్ సమద్ , కో కన్వీనర్ మస్తాన్, ట్రెజరర్ ఎస్పీ బాష , మౌలానా ఇద్రీస్, ఎస్డిపిఐ ఎజాజ్, ఎఐఎంఐఎం అయూబ్, ఇబ్రహీం, మౌలానా రఫీ సిరాజీ, మౌలానా హుసేన్ రషాది, హాఫీజ్ ముస్తఫా, హాఫీజ్ ఇసాక్, హాఫీజ్ అర్షద్, హాఫీజ్ ముద్దసిర్, హాఫీజ్ రహ్మతుల్ల తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 26 న అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా దినోత్సవం సందర్భంగా సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహణ.

## జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్.

పల్లె వెలుగు నంద్యాల. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నేడు జిల్లా పోలీస్ కార్యాలయం నందు సంబంధిత అధికారులతో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆద్వర్యంలో సమీక్ష సమావేశం నివహించడం జరిగింది. ఈ సందర్భంగా మాదకద్రవ్య దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 26న నిర్వహించడం జరుగుతుంది.కావున మాదకద్రవ్యరహిత సమాజాన్ని సాధించడం కొరకు జిల్లాలోని వివిధ కళాశాలలు,పాఠశాలలో నిర్వహించవలసిన అవగాహన కార్యక్రమాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి ప్రజల సహకారాన్ని బలోపేతం చేయడానికి తీసుకోవలసిన చర్యలపై దిశ నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు ఎస్.రవికుమార్



జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్,వి.రాముడు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్,జిల్లా వైద్యశాఖ అధికారి వెంకటరమణ,ఉమెన్ అండ్ చైల్డ్ డైరెక్టర్ లీలావతి,నంద్యాల గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మరియు కృష్ణమూర్తి,లక్ష్మణ్ దాస్ ఇన్స్పెక్టర్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ మొదలగువారు పాల్గొన్నారు.

# ఎమర్జెన్సీ, జగన్ పాలనపై ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక వ్యాఖ్యలు

భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఎమర్జెన్సీ ఒక చీకటి అధ్యాయమని, అటువంటి నియంతృత్వ పోకడలు, అహంకారం ప్రజాస్వామ్యంలో ఎప్పటికీ చెల్లవని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం వంటి రాజ్యాంగ మూల సిద్ధాంతాలను ఎవరూ విస్మరించరాదని ఆయన హితవు పలికారు. దేశంలో ఎమర్జెన్సీ విధించి నేటికి (జూన్ 25) 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన "సంవిధాన్ హత్యా దివస్" కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తొలుత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.

**ఎమర్జెన్సీ ప్రజాస్వామ్య హననం** ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, 1975 జూన్ 25వ తేదీ భారత ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన రోజని, దేశ చరిత్రలోనే అదొక చీకటి దినమని అభివర్ణించారు. "అది భారత రాజ్యాంగాన్ని, ప్రజల ప్రాథమిక హక్కులను కాలరాసిన రోజు. ఏకంగా 21 నెలల పాటు దేశమంతటా అత్యవసర పరిస్థితి విధించారు. ఇది తప్పు అని ప్రశ్నించిన వారిని జైళ్లలో పెట్టారు, సామాన్యులను హింసించారు, న్యాయ వ్యవస్థలను కబళించారు. ఇలా ఎన్నో అరాచకాలకు పాల్పడ్డారు"

# క్లీనింగ్ విషయంలో సీఎం సీరియస్

## కహానీలు చెప్తే ఊరుకోను

## పంచాయతీరాజ్ కమిషనర్ హెచ్చరిక



బండిఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 25 : గ్రామీణ ప్రాంతాలలో పరిశుభ్రత విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చాలా సీరియస్ గా ఉన్నారని ఈ విషయంలో సంబంధిత శాఖలకు చెందిన అధికారులు కహానీలు చెబితే ఊరుకోనని పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ తాజాగా హెచ్చరించినట్లుగా తెలుస్తోంది. ఈ విషయంలో అశ్రద్ధ వహిస్తే చర్యలు కఠినంగా ఉంటాయని చెబుతూ ఆదేశాలు జారీ చేసినట్లుగా తెలుస్తోంది. ఇకనుండి ప్రతి సోమవారం మినహాయించి మిగతా ఐదు రోజులు గ్రామపంచాయతీ కార్యదర్శులు ఉదయం 6 గంటలకు గ్రామపంచాయతీలకు చేరుకొని క్లీనింగ్ విషయాన్ని పరిశీలించాలని. ఈ విషయంలో నిర్లక్ష్యం వహించిన పంచాయతీ కార్యదర్శులను వెంటనే సస్పెండ్ చేయమని జిల్లా పంచాయతీ అధికారులను ఆదేశించినట్లుగా తెలుస్తోంది. ఐ వి ఆర్ ఎస్ ( ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాండ్ సిస్టం) పరిధిలోకి కొన్ని గ్రామాలను ఎంపిక చేసినట్లుగా తెలుస్తోంది బండి ఆత్మకూరు మండలంలో సింగవరం రామాపురం బండి ఆత్మకూరు పెద్దదేవళాపురం, గాలి చెన్నయ్యపాలెం, పెద్ద దేవళాపురం, కాకునూరు, ఎర్రగుంట్ల, లింగాపురం, కడమల కాలువ, బికోడూరు, భోజనం,గ్రామాలను ఎంపిక చేసినట్లుగా తెలుస్తోంది. సోమవారం నాడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఉంటుంది కాబట్టి మిగతా ఐదు రోజులలో కార్యదర్శిలు కచ్చితంగా గ్రామాలను సందర్శించి జిల్లా అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆదేశించినట్లుగా తెలుస్తోంది. వ్యక్తిగత భేదాభిప్రాయాలు సర్పంచులతో మనస్పర్ధలు ఉన్నాయన్న కహానీలు చెబితే సహించేది లేదని కమిషనర్ హెచ్చరించినట్లుగా సమాచారం. జిల్లా పంచాయతీ అధికారి డివిజనల్ పంచాయతీ అధికారి, ఎంపీ డి వో లు కచ్చితంగా తనిఖీలకు వెళ్లాలని ఆదేశించినట్లుగా తెలుస్తోంది. కమిషనర్ హెచ్చరికలతో బుధవారం నాడే ఐవీఆర్ఎస్ పరిధిలో గ్రామాల కార్యదర్శులు టంచనుగా గ్రామాలకు హాజరై పరిశుభ్రత విషయంలో చర్యలు చేపట్టే పనులకు పూనుకున్నారు. గ్రామాలలో పరిశుభ్రత కార్యక్రమం విషయంలో ఎలాంటి అలసత్వం వహించిన ఊరుకునేది లేదని ఉన్నతాధికారులు హెచ్చరికలు జారీ చేయడం సబబే అయినప్పటికీ. మరి హరిత రాయబార్ల జీతాల చెల్లింపు విషయంలో మాత్రం ఎందుకు కనుక వహిస్తున్నారన్నది అర్థం కాని విషయం గా మారింది. అర్థ రాయబార్లకు వెంటనే జీతాలు చెల్లిస్తే వారు ఉత్సాహంగా పరిశుభ్రత విషయంలో పని చేస్తారన్న విషయాన్ని ఎందుకు గుర్తించడం లేదో అన్న విషయాన్ని ఉన్నతాధికారులు ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# పెద్దదేవలాపురంలో తగ్గిన భూముల కౌలు ఆదాయం




బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 25: బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న పెద్ద దేవలాపురం గ్రామంలో దేవాలయ శాఖ అధికారులు బుధవారం నిర్వహించిన వేలంపాటల్లో ఈ ఏడాది ఆదాయం గణనీయంగా తగ్గిపోయింది. గ్రామంలో వరదరాజ స్వామి, ఆంజనేయస్వామి, లింగమయ్య స్వామి, దేవాలయాలకు సంబంధించి 40.36 ఎకరాల ఆలయ భూములు ఉన్నాయి. ఒక ఏడాదికి సంబంధించి దేవాలయ భూములను కౌలుకు వేసుకునేందుకుగాను దేవాదాయ శాఖ అధికారులు వేలంపాటలను నిర్వహించడం జరిగింది. గత సంవత్సరం 17 లక్షల 29,300 రూపాయలకు భూములను వేలంపాటకు నిర్వహించారు. ఈ ఏడాది వేలంపాటలు నిర్వహిస్తే 12 లక్షల 83 వేల ఐదువందల రూపాయలకు పాటదారులు పాట పాడటం జరిగింది. దీనితో దేవాదాయ శాఖకు 4 లక్షల 45,వేల 800 రూపాయల ఆదాయాన్ని కోల్పోవాల్సి వచ్చింది. వచ్చిన దానితోనే దేవాదాయ శాఖ అధికారులు సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. పోలీసు బందోబస్తు మధ్య గ్రామంలో వేలపాటలను నిర్వహించారు. వేలం పాటల్లో పర్యవేక్షణాధికారిగా బాల చెంచన్న కోవెలకుంట్ల వన్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగప్రసాద్ తో పాటు గ్రామ పెద్దలు గ్రామ రైతులు పాల్గొన్నారు

# జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన డిఐపిఆర్ఓ.

పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి(డిఐపిఆర్ఓ) గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్.పురుషోత్తం బుధవారం కలెక్టరు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో బాధ్యతలు స్వీకరించిన డిఐపిఆర్ఓకు కలెక్టరు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలు, అధికార కార్యక్రమాలను మీడియా ద్వారా మరింత విస్తృతం చేస్తూ సమాచార శాఖ ప్రతిష్ట పెంచేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.



# నేటి నుండి మేకల నట్టల నివారణ కార్యక్రమం

బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 25 : బండి ఆత్మకూరు మండలంలో గురువారం నాటి నుండి వారం రోజులపాటు సామూహిక గొర్రెలు, మేకల నట్టల నివారణ కార్యక్రమాలను చేపడుతున్నట్లుగా పశువైద్యాధికారి అనూష ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 26న పార్నపల్లి బండి ఆత్మకూరు 27న ఎర్రగుంట్ల ఈర్లపాడు 28న సంత జూటూరు సింగవరము 30న పెద్దదేవరాపురం కడమ ల కాలువ జూలై 1న ఏ కోడూరు, చిన్నదేవలాపురం, రెండున బి కోడూరు, నారాయణపురం, మూడున జీ లింగాపురం భోజనం, నాల్గుణ పరమటూరు, గాలి చెన్నయ్యపాలెం, గ్రామాలలో నట్టల నివారణ కార్యక్రమాలను చేపడతామని రైతులు ఈ అవకాశాలను వినియోగించుకోవాలని వైద్యాధికారి అనూష విజ్ఞప్తి చేశారు.

# లోకేశ్‌ను కలిసిన జాహ్నవి.. అంతరిక్ష యాత్రకు ఎంపికైన పాలకొల్లు యువతి

పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొల్లుకు చెందిన దంగేటి జాహ్నవి అరుదైన ఘనత సాధించారు. అమెరికాకు చెందిన ప్రైవేటు అంతరిక్ష పరిశోధన సంస్థ టైటాన్ స్పేస్ ఇండస్ట్రీస్ నిర్వహించనున్న ప్రతిష్ఠాత్మక టైటాన్ స్పేస్ మిషన్‌కు ఆమె ఆస్ట్రోనాట్ క్యాండిడేట్‌గా ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలో జాహ్నవి బుధవారం సాయంత్రం ఉండవల్లిలోని మంత్రి నివాసంలో రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. శాసనమండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం కూడా ఆమె వెంట ఉన్నారు. అంతరిక్షంలోకి అడుగుపెట్టబోతున్న తొలి తెలుగు మహిళగా చరిత్ర సృష్టించనున్న జాహ్నవిని మంత్రి లోకేశ్ ప్రత్యేకంగా అభినందించారు.

# క్రైస్తవ మైనారిటీల అభివృద్ధికి చర్యలు





### మైనారిటీల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత
### రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్
### పాస్టర్లకు గౌరవ వేతనం రూ. 30 కోట్లు చెల్లింపు పై మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ఐక్య

అమరావతి నంద్యాల ప్రతినిధి. జూన్ 24 . (పల్లె వెలుగు ):రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం మైనారిటీల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నదని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. ఇందులో భాగంగానే క్రైస్తవ మైనారిటీల అభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవడంతో పాటు, అమలు చేయడం జరుగుతున్నదని అన్నారు. పాస్టర్లకు గౌరవ వేతనం రూ. 30 కోట్లు ఒకేసారి విడుదల చేసి చెల్లించడం పట్ల ఆల్ ఇండియా క్రిస్టియన్ యూత్ అసోసియేషన్ (ఐక్య) ప్రతినిధుల బృందం మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు కృతజ్ఞతలు తెలిపారు. వెలగపూడి సచివాలయంలోని మూడవ బ్లాక్ లో మంగళవారం రాత్రి రాష్ట్ర న్యాయ, మైనారిటీ మంత్రిత్వ శాఖ కార్యాలయంలో మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను ఐక్య బృందం సభ్యులు కలిశారు.ఐక్య ప్రతినిధులు డాక్టర్ గోళ్ళమూడి రాజ సుందర బాబు,కే. హనోక్ బెంజిమెన్,జే. రవికాంత్, ఎం. ప్రేమ జ్యోతి బాబు తదితరుల బృందం 10 వినతులతో కూడిన పత్రాన్ని మంత్రి ఫరూక్ కు అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో క్రైస్తవులు, చర్చిలు, పాస్టర్ల రక్షణ కోసం ప్రత్యేక చట్టం రూపొందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా ఐక్య ప్రతినిధుల బృందం విజ్ఞప్తి చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా క్రైస్తవులపై జరిగిన పలు దాడులకు సంబంధించిన విషయాలను మంత్రికి వెల్లడించారు. క్రైస్తవ మతాన్ని, ఏసుక్రీస్తును అవహేళన చేసే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఐక్య సభ్యులు కోరారు. అలాగే దశాబ్దాల క్రితం క్రైస్తవ మిషనరీలు ఏర్పాటుచేసిన సమాధి తోటలు ప్రస్తుతం పూర్తిగా నిండిపోయాయని, గత రెండు దశాబ్దాలుగా ఈ సమస్య తీవ్ర రూపం దాల్చిందని, ఒకే సమాధిలో మూడు లేదా నాలుగు పార్థివ దేహాలను పూడ్చే పరిస్థితి నెలకొందని అన్నారు. క్రైస్తవులుగా చనిపోయిన వారిని, వారి పార్థివదేహాలను మట్టిలో పూడ్చడం మతాచారంగా ఉందన్న విషయానికి ప్రాధాన్యత ఇచ్చి సమాధి తోటల కు స్థలాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. పాస్టర్లుగా పనిచేస్తూ మత సంబంధ కోర్సులను పూర్తి చేసేందుకు ఆర్థిక సాయం, విద్యా వైద్య సంస్థలను నిర్వహించుకునేందుకు ప్రభుత్వ గ్రాంటు మంజూరు చేయాలని కోరారు. క్రైస్తవులు( మాల,మాదిగలు ) బీసీ-సీలుగా ఉన్నందున ఉద్యోగ అవకాశాల్లో ఒక శాతం రిజర్వేషన్ మాత్రమే లభిస్తున్నదని, బీసీ-సీ లు, పాస్టర్లు, సువార్తికుల పిల్లలకు గ్రూప్ -1, గ్రూప్-2, గ్రూప్-3, ఆర్ ఆర్ బి తదితర ఉద్యోగాల పోటీ పరీక్షలకు ఏడాదికి కనీసం 200 మందికి సదుపాయాలు ఏర్పాటు చేసి ఉచితంగా శిక్షణ ఇవ్వాలని కోరారు. బాప్టిజం తీసుకోవడం, ఇవ్వడంపై ప్రభుత్వం ఆర్టికల్- 26 ప్రకారం కొన్ని మార్గదర్శకాలు ఇవ్వాల్సి ఉందని, సీఎం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించాలని ఐక్య బృందం మంత్రి ఫరూక్ కు విజ్ఞప్తి చేశారు. ఈ విషయాలపై మంత్రి ఫరూక్ మాట్లాడుతూ తన దృష్టికి తీసుకు వచ్చిన పది వినతులను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇచ్చారు. మైనారిటీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, మైనారిటీల అభివృద్ధి లక్ష్యంగా గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లో నిధులు కేటాయించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఐక్య విజ్ఞప్తి అంశాలపై చర్చించి తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.

# ఆదర్శనగర్, బాలాజీ కాంప్లెక్స్ లో సిపిఐ శాఖ ఆధ్వర్యంలో సమావేశం.



పల్లె వెలుగు నంద్యాల రూరల్. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించే నంద్యాల పట్టణ సిపిఐ శాఖ సమావేశాలలో భాగంగా ఈరోజు ఆదర్శనగర్, బాలాజీ కాంప్లెక్స్ సిపిఐ శాఖ సమావేశం పద్మావతి జరిగింది . ఈ సమావేశమునకు సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి నాగరాముడు , ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు, మహిళా సమాఖ్య పట్టణ కన్వీనర్ సుశీలమ్మ, హాజరు కావడం జరిగింది . అనంతరం నిర్వహించిన సమావేశంలో 9 మంది సభ్యులతో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది . శాఖ కార్యదర్శిగా నారాయణమ్మ, సహాయ కార్యదర్శులుగా చాంద్ బాషా , పద్మావతి లను ఎన్నుకోవడం జరిగింది.



### మట్టి నమూనా పరీక్ష పత్రాలు
### భూ సార పరీక్ష పత్రాలను పంపిణీ చేసిన మండల వ్యవసాయ అధికారి.



సి బెళగల్ మండలం గుండ్రేవుల గ్రామంలో పొలం పిలుస్తుంది అనే కార్యక్రమాన్ని మండల అధికారి జి. మల్లేష్ కుమార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులకు భూసార పరీక్ష పత్రాలను అందించారు. భూసార పరీక్ష నమూనాల్లో చూయించిన ప్రమాణాల ప్రకారం రైతు సోదరులు ఎరువులు తగిన మోతాదుల్లో సూక్ష్మ పోషకాలు మరియు నత్రజని భాస్వరం పొటాష్ భూసారపరీక్ష పత్రాల ఆధారంగా వినియోగించుకోవాలని తెలియజేశారు. గుండ్రేవుల ఎనగండ్ల గ్రామాలకు సంబంధించి 1233 మంది రైతు కుటుంబాలకు అన్నదాత సుఖీభవ పథకం మంజూరు అయిందని ఇప్పటివరకు 1214 మంది ఈ కేవైసీ వేలిముద్రలు పూర్తి చేయడమైనదని మండల అధికారి తెలియజేశారు. అదేవిధంగా మండలంలో 10229 మంది రైతుల కుటుంబాల గాను అన్నదాత సుఖీభవ పథకం మంజూరైనది, ఇప్పటివరకు 10064 మంది రైతులు ఈ కేవైసీ పూర్తి చేయడమైనది. ఈ నెల చివరి వరకు ఈకేవైసి పూర్తి చేసుకోవాల్సిందిగా వ్యవసాయ అధికారి తెలియజేశారు. అర్హులైన అందరికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంవత్సరంనకు 20,000 చొప్పున అన్నదాత సుఖీభవ పథకం పెట్టుబడి సాయం కింద రైతులకు బ్యాంకు ఖాతాలకు జమ చేయబడుతుంది అని మండల వ్యవసాయ అధికారి తెలియజేశారు, అదేవిధంగా రైతులకు జీలుగా విత్తనాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది ఎంపీఈఓలు సోమేశ్వరి ఈశ్వర్ రైతులు పాల్గొనడం జరిగినది.

# అరటి రైతులు భీమా నమోదు చేసుకోవాలి.





### ప్రతి రైతు కౌలు కార్డులు తీసుకోవాలి.
### మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి.

మహానంది, పల్లె వెలుగు అరటి సాగు చేస్తున్న ప్రతి రైతు ఎకరాకు రూ. 2,750 చెల్లించి పునర్వ్యవస్థీకరించబడిన వాతావరణ ఆధారిత భీమా పథకం కింద బీమా చేసుకోవాలని,కౌలుకు తీసుకున్న ప్రతి రైతు కౌలు రైతు కార్డులు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం మహానంది మండలంలోని గాజులపల్లె, బసాపురం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అరటి పంటకు బీమా చేయడానికి ఆఖరి తేదీ జూలై 15 గా నిర్ణయించడం జరిగిందన్నారు.వరి వేసే ముందు రైతులు పచ్చి రొట్టె ఎరువులు వాడితే నేల సారవంతమై, నేలలో కర్బన శాతం పెరుగుతుందన్నారు. రైతులు విచక్షణారహితంగా రసాయనక ఎరువులు, పురుగుమందులు వాడ రాదని, సేంద్రియ వ్యవసాయం, ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపాలన్నారు.భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వాఖుడితే, వ్యవసాయంలో ఖర్చు తగ్గించుకోవచ్చునని తెలిపారు. రైతులు ఈ ఖరీఫ్ సీజన్లో ముందస్తుగా వరి నాట్లు వేసుకోవాలని,రబీలో వేసే వరి మార్చి ఆఖరి లోపల కోత పూర్తి కావడానికి అవకాశం ఉంటుందన్నారు.మార్చి నెలాఖరులోగా రబీ వరి పంట పూర్తి అయ్యేటట్లు చూసుకుంటే, ఏప్రిల్ మాసంలో సహజంగా వచ్చే అకాల వర్షాలు, గాలుల బెడద నుండి పంటను కాపాడుకోవచ్చని తెలిపారు.అనంతరం మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు నివారణ గురించి రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యులు శివానంద్, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాస రెడ్డి, ఇన్సూరెన్స్ కంపెనీ జిల్లా కోఆర్డినేటర్ సునీల్ , ఫీల్డ్ కోఆర్డినేటర్ శశిధర్, విహెచ్ఏ పల్లవి, వి ఏ ఏ కృష్ణకాంత్, రైతులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే పార్థసారథి , గుడిసె కృష్ణమ్మ పైన ఆరోపణలు మానండి. ఎంవీఆర్పీఎస్.

పల్లె వెలుగు నంద్యాల. ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి, గుడిసె కృష్ణమ్మ పైన ఆరోపణలు మానండి అని, సహృదయంతో విజ్ఞప్తి చేస్తున్నామని ఎంవీఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు బోయ పులికొండన్న,రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి జయరామ్ లు హితవు పలికారు.బుధవారం నంద్యాల పట్టణములోని స్థానిక వాల్మీకి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఇటీవల అదోనిలో జరిగిన చిన్న ఘటనను భూతద్దంలో చూపి ఆదోని ఎమ్మెల్యే,గుడిసె కృష్ణమ్మ పైన ఆరోపణలు చెయ్యటం దురదృష్టకరమని అన్నారు. ఏదైనా పొరపాటు జరిగితే సరిదిద్దుకొని వెళ్లాల్సిన బీసీ,ఎస్సి, ఎస్టి, మైనార్టీ సంఘాల పేరుమీద కొందరు ఆరోపణలు చేసేవారని, ఎవరిమీద ఆరోపణలు చేస్తున్నారో తెలుసుకోండని, బీసీలపైననే కదా ఎమ్మెల్యే ,గుడిసె కృష్ణమ్మ సర్పంచ్ ని కులం పేరుతో తిట్టలేదన్నారు. సర్పంచ్ స్టేజిమీది కి రండి అంటే వారే రాక పోగా అక్కడే ఉండండి అని అన్నారని తెలిపారు.సర్పంచ్ పైకి వస్తే దిగమంటే తప్పు కానీ, అక్కడ పరిస్థితుల దృష్ట్యా వారు పైకి రాలేకపోయాను అని వారే చెప్పినప్పటికీ, ఎమ్మెల్యే, కృష్ణమ్మ ను అడుగుతే ఎస్సీ అన్నారు కానీ, అవమానంగా మాట్లాడలేదని విషయం తెలుసుకోవాలన్నారు. చిన్న విషయాన్ని పెద్దవిగా చేసి మాట్లాడటం భావ్యం కాదని, ఎమ్మెల్యే పార్థసారథి,గుడిసె కృష్ణమ్మ లు కూడా అణగారిన వర్గాల వారే అనేవిషయం మరిచారా అని, బీసీ, ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంఘాల నేతలను ప్రశ్నించారు.నిజంగా మీరు నాయకులైతే 6 నెలల క్రితం ఓ ఎమ్మెల్యే ఇద్దరు బోయపిల్లలను కాళ్ల ముందు కూర్చోబెట్టుకొని కొట్టినప్పుడు ఎందుకు ప్రశ్నించలేదన్నారు. సర్పంచ్ ఇంటి దగ్గర సహపంక్తి బోజనాలు చేసేందుకు కూడా సిద్ధమౌతున్నారని, దయచేసి ఇప్పటికైనా విమర్శలు మానుకొండని సహృదయంతో విజ్ఞప్తి చేస్తున్నాం అని తెలిపారు.ఈ సమావేశంలో ఎంవీఆర్పీఎస్ విద్యార్థినేత శ్రీను,నిఖిల్, ఎంవీఆర్పీఎస్ నేతలు పరమేష్, మల్లీ, కార్తీక్, హరి,పుల్లయ్య, రమణ, నగేష్,మాజీ జడ్పీటీసీ లక్ష్మయ్య,మునగాల నాయుడు, బండిఆత్మకూర్ వైస్ ఎంపిపి రమణ,పాణ్యం నేతలు శ్రీను,నాయుడు, గోస్పాడు మండల నేతలు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో జీఎస్టీ రెవెన్యూ ఆదాయాన్ని పెంచాలి.

### పాత బకాయిలు వసూళ్లకు కృషి చేయాలి.
### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.




పల్లె వెలుగు నంద్యాల. జిల్లాలో జీఎస్టీ రెవెన్యూ ఆదాయాన్ని పెంచడానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత శాఖ అధికారులు ఆదేశించారు.

బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో కమర్షియల్ ట్యాక్స్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో జిఎస్టీ ఆదాయాన్ని పెంచడానికి సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్థిక వనరులను అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పలు సూచనలు ఇవ్వడం జరిగిందని, ఇందులో భాగంగా జిల్లాలో ఆదాయం పెంచడానికి సంబంధిత శాఖలను సమన్వయం చేసుకుంటూ తగిన చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. జిల్లాలో సుమారుగా 12,033 మంది పన్ను చెల్లింపుదారులు ఉన్నారన్నారు. జిల్లాలో ఏదైనా నూతన సంస్థ ఏర్పాటు చేస్తుంటే అందుకు తగిన సమాచారాన్ని అందజేయాలన్నారు. అలాగే జిల్లాలో ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు ఉన్నాయని అందులో ఉన్న సిబ్బందికి ప్రొఫెషనల్ టాక్స్ లోకి వచ్చారా లేదా అనేది చూడాలన్నారు. ముఖ్యంగా వస్తువుల(గూడ్స్) కు సంబంధించి రూ.40 లక్షలు, కాంట్రాక్ట్ సర్వీసులకు సంబంధించి 20 లక్షల రూపాయలు దాటిన వారి వివరాలు తెలపాలన్నారు. జిల్లాలో పాత బకాయిలకు సంబంధించి పెండింగ్ ఉన్న వసూళ్లకు వెళ్లేటప్పుడు రెవెన్యూ, పోలీసు శాఖలతో సమన్వయం చేసుకోవాలన్నారు. జిల్లాలో ఎక్కువ శాతం మైనింగ్ లీజులు ఉన్నాయని వారి నుండి అందుకు తగిన జీఎస్టీ పన్ను వసూలు చేసేలా చూడాలన్నారు. ఒక కాంట్రాక్ట్ కు సంబంధించి రూ.2.5లక్షలు దాటితే 1 శాతం సిజిఎస్టీ, 1 శాతం ఎస్జీఎస్టీ వసూలు చేయాలన్నారు. అదే విధంగా ప్రతి నెల 10వ తేదిలోపు జిఎస్టీ 7ఆర్ ను ఫైల్ చేయాలని లేని యెడల ప్రతి రోజు వంద రూపాయలు చొప్పున సంబంధిత డిడిఓ నుండి వసూలు చేయడం జరుగుతోందన్నారు. అంతకుముందు వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమీషనర్ ఎం.సుధాకర్ రావు, డిప్యూటీ కమీషనర్ పి.సురేష్ లు వాణిజ్య పన్నుల శాఖ విధి, విధానాలు, జిఎస్టీ నిర్వహణ, జిఎస్టీ ట్యాక్సేషన్ తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సమావేశంలో జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, నంద్యాల వాణిజ్య పన్నుల శాఖ 1 మరియు 2 సహాయ కమీషనర్లు లక్ష్మీనాయక్, సుజిత, ఆర్డీఓలు విశ్వనాథ్, నరసింహులు, అరుణజ్యోతి, జిల్లా ఖజానా అధికారి లక్ష్మీదేవి, మున్సిపల్ కమీషనర్లు, ఎల్డిఎం, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమర్జెన్సీ తర్వాత కాంగ్రెస్ కు బుద్ధి చెప్పినట్లే 11 ఏళ్ళ పాలనలో బిజెపి ప్రకటిత ఎమర్జెన్సీకి చరమగీతం పాడేందుకు సిద్ధం కండి సిపిఎం.





## ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా మాట్లాడకుండా పోరాటాల్లో పాల్గొనకుండా ఉన్న బిజెపి నేడు బుక్స్ విడుదల చేసి ప్రజలకు తప్పుడు సంకేతాలు పంపడం విడ్డూరం.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. 1975 జూన్ 25న అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ దేశంలో ఎమర్జెన్సీని ప్రకటించి 20 నెలల పాటు భారతదేశానికి చీకటి రోజులు చూపించి ప్రజలకు వివిధ పార్టీల రాజకీయ నేతలకు ఇబ్బందులు కలిగేలా చర్యలు చేపట్టి నియంతృత్వ పాలన పాలించిన ఇందిరా గాంధీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పినట్లే గత 11 సంవత్సరాల బిజెపి పాలనలో అప్రకటిత ఎమర్జెన్సీని విధించి దేశంలోని పెట్టుబడిదారులకు కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తూ కార్మికులకు రైతులకు ప్రజలకు ఇబ్బందులు కలిగేలా పాలన సాగిస్తూ మతం పేరుతో కులం పేరుతో ప్రాంతాలను విభజించి ప్రజల మధ్యన చిచ్చుపెట్టి పాలన సాగిస్తున్న బిజెపి నియంతృత్వ పాలనకు చరమగీతం పాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్ అన్నారు. పట్టణములోని స్థానిక సిపిఎం కార్యాలయంలో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎమర్జెన్సీ విధించి 50 సంవత్సరాలు పూర్తికావస్తున్న సందర్భంగా నాడు -నేడు పరిస్థితులను వివరిస్తూ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ నాగరాజు పాల్గొనగా, ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, సిపిఎం సీనియర్ నాయకుడు తోట మద్దులు,పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పుల్లా నర్సింహా, కే మహమ్మద్ గౌస్, పి వెంకట లింగం లతోపాటు పట్టణ కమిటీ సభ్యులు మౌలాలి, ప్రజాసంఘాల నాయకులు సుబ్బారావు, బుజ్జి, మాధవరావు, శ్రీనివాసులు, వీర సేన, హుసేని, వెంకట్రావు లతోపాటు పార్టీ సభ్యులు 50 మందికి పైగా పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పుల్లా నరసింహా అధ్యక్షత వహించారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ నాగరాజు సిపిఎం సీనియర్ నాయకులు తోట మద్దులు లు మాట్లాడుతూ 25 -6-1975 నుండి 21- 3-1977 వరకు దేశంలో ఎమర్జెన్సీ విధించి ఇండియా అంటే ఇందిరా, ఇందిరా అంటే ఇండియా తప్ప మరొక మాట మాట్లాడకూడదు, మాట్లాడిన రాజకీయ నేతల పైన ప్రశ్నించే వారిపై కేసులు బనాయించి జైల్లో వేయడం కార్మికులు ఎవరైనా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తే వారిని నాటి చార్జీలతో అరెస్టులతో బెదిరించి 20 నెలల పాటు దేశంలో చీకటి పరిపాలన కొనసాగించిన ఇందిరాగాంధీకి మరుసటి ఎన్నికలలో ఘోర పరాభవం ప్రజలు చూపించారని అన్నారు . అప్పటి చీకటి రోజులను గుర్తు చేసుకుంటూ గత 11 సంవత్సరాల బిజెపి పాలనలో అంతకుమించి చీకటి రోజులు కొనసాగుతున్నాయని ముఖ్యంగా ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాన్ని ప్రజల పైన వద్దే విధానాలను వేగవంతం చేస్తుందని, మతం పేరుతో ప్రజలను చిన్నాభిన్నం చేస్తూ ఇతర మతస్తులను కులస్తులను చంపడం చంపిన వారికి అందలమెక్కించడం లాంటి విధానాలను అనుసరిస్తుందని అన్నారు. ఎవరైనా బిజెపికి వ్యతిరేకంగా మాట్లాడితే వారి మీ దేశద్రోహుల కింద కేసు బనాయించి ఏళ్ల తరబడి జైల్లో మగ్గి చనిపోయేలాగా చేస్తుందని , ఏ రాజకీయ పార్టీ నాయకుడైన బిజెపికి వ్యతిరేకంగా మాట్లాడితే ముఖ్యమంత్రులు అని చూడకుండా ప్రతిపక్ష నాయకులను చూడకుండా సిబిఐ, ఈడీల ను వారిపై ప్రయోగించి జైలలో వేసి ఇబ్బందులకు గురిచేస్తుందని తెలిపారు. ఎవరు మాట వినకుంటే వాళ్లను బిజెపిలో చేరితే సరి లేకుంటే జైళ్ళ కు వెళ్లాల్సిందే అన్న పద్ధతిలో పాలన సాగిస్తుందని అన్నారు. అదేవిధంగా పెట్టుబడిదారులకు కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తూ రైతులకు నష్టం కలిగించే మూడు వ్యవసాయ చట్టాలను తీసుకువచ్చి వందలాది మంది రైతుల ప్రాణాలను బలిగొందని రైతులకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తారని సాక్షాత్తు ప్రధాని నరేంద్ర మోడీ రాతపూర్వక హామీలను నేటి వరకు నెరవేర్చకపోవడం దుర్మార్గమని, అదేవిధంగా బ్రిటిష్ కాలం నాటి నుండి ఉన్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా కుదింపు చేసి కార్మికులను నయా బానిసలుగా చేసే విధంగా పాలన కొనసాగిస్తుందని అన్నారు. దేశంలో ప్రజల పైన నిత్యవసర వస్తువుల ధరలు సరుకుల ధరలు విపరీతంగా పెంచుతూ ఏమి కొనాలన్నా, ఏమి తినాలన్నా, తినగలిగే కొనగలిగే పరిస్థితుల్లో లేకుండా ప్రజలను ఉక్కిరిబిక్కిరిచేసి పాలన సాగిస్తుందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా క్రూడాయిల్ ధరలు తగ్గితే మన దేశంలో మాత్రం పెట్రోల్, డీజిల్,గ్యాస్ రేట్లు అమాంతం పెంచి ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తుందని వీటన్నిటి గురించి ఎవరు మాట్లాడినా ఏ రాజకీయ పార్టీ విమర్శించిన వారందరినీ వాళ్లపైన అక్రమ కేసులు బనాయించి జైళ్లలో వేయడం జరుగుతుందని తెలిపారు . బిజెపి చెప్పిందే వినాలి మాట్లాడమంటేనే మాట్లాడాలి, తినమంటేనే తినాలి అనే విధమైన పాలన కొనసాగిస్తుందని అన్నారు. కాంగ్రెస్ విధించిన ఎమర్జెన్సీలో మాకు ఎలాంటి సంబంధం లేదని ప్రకటించిన పార్టీలే, సంఘాలే నేడు మేము ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాటం చేశామని పాల్గొన్నామని బుక్స్ ప్రింట్ చేసి ప్రజలకు తప్పుడు సంకేతాలను ఇవ్వడం బిజెపి పార్టీకే చెల్లుతుందని అన్నారు. కాంగ్రెస్ విధించిన ఎమర్జెన్సీ కంటే బిజెపి 11 ఏళ్ల పాలన ఘోరంగా ఉందని వీటిని ఎండగట్టేందుకు సిపిఎం పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరూ ప్రజలను చైతన్యవంతం చేసి పోరాటాలను ఉధృతం చేసి బిజెపికి పుట్టగతులు లేకుండా చేయాలని అన్నారు.

# నంద్యాల మున్సిపల్ కమిషనర్ తో సమీక్ష సమావేశం నిర్వహించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.



పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల మున్సిపల్ కమిషనర్ తో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తన కార్యాలయం (రాజ్ టాకీస్) నందు నంద్యాల పట్టణ అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల అభివృద్ధి ధ్యేయంగా ముందుకెళ్లాలని నంద్యాల మున్సిపల్ కమిషనర్ కు తెలియజేశారు.

# డ్రగ్స్ రహిత జిల్లాగా రూపొందించడమే లక్ష్యంగా పనిచేయాలి.

## ఈనెల 26న ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకుని నంద్యాల పట్టణంలో అవగాహన ర్యాలీ.

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.



పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా రూపొందించడంలో అధికారులు, పోలీసు శాఖ సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణాతో కలిసి సంబంధిత అధికారులతో మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ కార్యక్రమ నిర్వహణపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 26న ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకుని నంద్యాల పట్టణంలో ప్రజలందరిలో చైతన్యం తీసుకువచ్చేలా అవగాహన ర్యాలీ నిర్వహించాలన్నారు. స్థానిక ఎస్పీజీ గ్రౌండ్ నుంచి సంజీవనగర్ గేటు వరకు వెళ్లి తిరిగి ఎస్పిజి గ్రౌండ్ వద్దకు ర్యాలీ చేరుకునేలా అధికారులు ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ర్యాలీ అనంతరం పాల్గొన్న వారందరితో మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించాలన్నారు. ఈ ర్యాలీలో కలెక్టర్, ఎస్పీ, పోలీస్ శాఖ, ఎక్సైజ్, వైద్యారోగ్య, ఐసిడిఎస్, ఎడ్యుకేషన్, మున్సిపల్ కమిషనర్లు, కళాశాల, పాఠశాలల విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు తదితరులు పాల్గొంటారన్నారు. అలాగే జిల్లా లోని డివిజన్ మరియు మున్సిపాలిటీలలో కూడా అవగాహన ర్యాలీ నిర్వహించాలని సూచించారు. ఈ ర్యాలీ విజయవంతానికి అధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు కలెక్టర్ పేర్కొన్నారు.

# మునిసిపల్ కార్మికుల నిరసనకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం మద్దతు





ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూన్25 25:వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక ఆదేశాల మేరకు, జిల్లా చేనేత విభాగ అధ్యక్షులు యం.కె. శివ ప్రసాద్ నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా మునిసిపల్ ఇంజినీరింగ్ విభాగ కార్మికుల డిమాండ్లకు మద్దతుగా జరుగుతున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా, ఎమ్మిగనూరు మునిసిపాలిటీ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం పూర్తి మద్దతు తెలిపింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మునిసిపల్ ఛైర్మన్ డా”రఘు ,వైస్ చైర్మన్ డి నజీర్ అహమ్మద్ పాల్గొని వారు మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా విధులు నిర్వహిస్తున్న కార్మికులు తక్కువ జీతాలతో, ఉద్యోగ భద్రత లేకుండా పనిచేస్తున్న దుస్థితిని ప్రభుత్వం గమనించాలని డిమాండ్ చేశారు. వీధిదీపాల నిర్వహణ, పైపులైన్ మరమ్మత్తులు, పార్కులు, డ్రైవింగ్, కంప్యూటర్ ఆపరేషన్ వంటి అనేక విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికులు %-% ఉద్యోగ భద్రత, సంక్షేమ పథకాల లబ్ధిలేని పరిస్థితుల్లో జీవన పోరాటం సాగిస్తున్నారని నేతలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా చేనేత విభాగ అధ్యక్షుడు శివ ప్రసాద్ మాట్లాడుతూ %- %“మునిసిపాలిటీల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికులు అధిక శారీరక శ్రమతో, తక్కువ వేతనాలతో జీవిస్తున్నారు. ఇప్పటికీ పెన్షన్, హెల్త్ అలవెన్స్, రిస్క్ అలవెన్స్ లాంటి హక్కులు లభించకపోవడం దురదృష్టకరం. కరోనా సమయంలో ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వహించిన వీరిని గుర్తించకపోవడం బాధాకరం” అని తెలిపారు. వారికి జీతాలు లేక ఇబ్బంది పడుతున్నారు ఈ ఒక్కరోజు మధ్యాహ్నం భోజన వసతి కల్పించి దగ్గరుండి కార్మికులకు భోజనాలు వడ్డించడం జరిగింది.

**ప్రధాన డిమాండ్లు:** 1. టెక్నికల్ ఉద్యోగులకు ?29,200/- మరియు నాన్ టెక్నికల్ ఉద్యోగులకు ?24,500/- నెల జీతాలు ఇవ్వాలి 2. 15 సంవత్సరాలపైగా సేవలందిస్తున్న కార్మికులను క్రమబద్ధీకరించాలి. 3. జీతంతో 55 ఆదివారాలు, 17 జాతీయ/రాష్ట్ర సెలవులు, 72 పండుగ సెలవులు ఇవ్వాలి. 4. విధి నిర్వహణలో మరణించిన వారికి ?10 లక్షలు, గాయపడిన వారికి ?5 లక్షలు పరిహారం అందించి కుటుంబ సభ్యులకు ఉద్యోగావకాశం కల్పించాలి. 5. సీనియారిటీ ప్రాతిపదికన జీతాల అమలు. 6. మునిసిపాలిటీల్లో %ఎ=% పాలసీ అమలు. 7. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా అన్ని సంక్షేమ పథకాల లబ్ధి కల్పించాలి.

ఈ డిమాండ్లు న్యాయమైనవని పేర్కొన్న నాయకులు, ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ చేనేత విభాగ అధ్యక్షులు మీసాలబండ నీలకంఠ, పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప, ప్రధాన కార్యదర్శి కరే రాము, నాయకులు చంద్రశేఖర్, సోమేశ్, కడివేల్ల ఉరుకుంద తదితరులు పాల్గొని సంఘీభావం ప్రకటించారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్మికుల అభ్యున్నతికి ఎల్లప్పుడూ తోడుగా నిలుస్తుందని చేనేత విభాగం స్పష్టం చేసింది.

# జమ్మలమడుగు కెనరా బ్యాంకులో కిక్కిరిసిన ప్రజలు - రైతులు

## సందులో సడేమియా అంటూ దొంగల చేతివాటం సెల్ ఫోన్లు, నగదు దొంగిలిస్తున్న దొంగలు



జమ్మలమడుగు పల్లె వెలుగు జూన్ 25 జమ్మలమడుగు పట్టణంలోని ప్రొద్దుటూరు రోడ్డులో గల కెనరా బ్యాంక్ కి నిత్యం ఖాతాదారులు మరియు ప్రజలతో కిక్కిరిసి ఉంటుంది. గతంలో కెనరా బ్యాంకు మరియు సిండికేట్ బ్యాంకు మెర్జ్ కావడంతో ముద్దనూరు రోడ్డులో ఉన్న సిండికేట్ బ్యాంకును ప్రొద్దుటూరు రోడ్డులో ఉన్న కెనరా బ్యాంకులో విలీనం చేశారు. దీంతో ప్రొద్దుటూరు రోడ్డులో ఉన్న కెనరా బ్యాంకులో 2 బ్యాంకులకు సంబంధించిన ఖాతాదారులు, ప్రజలు వస్తున్నారు. అసలే కెనరా బ్యాంకు బిల్డింగు చాలా చిన్నది కావడంతో డబ్బులు - కట్టేందుకు ప్రజలు నిలబడే క్యూలైన్ సైతం రోడ్డు మీదికి ఉంటుంది. అంతేకాకుండా ఆయా కౌంటర్ల వద్ద నగదు కట్టేందుకు మరియు విత్ డ్రా చేసేందుకు, బంగారు రుణాలు పెట్టేందుకు, డ్వాక్రా మహిళలు రుణాలు పొందేందుకు ఆయా ధ్రువ పత్రాలు సమర్పించేందుకు వందలాది సంఖ్యలో కెనరా బ్యాంకుకు వస్తుంటారు. దీంతో గతంలో చాలా సార్లు కెనరా బ్యాంకులో బంగారము మరియు నగదు అపహరణ జరిగింది. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు బంగారం మరియు నగదు రికవరీ చేసి బాధిత ప్రజలకు అంద జేశారు. ఈ మేరకు బుధవారం జమ్మల మడుగు కెనరా బ్యాంక్ నందు కొంత మంది రైతుల వద్ద సెల్ ఫోన్లు మరియు నగదు దొంగలించారు. ఎర్రగుడి రైతు మాబుసా అనే వ్యక్తి కి చెందిన 2000 నగదు దొంగలించారు. అలాగే మైలవరం మండలం నార్జామ్ పల్లి గ్రామానికి చెందిన రామ సుబ్బారెడ్డి అనే రైతు సెల్ ఫోను దొంగిలించారు. ఈ విషయంపై బ్యాంకు మేనేజర్కు ఫిర్యాదు చేయగా వారు ఏమాత్రం పట్టించుకోవడంలేదని బాధితులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఇరుకుగా ఉన్న కెనరా బ్యాంక్ ని విశాలంగా ఉండే భవనంకు మార్చి ఖాతా దారులకు మెరుగైన సేవలు అందించాలని ఖాతాదారులు ప్రజలు కోరుతున్నారు.



# సర్వే చిక్కులు....!!!



## తల్లికి వందనానికి తంటాలు సాంకేతిక సమస్యలతో సతమతం సచివాలయాలకు క్యూ కడుతున్న బాధితులు

కడప ఇంచార్జ్ పల్లె వెలుగు జూన్ 25

కడప జిల్లా వ్యాప్తంగా వేలాది మంది అర్హులై ఉండి కూడా తల్లికి వందనం అందలేదు. వారంతా సచివాలయాల్లో మరోసారి అవసరమైన ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకుంటున్నారు. సిబ్బంది వారి వివరాలను సరిచేసి పైకి పంపుతుండడంతో తిరిగి అర్హుల జాబితాలో చేరుతున్నారు. వారం రోజులుగా ఈ తంతు జరుగుతోంది. అయితే సర్వర్ తరచూ మొరాయిస్తుండడంతో సిబ్బంది అవస్థలు పడుతున్నారు. ఇటుదరఖాస్తుదారులు కూడా గంటలకొద్దీ నిరీక్షించాల్సి వస్తోంది. తల్లికి వందనం పథకం కింద ఇంటిలో ఎంత మంది పిల్లలు చదువుకుంటే.. అందరికి వారి తల్లుల ఖాతాల్లో రూ.13 వేలు చొప్పున ఈ నెల 12న ప్రభుత్వం జమ చేసింది. అయితే వివిధ కారణాల వల్ల కొందరు అనర్హుల జాబితాలో వున్నారు. ఇలాంటి వారంతా తమకు సొమ్ములు ఎందుకు రాలేదో చెప్పాలని సమీప సచివాలయాల వద్దకు వెళ్లి సంబంధిత అధికారులను ప్రశ్నిస్తున్నారు.

# ప్రధాన ప్రాంతాల్లో కూడళ్ళ ఏర్పాటుకు చర్యలు





**నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు**

**త్వరలో విశ్వేశ్వరయ్య కూడలి కుదింపు**


పల్లె వెలుగు కర్నూలు బ్యూరో నగరంలో ట్రాఫిక్ రద్దీ నియంత్రణకు ప్రధాన ప్రాంతాల్లో కూడళ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు నగరపాలక కమిషనర్ యస్.రవీంద్రబాబు తెలిపారు. బుధవారం ఆయన మున్సిపల్, ఆర్ %ంబి శాఖల అధికారులతో కలిసి వివిధ ప్రాంతాల్లో కూడళ్ల ఏర్పాటుకు ప్రదేశాలను పరిశీలించారు. ఆనంద్ థియేటర్ వద్ద కిసాన్ ఘాట్ - బంగారు పేట వెళ్ళే రహదారిలో, కొత్త బస్టాండ్ సుందరయ్య కూడలి, వై.జంక్షన్ ప్రాంతాల్లో కూడళ్ళ ఏర్పాటుకు, గాయత్రీ ఎస్టేట్ విశ్వేశ్వరయ్య సర్కిల్ నందు కూడలి కుదింపునకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, ఆర్ %ంబి యస్ఈ మహేశ్వర్ రెడ్డి, డిఈఈ సాయిరాం, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, డిఈఈ గంగాధర్, గిరిరాజ్, మనోహర్ రెడ్డి, ట్రైనీ ఏఈ ఖాసిం వలి, తదితరులు పాల్గొన్నారు.

# బాలిక అదృశ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు..



పల్లె వెలుగు దినపత్రిక గడివేముల నంద్యాల జిల్లా గడివేముల మండలం గని గ్రామము చెందిన ఫిర్యాది ఆయిన గువ్వల శ్రీదేవి గ్రామములో అంగన్వాడీ స్కూల్ లో ఆయా గా పనిచేస్తుందని, ఆమెకు ఒక కుమారుడు మరియు ఒక కూతురు దేవనూర్ రజిత,19 సం.లు సంతానం అని, పిర్యాది శ్రీదేవి భర్త నాగ రంగస్వామి 10 సం.లు కిందట పాము కాటు కు గురై ప్రమాదవశాత్తు చనిపోయినాడని, రజిత ఇంటర్ వరకు చదివి గ్రామములో టైలరింగ్ నేర్చుకుంటూ వుండేదని, రజిత తల్లి శ్రీదేవి నిన్నటి దినం అనగా 24.06.2025 వ తేదీన ఉదయం 09.00 గంటలకు అంగన్వాడీ స్కూల్ కు డ్యూటి కి వెళ్లినప్పుడు రజిత ఇంట్లో వున్నదని తిరిగి సాయంత్రం 04,30 గంటలకు శ్రీదేవి ఇంటికి వచ్చేసరికి ఫిర్యాది కూతురు రజిత ఇంట్లో లేదని గ్రామములో, బంధువుల ఇళ్ళ వద్ద వెతికిన ఆచూకీ లభించనందున దేవనూర్ రజిత యొక్క ఆచూకీ కనిపెట్టవలిసిందిగా తల్లి ఆయిన ఫిర్యాది శ్రీదేవి బుధవారం స్థానిక గడివేముల పోలీస్ స్టేషన్ నందు ఇచ్చిన పిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని గడివేముల ఎస్సై సి సి నాగార్జున రెడ్డి తెల్పడమైనది.

# భారతదేశానికి చీకటిరోజులు చూపించిన ఇందిరాగాంధీ.





**భారతీయులను,భారతీయులుగా**

**బిజెపి గుర్తిస్తుంది.**

**ప్రజాస్వామ్యం..హత్యగావించిన దినం.**

**దేశభక్తుల కుటుంబాలను**

**సన్మానించడం మహా భాగ్యం.**

నంద్యాల ప్రతినిధి. జూన్ 24 . (పల్లె వెలుగు): భారతదేశంలో ఎమర్జెన్సీ ప్రకటించడంతో ప్రజలకు చీకటిరోజులను అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ చూపించిందనీ బిజెపి సీనియర్ నాయకులు నరసింగరావు,నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు పేర్కొన్నారు.నంద్యాల జయంత్ హోటల్ లో సమావేశం నిర్వహించారు. దేశవ్యాప్తంగా ఈ రోజును ప్రజాస్వామ్యం.. హత్యగావించినదినంగా బీజేపీ ప్రభుత్వంనమకరణం చేసిందని అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ 1975 జూన్ 25 న ఎమర్జెన్సీ ప్రకటించి 20 నెలల పాటు భారతదేశానికి చీకటిరోజులు చూపించిందనీ అన్నారు.ఇండియా అంటే ఇందిరా,ఇందిరా అంటే ఇండియా తప్ప మరో మాట మాట్లాడిన ప్రతిపక్ష రాజకీయ పార్టీలు,స్వతంత్ర భావజాలం కల్గిన నాయకులు,పత్రికా స్వేచ్ఛను హరించివేస్తూ,వ్యక్తిగత స్వేచ్ఛ,స్వతంత్రం లేకుండా కఠినమైన నిర్ణయాలు తీసుకొని ప్రశ్నించే వారిని ,కనిపించిన వారిని కనిపించినట్టే జైళ్లలో వేశారన్నారు.నిరంకుశన పాలన సాగించిన దినాన్ని బీజేపీ ప్రభుత్వ ప్రజాస్వామ్యం,హత్యగావించిన దినంగా ప్రకటించిందని అన్నారు.ప్రజాస్వామ్యదేశం భారతదేశం అన్నారు.చీకటి పాలన సాగించిన ఇందిరాగాంధీ నీ మరుసటి ఎన్నికల్లో ఘోర పరాభవం ప్రజలు చూపించారని అన్నారు.సమరయోధులు,దేశభక్తుల త్యాగాలు,ఎందరో మహనీయులు పోరాటాలు చేసి స్వతంత్రం కోసం ఆంగ్లేయులను తరిమి కొట్టి స్వతంత్రం తీసుకొచ్చారని అన్నారు.స్వాతంత్రం కోసం పోరాడిన దేశభక్తులు ను గౌరవించుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ప్రజాస్వామ్యంలో ప్రశాంతవాతావరణంలో జీవిస్తున్నామంటే వారి త్యాగాలే అన్నారు.స్వాతంత్రం రాకముందు ఆంగ్లేయులు చేసిన పాలన మాదిరి స్వతంత్రం వచ్చిన తర్వాత ఇందిరా గాంధీ ఆంగ్లేయుల పాలన కొనసాగించిందని అన్నారు.దేశభక్తి అంటే భారతీయ జనతా పార్టీ నాయకులు గుర్తుకు వస్తారన్నారు.దేశ వ్యాప్తంగా భారతీయులను,భారతీయులుగా బిజెపి పార్టీ గుర్తిస్తుంది అన్నారు.రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు జిల్లాలో ఎమర్జెన్సీ సమయంలో అరెస్ట్ చేయబడ్డ దేశభక్తులు ను గుర్తించి వారి త్యాగాన్ని కీర్తిస్తూ వారి కుటుంబసభ్యులను పండుగ వాతవరణంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మేడా మురళీధర్,పెద్ద సంఖ్యలో కార్యకర్తలు హాజరయ్యారు.ఖ





# తమ్మడపల్లెలో చోరీ..

## రూ.16 వేలు నగదు మాయం..

మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం తమడపల్లె గ్రామంలోని కాసుల పెద్ద వెంకటరమణ ఇంట్లో చోరీ జరిగింది. బుధవారం ఆయన బుక్కాపురం గ్రామంలోని బ్యాంక్లో ఉపాధి వేతనానికి సంబంధించిన నగదు ఖాతాలో పడిందో లేదో చూసుకోవడానికి వెళ్లారు. ఇంట్లో ఎవరూలేని సమయంలో గుర్తుతెలియని దొంగలు రూ. 16 వేల నగదును అపహరించుకొని వెళ్లినట్లుగా తెలుస్తోంది. సమాచారం అందుకున్న మహానంది పోలీసులు చోరీ జరిగిన ఇంటిని పరిశీలించి వివరాలు సేకరిస్తున్నారు.

# ఇంకెన్నాళ్లు గ్రామపంచాయతీ ఇన్చార్జి ఈవో.:

**అభివృద్ధికి నోచుకోని గ్రామపంచాయతీ.**

**గ్రామపంచాయతీ ప్రజల అవస్థలు.**

**ఎప్పుడొస్తాడో, ఎప్పుడు వెళ్తాడు తెలియని ఈవో పరిస్థితి.**



శిరివెళ్ల : పల్లె వెలుగు-మండల పరిధిలోని కామినేని పల్లె గ్రామపంచాయతీ ఈవోగా ఇంకెన్నాళ్లు కొనసాగాలి లేక ఇన్చార్జి పాలన కొనసాగిస్తారని గ్రామపంచాయతీ సర్పంచ్ మేరువ చిన్న నరసింహారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ ఈవోగా కనీసం ఆరు నెలలు కావస్తున్న ఇన్చార్జి పాలన సాగించడం చాలా బాధకరంగా ఉందని ఆయన అన్నారు. ఇంతవరకు ఇన్చార్జి పాలనకే కూటమి ప్రభుత్వం రెగ్యులర్ ఈవో నియామకంలో తడబాటులో గాడి తప్పడంతో ఎక్కడి సమ స్యలు అక్కడే నిలిచిపోయా యని విమర్శలు వినిపిస్తున్నాయి. కామినేని పల్లె సర్పంచ్ నరసింహారెడ్డి మాటల్లో వినిపిస్తున్నాయి. మండల పరిధిలోని కామినేని పల్లె గ్రామంలో పంచాయితీ లో మొత్తం 1200 ఓటర్లు ఉండగా సచివాలయ ఈవోను నియ మించకపోవడంతో అవస్థలు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నిసార్లు అధికారుల చుట్టూ తిరిగిన ఉపయోగం లేక నిమ్మకు నీరెత్తినట్లు అని సామెతలు తెలియజేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాభివృద్ధికి దోహదపడేందుకు పర్మినెంట్ ఈవోను నియమించాలని గ్రామ సర్పంచ్ మేరువ నరసింహా రెడ్డి అన్నారు.

# అస్తవ్యస్తంగా రహదారులు.





**నరకయాతనగా మారిన ప్రయాణం.**

రుద్రవరం. పల్లె వెలుగు : పల్లెలు పట్టణాలకు పట్టుకొమ్మలు అంటారు అలాంటి పల్లెల అభివృద్ధిని ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఎన్నికల ముందు అధికారంలోకి రాగానే రహదారులను అభివృద్ధి చేస్తామని దెబ్బతిన్న రోడ్లను మరమ్మతులు చేస్తామని గొప్పలు చెప్పిన ప్రభుత్వం ఏడాది గడిచిన మారుమూల గ్రామాల రోడ్ల మరమ్మత్తులు చేపట్టడం లేదు. ప్రధాన రోడ్డుతో పాటు పల్లెలకు అనుసంధానంగా ఉన్న పంచాయతీరాజ్ రహదారులు పూర్తిగా దెబ్బ తిన్నాయి. అడుగడుగున గుంతలు ముళ్ళకంపలతో నడవడానికి కూడా వీలులేనంతగా దెబ్బతిన్నాయి. వాహనదారులు పాదచారులు ఈ రోడ్లపై ప్రయాణించాలంటే నరకయాతన అనుభవిస్తున్నారు. వర్షాకాలం ప్రారంభం కావడంతో వర్షపు నీరు గుంతల్లో చేరి రోడ్ల పరిస్థితి మరి దారుణంగా మారింది. రుద్రవరం మండలం 21 గ్రామ పంచాయతీలు 22 మజారా గ్రామాలు ఉన్నాయి. వీటిల్లో పలు గ్రామాలలో అనుసంధానంగా ఉన్న రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. దారులన్నీ గుంతలమయం అయ్యాయి. రోడ్డుకిరువైపులా ముళ్ళ చెట్లు ఏపుగా పెరిగి మూసుకొని పోయాయి. వర్షం వచ్చిన సమయంలో గుంతల నిండా నీరు నిల్వ చేరడంతో వాహనదారులు గుంతలు ఎంత లోతు ఉన్నాయో తెలియక ప్రయాణం సమయంలో ప్రమాదాల బారిన పడుతున్నారు. రోడ్డుకు ఇరువైపులా ముళ్ళ చెట్లు వాహనదారులకు గుచ్చుకుంటూ ఉండటంతో రక్త గాయాలు అవుతున్నాయి. ప్రజలు ఇంత ఇబ్బంది పడుతున్న అధికారులు రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టడం లేదు. మండలం పరిధిలోని అప్పనపల్లె చిన్నకంబలూరు గ్రామాల మధ్య ఉన్న రోడ్డు ముళ్ళ కంప, గుంతలతో ఉన్నరోడ్డు మరమ్మతులకు మూసుకోకపోవడంతో ఏళ్ల తరబడి ఆ గ్రామాల ప్రజలు ఆ రోడ్డుపైనే ప్రయాణం చేస్తూ ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. అప్పనపల్లి నుంచి చిన్న కంబలూరుకు ఎన్నికల సమయంలో, నిత్యావసర సరుకులు తెచ్చుకోవడానికి వెళ్లాల్సి ఉంటుంది. ఈ సమయంలో ప్రజలు రోడ్లపై ప్రయాణం చేస్తున్న సమయంలో నరకయాతన అనుభవిస్తున్నారు. అలాగే శ్రీరంగాపురం నుంచి ఢీ.కొట్టాల మీదుగా పెద్దకంబలూరు వరకు మూడు గ్రామాల అనుసంధానంగా ఉన్న రహదారి పరిస్థితి కూడా ఇదేవిధంగా మారింది. మట్టి రోడ్డు కావడంతో రాకపోకులకు చాలా ఇబ్బందికరంగా మారింది. చిన్నపాటి వర్షం కురిసిన బురద మయంగా మారుతుంది. దీంతో ఆ గ్రామాల ప్రజలు మండల కేంద్రం రుద్రవరం రావడానికి ఎన్నో ఇబ్బందులు పడాల్సి వస్తుంది. అలాగే బి. నాగిరెడ్డిపల్లి నుంచి పేరూరు గ్రామాల మధ్య అనుసంధానంగా ఉన్న రోడ్డు దాదాపు 4 కిలోమీటర్లు పొడవున ఉంటుంది. ఈ రోడ్డు నిర్మించి దాదాపు 30 సంవత్సరాలు అవుతుంది. ఎన్నో సంవత్సరాల క్రితం వేసిన రోడ్డు కావడంతో భారీ వర్షాల కారణంగా రోడ్డు అంత పూర్తిగా దెబ్బతిని గుంతలమయం కావడంతో వర్షపు నీరు అందులో నిలిచి ప్రయాణం భారంగా మారింది. అలాగే తిప్పారెడ్డిపల్లె నుంచి నక్కల దిన్నే వరకు ఉన్న రహదారి పరిస్థితి కూడా ఇలాగే మారింది. రైతులు పొలాల దగ్గరకు వెళ్లి వ్యవసాయ పనులు చేసుకోవడానికి ఎన్నో ఇబ్బందులు పడాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే హరి నగరం నుంచి బాలస్వామి తండా వరకు రహదారులు కూడా రోడ్డు దెబ్బతిని గుంతలతో ఇరువైపులా ముళ్ళపదలతో ప్రయాణం ఇబ్బందికరంగా మారింది. ఈ రోడ్లను బాగు చేయాల్సిన అధికారులు ఎలాంటి రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టడం లేదు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి రోడ్లు మరమ్మతులు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## వ్యవసాయ పనులు చేసుకోలేకపోతున్నాం.



రోడ్డు సరిగా లేకపోవడంతో అటువైపు ఉన్న పొలాలలో వ్యవసాయ పనులు చేసుకోవడానికి ఇబ్బందికరంగా మారింది. పొలాల దగ్గరకు ఎరువులు తీసుకొని వెళ్లడానికి పండించిన పంటలు ఇంటికి చేర్చుకోవడానికి పదరాని పాట్లు పడుతున్నాం. రోడ్డు మరమ్మతులు చేపట్టి ప్రజల కష్టాలను తీర్చాలి.

రైతు వెంకట కృష్ణ
బి నాగిరెడ్డిపల్లి గ్రామం.

## రోడ్డు కష్టాలు తీరేది ఎప్పుడో.



బి నాగిరెడ్డిపల్లి నుంచి పేరూరు వరకు ఉన్న రోడ్డు దెబ్బతిని పూర్తిగా దారుణంగా ఉంది. అధికారులు మరమ్మతులు చేపట్టడం లేదు. ఈ దారిలో రాకపోకలు సాగించలేక ఇబ్బంది పడుతున్నాం. ఏండ్ల తరబడి ఈ కష్టాలు అనుభవిస్తున్నాం. అధికారుల స్పందించి వెంటనే రోడ్డు మరమ్మతులు చేపట్టాలి.

ప్రసాద్
బి నాగిరెడ్డిపల్లె.

# సైబర్ ఉచ్చు...!!!

**కడప ఇంచార్జ్ పల్లె వెలుగు జూన్ 25** ఈజీ మనీ కోసం అలవాటుపడ్డ కొంతమంది యువత పెడ(త్రోవ పడుతున్నారు. తమకున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని తప్పు దోవ పట్టిస్తున్నారు. కష్టపడకుండా కోట్లు సంపాదించాలన్న వారి ఆత్యాశ నేరాలకు పురిగొల్పుతోంది. అందుకు వారు ప్రజల్లోని అత్యాశ, తెలియనితనాన్ని ఆసరాగా తీసుకుని నేరాలకు పాల్పడుతూ అమాయకులను దోచుకుంటున్నారు. రకరకాల మాయమాటలు చెప్పి వారి ద్వారా.. వారి బ్యాంకు ఖాతాల్లోని సొమ్ములను కాజేస్తున్నారు. ఇలాంటి మోసాలు ఇటీవల కాలంలో బాగా పెరిగాయి. పోలీసు స్టేషన్లలో కొందరు ఫిర్యాదు చేస్తుంటే.. ఎక్కువమంది బయటకు చెబితే తమ పరువు పోతుందని గుట్టుగా ఉంటున్నారు. జరుగుతున్న మోసాలనుప త్రికలు, టీవీల ద్వారా నిత్యం చూస్తున్నా, పోలీసులు అధికారులు అవగాహన కల్పిస్తున్నా.. చాలా మందిప్రజల్లో లో మార్పురావడం లేదు. ఫలితంగా సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకుని విలవిల్లాడు తున్నారు. సోషల్ మీడియాలో మనం పెడుతున్న పోస్ట్ ల ఆధారంగా వారు మన మానసిక పరిస్థితిని అంచనా వేస్తున్నారు. మన బ్యాంకు ఖాతాల్లోని నగదును పసిగట్టి నమ్మించి మోసం చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి ఫోన్ చేస్తున్నామంటూ అమాయకులకు, మహిళలకు ఫోన్లు చేసి వారి ద్వారా ఓటీపీని రాబట్టుకుంటున్నారు. అనంతరం టెక్నాలజీని వినియోగించి ఖాతాలోని సొమ్మును దోచుకుంటున్నారు. మీ

ఖాతా సమయం పూర్తయ్యిందని, ఓటీపీ చెబితే కేవైసీ చేసి బతికిస్తామంటూ కాజేస్తున్నారు. సైబర్ నేరాల్లో ఎక్కువ బ్యాంకు ఖాతాకు సంబంధించినవే ఉన్నాయి. ఉమ్మడి జిల్లాలో ఇటీవల చాలా మంది నుంచి పెద్ద మొత్తంలో డబ్బు లాగేశారు. మొబైల్ ఫోన్లకు రకరకాల లింక్లను ఫేస్బుక్, వాట్సప్, ఇన్స్టాగ్రామ్ వంటి వాటికి పంపించి. అవతలి వారు వాటిని క్లిక్ చేయగానే మన ఖాతాలోని నగదు అవతలి వారి ఖాతాకు మళ్లిపోతోంది. విదేశాల్లో ఉద్యోగాలు ఉన్నాయని, అవతలి వారు తెలియని నెంబర్ల నుంచి ఫోన్ చేస్తున్నారు. అది నమ్మిన కొందరు వారికి వివరాలు చెప్పడంతో పరువు పో దంతోపాటు వారు అడిగినట్లు కొంత నగదు పంపిస్తున్నారు. తర్వాత నుంచి ఆ నెంబర్ పని చేయకపోవడంతో మోసపోయామని వారికి అర్థవుతోంది. సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని తెలియని నెంబర్ల ఉండి ఫోన్ కాల్ వస్తే లిఫ్ట్ చేయకూడదని, తెలియక లిఫ్ట్ చేసినా వారికి ఎటువంటి వివరాలను తెలియపరచరాదని,మొబైల్ ఫోన్లకు వచ్చే ఎటువంటి తెలియని లింక్లను ఓపెన్ చేయకూడదని, పోలీస్ అధికారులు తెలియచేస్తున్నారు. ముఖ్యంగా కొందరు ఫోన్లను పిల్లలకు ఇస్తూ ఉంటారు. వారు తెలియక లింక్లను క్లిక్ చేయడంతో ఉన్న నగదు మాయమవుతుంది. పిల్లలు ఆన్లైన్లో గేముల కోసం తెలియని నెంబర్లకు డబ్బు పంపుతూ ఉంటారు. అవి నకిలీ అకౌంట్లని తెలియక మోసపోతూ ఉంటారు. ముందుగా మన అకౌంట్ కు కొంత మొత్తం పంపిస్తారు. అనంతరం ఫోన్చేసి పొరపాటున మీ అకౌంట్ కు డబ్బులు వచ్చాయని, ఆ డబ్బులను తిరిగి అదే నంబరు జమచేయాలని కోరతారు. అలా ఫోన్ వస్తే వెంటనే వారికి పోలీస్ స్టేషన్ కు వచ్చితమసొమ్మును తీసుకోమని చెప్పాలని తెలిపారు. ఉద్యోగాల పేరుతో ఎవరైనా ఫోన్ చేసినా, బ్యాంకు నుంచి ఫోన్ చేస్తున్నామని చెప్పినా అసలు నమ్మరాదు. బ్యాంకు వారు ఎవరూ కస్టమర్లకు ఫోన్ చేసి ఎటువంటి వివరాలను అడగరనేది జగమెరిగిన సత్యం. వివరాలు చెప్పకూడదు ఇటవల సైబర్ మోసగాళ్లు బాగా పెరిగారు. వారు చేసే మోసాలకు చాలా మంది అమాయకులు కూరుకుపోతున్నారు.

అపరిచితులు, ఆగంతకులు కొత్త నంబర్ల నుంచి ఫోన్ చేస్తే స్పందించకూడదు. బ్యాంకు ఖాతా వివరాలు అసలు చెప్పకూడదు. ఫోన్లకు వచ్చే లింక్లను ఎట్టి పరిస్థితుల్లో క్లిక్ చేయకూడదు. నేరాలు ఎక్కువగా జరగడం వల్లవారు ఎవరనేది కనిపెట్టడం కష్టతరంగా మారుతుంది. ఇతర రాష్ట్రాల వ్యక్తులే ఇటువంటి నేరాలకు పాల్పడుతున్నారు. అపరిచితులు ఫోన్ చేస్తే వెంటనే దగ్గరలో ఉన్న పోలీసులకు లేదా సైబర్ క్రైం టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు తెలియజేయాలని పోలీసులు సూచిస్తున్నారు.



## వీధి వీధినా కోటపాడు గ్రామం వెలుగులు :

### కోటపాడు లో 14 ఎల్ ఈ డి లైట్లు ఏర్పాటు:



**శిరివెళ్ళ :** పల్లె వెలుగు– మండల పరిధిలోని కోటపాడు గ్రామపంచాయతీలో వీధి వీధినా వెలుగులు విరజిమ్ముతున్నట్లు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు గ్రామపంచాయతీ సర్పంచ్ డి హుస్సేన్ బి గుర్రప్ప వైసీపీ సీనియర్ నేత వంకదార పెద్ద సుబ్బ సత్యనారాయణ ఆధ్వర్యంలో బుధవారం ప్రధాన కూడళ్లలోని విద్యుత్ స్తంభాలకు సుమారు 14 కు పైగా ఎల్ఈడి విద్యుత్ బల్బులు మరమ్మతులకు గురికాగా వాటి స్థానంలో నూతన బల్బులు ఏర్పాటు చేసి ప్రతి వీధిలో ఎల్ఈడి వెలుగులు విరజి మేళ చర్యలు తీసుకున్నారని గ్రామ ప్రజలు పేర్కొన్నారు. యువకులు ఉత్సాహవంతులు అయినటువంటి గ్రామపంచాయతీ సర్పంచ్ డి హుస్సేన్ బి గుర్రప్ప. వంకదార సుబ్బా సత్యనారాయణ గ్రామ అభివృద్ధి గ్రామ ప్రజల శ్రేయస్సు మౌలిక వసతుల కల్పన ధ్యేయంగా కృషి చేస్తున్నారని గ్రామస్తులు కొనియాడారు. సర్పంచ్ కు మరియు కు హృదయపూర్వక శు భాకాంక్షలు తెలియజేశారు. గ్రామంలోని ప్రతి వీధిలో చివరి గడప వరకు గ్రామపంచాయతీ పరిధిలోని వీధిలైట్ల ద్వారా వెలుగులు విరజిమ్మేలా ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకుంటూ గ్రామ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సర్పంచ్ డి హుస్సేన్ బి గుర్రప్ప

మరియు. గ్రామ పంచాయతీ సెక్రెటరీ మనోహర్. మరియు వంకదార పెద్ద సుబ్బ సత్యనారాయణ కృషి చేస్తున్నారని తెలియజేశారు.

## కోడికి నాలుగు కాళ్లు..!



**హొళగుంద. పల్లె వెలుగు జూన్ 25** సాధారణంగా కోడికి రెండు కాళ్లు మాత్రమే ఉంటాయి.కానీ హొళగుంద మండలం ఇంగళదాహల్ గ్రామంలో నాలుగు కాళ్లతో కోడి ఉండటం గమనార్ధంగా మారింది. గ్రామానికి చెందిన కోళ్ల ఫారంలో నాలుగు కాళ్లతో కోడి దర్శనం ఇస్తుంది. సాధారణంగా కోళ్ల ఫారంలో కోళ్లు అన్నీ ఉన్నాయి ఇందులో ఒక కోడికి మాత్రం తోక వద్ద వింతగా మరొక రెండు కాళ్లు కనిపిస్తున్నాయి. కోడిని చూసేందుకు గ్రామస్తులంతా తరలివచ్చారు.

## ప్రపంచంపై అమెరికా ఆధిపత్య ధోరణి వ్యతిరేకించండి.

**ప్రపంచంలో 104 యుద్ధాలు అమెరికా ప్రేరేపించినవే.**
**ఉద్ధరించే వ్యాఖ్యలు చేస్తూ, ఆయిల్, గ్యాస్, గనులు దోపిడి చేస్తున్న అమెరికా.**
**అమెరికా మిలిటరీ ఆయుధా వ్యాపార లాభాల కోసం యుద్ధాలు ప్రేరేపిస్తుంది.**
**ప్రపంచంలోని అరుదైన ఖనిజ సంపదల కోసం అమెరికా ప్రపంచ పోలీసుగా అవతారం ఎత్తింది.**
**అంతర్జాతీయ న్యాయ చట్టాలను వెల్లంకిస్తున్న అమెరికా, ఇజ్రాయిల్లను ఐక్యరాజ్యసమితి అడ్డుకోవాలి.**
**వామపక్ష పార్టీల నాయకులు వెల్లడి.**




**కడప ఇన్చార్జ్ పల్లె వెలుగు జూన్ 25** కడప డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సర్కిల్ నందు, భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సిపిఎం,. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ),. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్-లైనిస్ట్ )లిబరేషన్,. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు-లిననిస్ట్)న్యూ డెమోక్రసీ,. ఆర్.సి.పి., ఆర్.ఎం.పి.ఐ., ఫార్వర్డ్ బ్లాక్ సంయుక్తంగా "ప్రపంచ శాంతి"ని కాంక్షిస్తూ, అమెరికా,ఇజ్రాయిల్ సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకిస్తూ "నిరసన" కార్యక్రమాన్ని సంయుక్తంగా నిర్వహించారు.

సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ... అమెరికా ప్రపంచంపై ఆధిపత్య ధోరణి ప్రదర్శిస్తోందని, ప్రపంచంలో ఇప్పటివరకు జరిగిన 104 యుద్ధాలు అమెరికా ఆర్మీ మారునాయుదాల వ్యాపార లాభాల కోసం ఉద్దేశపూర్వకంగా ప్రేరేపించినవేనని వారు విమర్శించారు. ఒకవైపు ప్రపంచాన్ని ఉద్ధరించే వ్యాఖ్యలు చెప్పుతూ, మరోవైపు ప్రపంచంలో అనేక దేశాలలోని అత్యంత అరుదైన, విలువైన, నిక్షేపాలను, గనులను, ఆయిల్ ను, గ్యాస్ ను, దోపిడీ చేస్తోందన్నారు. నేడు ప్రపంచంలో జరుగుతున్న పాలస్తీనాపై ఇజ్రాయిల్ ఏకపక్ష యుద్ధం, ఇరాన్ పై ఇజ్రాయిల్,అమెరికా చేస్తున్న దాడులు, రష్యాపై ఉక్రెను ఉసిగొలుపుతున్న యుద్ధం, చైనాపై తైవాన్ ను రెచ్చగొడుతున్న ఉద్రిక్తతలు, ఉత్తర కొరియా దక్షిణ కొరియాల మధ్య ప్రేరేపిస్తున్న యుద్ధమేఘాలు అమెరికా ప్రేరేపితాలేనని వారు గుర్తు చేశారు. అమెరికా స్వార్థపూరిత ఆయుధ వ్యాపార సైనిక కుట్రలను ప్రపంచం ముందు బహిర్గతం చేస్తున్న కమ్యూనిస్టు దేశాలను, అమెరికా తన మిత్ర దేశాలతో కలిసి అష్టదిగ్బంధం చేయటానికి ప్రయత్నిస్తోందని, ప్రజా అనుకూల ప్రభుత్వాలైన కమ్యూనిస్టు దేశాలు పోరాడుతున్నాయని వారు గుర్తు చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బాదుల్లా మాట్లాడుతూ... అమెరికా దుర్మార్గాలకు, ఇజ్రాయిల్ దురాక్రమణలకు హద్దు పద్దు లేకుండా పోయిందని, వారిని ప్రశ్నించే దేశాలపై ఉగ్రవాదం ప్రేరేపిస్తున్నాయని తప్పుడు నిందలు వేసి, వారి వద్ద అనువాయుధాలు తయారీ చేస్తున్నారని నెపం మోపి ఆ దేశాల ప్రజలను చంపుతున్నారని, భౌగోళికంగా అక్కడ అభివృద్ధిని నాశనం చేస్తున్నారని వీరిపై ప్రపంచవ్యాప్తంగా ప్రజా నిరసనలు వస్తున్నాయని గుర్తు చేశారు. సిపిఐ (ఎం.ఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి బి.ఓబయ్య మాట్లాడుతూ... అమెరికా దుశ్చర్యలను అమెరికా ప్రజలు అమెరికా సైన్యం హర్షించడం లేదని అయినా అమెరికా పాలకుల వైఖరిలో మార్పు రావడం లేదన్నారు. అంతర్జాతీయ న్యాయ చట్టాలను ఉల్లంఘించి అమెరికా అంతర్జాతీయ పోలీసుగా తన్ను తాను ప్రకటించుకొని దుర్మార్గాలకు పాల్పడుతోందని ప్రశ్నించారు. ఆర్. ఎస్.పి. జిల్లా కార్యదర్శి కె.సుబ్బరాయుడు మాట్లాడుతూ... నరేంద్ర మోడీ దేశ అలీన విదేశాంగ విధానాన్ని విస్మరించి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ జపం చేస్తున్నారని మన దేశ దీర్ఘకాలిక మిత్రుడైన రష్యాపై ఉక్రెయిన్ ను అమెరికా రెచ్చగొట్టి యుద్ధం చేపిస్తూ ఉంటే అమెరికా శకుని నీతిని ప్రశ్నించకుండా దాటవేస్తోందన్నారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి డబ్ల్యూ.రాము, ఆర్.ఎం.పి.ఐ. జిల్లా కార్యదర్శి జి.రమణయ్య మాట్లాడుతూ... పాలస్తీనా ఇరాన్లపై అమెరికా ఇజ్రాయిల్ దాడులు మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరూ ఖండించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం, సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ, సిపిఐ (ఎం.ఎల్) లిబరేషన్, ఆర్.ఎస్.పి., ఆర్.ఎం.పి.ఐ., ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు ఏ.రామ్మోహన్, బి.మనోహర్ ఎ.అన్వేష్, కే.శ్రీనివాసులు రెడ్డి, బి.దస్తగిరి రెడ్డి, సావన్ సుధాకర్ , గోపి, నరసింహ, నాగరాజు, కమ్యూనిస్టు అభిమానులు డాక్టర్ గోపాల్, శివారెడ్డి, వామపక్ష ప్రజాసంఘాల కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## గురు రాఘవేంద్ర ఎత్తిపోతల పథకానికి సంబంధించిన పనులు ప్రారంభానికి టెండర్ ను పిలవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

### గడ్డం నారాయణరెడ్డి వైఎస్ఆర్సిపి రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి,,,,,



**నందవరం పల్లె వెలుగు జూన్ 25** నందవరం ఎమ్మిగనూరు మండలం సంబంధించిన గురు రాఘవేంద్ర ప్రాజెక్టులోని సాగునూరు పులిచింత చిలకళదోన స్కీములను రిపేరు చేసి రైతులకు అందుబాటులో తీసుకురావాలని ఈనెల 19వ తేదీ గురువారం వైఎస్ఆర్సిపి పార్టీ ఆధ్వర్యంలో నందవరం, ఎమ్మిగనూరు మండలంలోని రైతులు సర్పంచులు పెద్ద ఎత్తున పాల్గొని గురు రాఘవేంద్ర ఎత్తుపోతల కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. అయితే ఆ రోజున అధికారులు అందుబాటులో లేకపోయినా ఫోన్ లో మాట్లాడుతూ వారం రోజుల్లోపు టెండర్లకు పిలిపించి పనులు ప్రారంభిస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో రైతులు నాయకులు వినడం జరిగింది . అయితే అధికారులు స్పందించి ఈనెల 21వ తారీఖున ఎత్తిపోతల పథకానికి పనులు ప్రారంభానికై టెండర్ ప్రక్రియ మొదలుపెట్టి, 23వ తేదీ నుండి జూన్ 30 వరకు ఈ టెండర్ ప్రక్రియ కొనసాగుతుందని అధికారులు తెలిపారు. ఒకటో తారీఖున టెండర్ ఓపెన్ చేసిన తరువాత కాంట్రాక్టర్ తో అతిత్వరగా మొదటిగా స్కీమ్ లు మొదలు కావాడానికి కావాలసిన ముందుగా ట్రాన్సఫార్మార్లు మోటార్లు 15 రోజుల లోపల రిపేరి చేసి రైతులకు నీళు ఇచ్చే ప్రక్రియను మొదలు పెట్టాల్సిందిగా కోరుతున్నాము. ధర్నాలో పాల్గొన్న రైతులు నాయకులు సర్పంచులు ఎంపిటిసిలు అందరి తరుపున గురు రాఘవేంద్ర ప్రాజెక్టు అధికారులకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము. అలాగే ఆరోజు వచ్చిన రైతులు రైతులు సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు రైతులకు అందరికీ సహకరించిన ప్రతి ఒక్కరికి నమస్కారం తెలుపుకొనుచున్నాము ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు గడ్డం నారాయణరెడ్డి వైఎస్ఆర్సిపి రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి, మిట్ట సోమపురం సర్పంచ్ నరసింహులు మాచాపురం సర్పంచ్ కోటేశ్వరరావు ఇబ్రహీంపురం సర్పంచ్ ప్రకాష్ రెడ్డి ప్రచార విభాగ అధ్యక్షుడు చాంద్ బాషా ఎస్సీ సెల్ అధ్యక్షుడు శాంతిరాజు నందవరం చుక్కా మల్లేష్ కులురు శేశిరెడ్డి కైరవాడి వెంకటేష్ చక్కెరప్ప గోవిందు నాగులదిన్నె చిన్న కొత్తిలి మాజీ సర్పంచులు ప్రభాకర్ సోమన్న శివ సుధాకర్ గోవిందు నందవరం వైస్ ఎంపీపీ మరియు నందవరం మండల రైతులు ఎమ్మిగనూరు మండల రైతులు పాల్గొన్నారు.

## బేతంచర్ల మద్దిలేటి స్వామి: గూటు పల్లె చెఱువును రిజర్వాయర్ చేయాలి.

**బేతంచర్ల మద్దిలేటి స్వామి: గూటుపల్లె చెరువును పరిశీలించిన ఎపి. రైతు సంఘం.**
**బేతంచర్ల మద్దిలేటి స్వామి:౹ ఎపి రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి.సుబ్బరాయుడు.**




**బేతంచర్ల మద్దిలేటి స్వామి: బేతంచర్ల జూన్ 25 ( పల్లె వెలుగు )** బేతంచర్ల మద్దిలేటి స్వామి: నంద్యాల జిల్లా,బేతంచెర్ల మండలం గూటుపల్లె గ్రామమునకు సమీపాన ఉన్న, గూటుపల్లె చెఱువును ఎపి.రైతుసంఘం బృందం బుధవారం పరిశీలించడం జరిగింది.గూటుపల్లె చెఱువును రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి.సుబ్బరాయుడు, రైతు సంఘం మండల కార్యదర్శి పి.రామ మోహన్, గూటు పల్లె గ్రామ సర్పంచ్ శ్రీరాములు,గ్రామ రైతు గోకారి బాష రైతులతో కలిసి పరిశీలించారు.రైతులతోఎపి.రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి.సుబ్బరాయుడు,మండల కార్యదర్శి పి.రామ మోహన్ లు మాట్లాడుతూ,ఈ గూటు పల్లె చెఱు వును చాలా ఏండ్ల క్రితం,రాజుల కాలంలో నిర్మించారు.ఈ చెఱువు సుమారు 2 వందల ఎకరాల విస్తీర్ణంలో,కొండల నడుమ ఉన్నది.వర్షాలు బాగా కురిస్తే, చెఱువు లోకి నీరు చేరుతుందన్నారు. కొన్నాళ్లు చెఱువు చుట్టుప్రక్కల గ్రామాలలోని రైతుల పొలాల్లో వేసుకున్న బోరుబావులకు,భూ గర్భ జలాలు పెరిగి,పంటలు ఎండిపోకుండా పంటలు పండే అవకాశం ఉంటుంది.వానలు కురవక పోతే,ఈ గూటు పల్లె చెఱువు ఎండిపోతుంది. దీనితో భూ గర్భ జలాలు అడుగంటి బోర్లకు నీరు అందక,బోరుబావులు ఎండి పోయి,ఈ చెఱువుపై ఆధారపడి పంటలు వేసుకున్న రైతులు దిక్కు తోచని స్థితితో, పంటలసాగు కొరకు పెట్టిన పెట్టుబడులు రాక, అప్పుల పాలవుతున్నారు. ఈ గూటుపల్లె చెఱువు ఎండి పోకుండా, ఈ ప్రాంత రైతుల పొలాలలోవేసిన పంటలు కాపాడు కోవాలంటే, గూటు పల్లె చెఱువు పై భాగాన పోవుతున్న, హంద్రీ నీవా కాలువ నీటిని, ఎత్తి పోతల ద్వారా,ఈ గూటు పల్లె చెఱువును నీటితో నింపితే,ఈ ప్రాంత రైతుల పొలాల్లోని వేసిన పంటలు ఎండిపోకుండా కాపాడుకోవచ్చును. ముఖ్యంగా నంద్యాల జిల్లాలో, ఒక్క ఎకరాకు కూడా సాగు నీరు మండలం బేతంచెర్ల మండలం అని అన్నారు. అనేక సార్లు డోన్ ఎంఎల్ఎ లను, ఎపి.రైతు సంఘం కలిసిందన్నారు హంద్రీ నీవా కాలువ నీటితో, గూటు పల్లె చెఱువును నీటితో నింపి,రిజర్వాయర్ గా

మార్చాలన్నారు.ఈ ప్రాంత రైతులందరూ ఐక్యమై గూటు పల్లె చెఱువును రిజర్వాయర్ మార్చే వరకు, ప్రభుత్వం పై పోరాటాలు చేసి, సాధించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు మురళి,రామలింగం, వెంకట్రాముడు,మహేష్,నాగేశ్వర రావు,శివరాముడు,నాగ భూషణం ఆచారి,శేషయ్య,కేశాలు,లింగ మూర్తి,చాంద్ బాష,మురళీ మోహన్,రాజు,మహేష్,రామ చంద్రుడు,కుమార్,నరసింహుడు తదితర రైతులు పాల్గొన్నారు.లి

## మూడు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టండి :ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు




**హైదరాబాద్:** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు విలువరించింది 2025. సెప్టెంబర్ 30 లోపు తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని హైకోర్టు ఆదేశించింది. గ్రామపంచాయతీ ఎన్నికల్లో సకాలంలో నిర్వహించాలంటూ దాఖలైన 6 పిటిషన్లపై హైకోర్టు విచారణ చేపట్టిన విషయం తెలిసిందే ఈ పిటిషన్లపై 2025 జూన్ 23న హైకోర్టు ఇరువర్గాల వాదనలు విని తీర్పు రిజర్వ్ చేసింది

బీసీ రిజర్వేషన్ల వల్ల ఎన్నికల నిర్వహణ అవసరం ఉందని పంచాయతీ ఎన్నికలు నిర్వహించడానికి నెలరోజుల గొడవ కావాలని విచారణ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం కోరింది లోకల్ బాడీ ఎన్నికల నిర్వహణకు 60 రోజుల సమయం కావాలని రాష్ట్రాన్ని కల సంఘం హైకోర్టుకు తెలుపుతుంది ఇరువర్గాల వాదన అనంతరం బుధవారం (జూన్ 25)

జస్టిస్ టీ మాధవి దేవి తీర్పు వెల్లడించారు రాష్ట్ర ప్రభుత్వం ఈసీ అభ్యర్థనను పరిగణలోకి తీసుకొని 2025 సెప్టెంబర్ 30లోగా అంటే మూడు నెలల్లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించారు 30 రోజులుగా వార్డు విభజన చేయాలని సూచించారు తెలంగాణలో 2024 జనవరి 31 తో సర్పంచులు పదవి కాలం ముగిసిన విషయం తెలిసిందే దాదాపు 15 నెలల గడిచినప్పటికీ ప్రభుత్వం స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించకపోవడంతో కొందరు హైకోర్టును ఆశ్రయించారు హైకోర్టు తాజా ఆదేశాలతో స్థానిక సంస్థ ఎన్నికల నిర్వహణ ప్రక్రియను మొదలు కానుంది

9

పల్లె వెలుగు

గురువారం 26-6-2025

# బీజేపీ నేత తెలంగాణ రాష్ట్ర సంస్థగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారి గారు ఉమ మహేశ్వరం దేవస్థానం దర్శనం

**నాగర్ కర్నూల్ జిల్లా (పల్లె వెలుగు దినపత్రిక) :** బీజేపీ సంస్థాగత తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారి గారు ఉమ మహేశ్వరం దేవస్థానాన్ని దర్శించుకున్నారు. ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, అభివృద్ధి కోసం ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆలయ మర్యాదలతో ఆయనకు ఘన స్వాగతం లభించింది. రాష్ట్రంలో బీజేపీ బలోపేతానికి, ప్రజలకు మరింత చేరువయ్యేందుకు కృషి చేస్తామని తివారి గారు ఈ సందర్భంగా తెలిపారు. వీరితో పాటు, బీజేపీ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు వేముల నరేంద్ర రావు గారు ,జిల్లా ఇంచార్జి మదగని శ్రీనివాస్ గౌడ్ గారు,పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ గారు, మాజీ జిల్లా అధ్యక్షులు ఎల్లేనీ సుధాకర్ రావు గారు, రాష్ట్ర అధికార ప్రతినిధి కట్ట సుధాకర్ రెడ్డి గారు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంగ్య నాయక్ గారు, రాష్ట్ర కాన్సిల్ సభ్యులు మొక్తల రెనయ్యా గారు, జిల్లా ప్రధాన కార్యదర్శి గంగి శెట్టి నాగరాజు గారు, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు జానకి రాష్ట్ర మహిళ కార్యవర్గ సభ్యురాలు కమల గారు, తేజస్విని గారు,జిల్లా నాయకులు పత్య నాయక్ గారు,వరికుప్పల ఆంజనేయులు, మండల అధ్యక్షురాలు కాట్రావత్ జ్యోతి , ఉప అధ్యక్షులు తిరుపతయ్య, కాశీ గారు, నీలా భాయ్ గారు,కొంగర



రమేష్,భరత్ ,రమేష్ శంకర్ నాయక్ , మాలిక్,శ్రీను నాయక్, తది తరులు పాల్గొనడం జరిగింది.

# వికసిత్ భారత్ బీజేపీ తోనే సాధ్యం




**నారాయణఖేడ్ జూన్ /25 /పల్లె వెలుగు** దేశంలో నరేంద్రమోదీ గారి సారథ్యంలో అభివృద్ధి చెందుతుందని బీజేపీ నారాయణఖేడ్ మండల అధ్యక్షులు సిందోల్ దశరథ్ అన్నారు. మండలంలోని చాప్ట %ని%, సీతారాం తాండలలో బీజేపీ పార్టీ 11 సంవత్సరాలలో చేసిన కార్యక్రమాల సందర్భంగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.నరేంద్రమోడీ 11 సంవత్సరాల కాలంలో ఆయుస్మాన్ భారత్ ద్వారా అందరికి నాణ్యమైన వైద్యం పీఎం ఈజీపి, ముద్ర యోజన ద్వారా లోన్లు,గ్రామ సాడక్ ద్వారా గ్రామాలలో రోడ్లు, జాతీయ రహదార్లకి పెద్ద పీఠ వేశారు.స్వచ్ఛ భారత్ ద్వారా పట్టణ, గ్రామాలలో పారిశుధ్యం, ఇల్లు లేని పేదల కోసం పీఎం ఆవాస్ యోజన ద్వారా ఇండ్ల మంజూరు,అత్యంత వేగంగా ఆర్థిక వ్యవస్థ అభివృధి పరిచి 4వ స్థానంలో ఉంచారాని అన్నారు.అలాగే పీఎం శ్రీ పథకంకి చాప్ట జిల్లా పరిషత్ స్కూల్ మంజూరు అయిందని ఆ పథకం ద్వారా విద్యార్థులకు మేలు జరుగుతుందని ప్రిన్సిపాల్ నర్సింలు సార్ గారికి సన్మానించారు.పీఎం శ్రీ పథకం ద్వారా చాప్ట జిల్లా పరిషత్ పాఠశాల అభివృద్ధి చెందుతుందని అన్నారు. పీఎం కిసాన్ యోజన ద్వారా రైతులకు మేలు జరుగుతోందని అన్నారు.రాష్ట్రంలో కూడా రాబోయే రోజుల్లో బీజేపీ అధికారంలోకి వస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మేకల జ్ఞానేశ్వర్,బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ పట్నం మాణిక్ పార్టీ ప్రధాన కార్యదర్శి సచిన్, బూత్ అధ్యక్షులు రాంజీ, నావనాథ్,అనిల్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. భావదియా సిందోల్ దశరథ్ కురుమ బీజేపీ నారాయణఖేడ్ మండల అధ్యక్షులు 9618209437

# ఎమర్జెన్సీ రాజ్యాంగం ప్రజాస్వామ్యంపై కాంగ్రెస్ దాడి!



## నాగర్‌కర్నూల్ జిల్లా బీజేపీ కార్యాలయంలో జరిగిన ఎమర్జెన్సీ వ్యతిరేక దినోత్సవం

**నాగర్ కర్నూల్ జిల్లా జూన్ 25(పల్లె వెలుగు దినపత్రిక):** ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ బీజేపీ రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రశేఖర్ తివారి గారు ప్రజాస్వామ్య పరిరక్షణకు బీజేపీ తీసుకుంటున్న బాధ్యతను స్పష్టం చేశారు. “ఎమర్జెన్సీ పేరుతో ఇందిరా గాంధీ భారత రాజ్యాంగాన్ని కాలరాసింది. ప్రజల హక్కుల్ని పాతాళానికి నెట్టిన ఘాతుకానికి నేటి కాంగ్రెస్ నాయకత్వం కూడా బాధ్యత వహించాలి!” “మీడియా గొంతు నొక్కబడింది, కోర్టులు బెదిరింపులకు లోనయ్యాయి, వేలాది నిర్దోషి నాయకులు జైలుకెళ్లారు %-% ఇది రాజ్యాంగ హత్య కాదా, మరేంటి?” “బీజేపీ ఎమర్జెన్సీ సమయంలో జనసంఘ్‌గా ఉండీ, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రయత్నం చేసింది. ఇప్పటికీ అదే స్ఫూర్తితో %-% రాజ్యాంగ పరిరక్షణ కోసం బీజేపీ పోరాటం కొనసాగుతుంది.’ “కాంగ్రెస్ పార్టీకి ప్రజల మీద ప్రేమ లేదు, వాళ్లకున్నది కేవలం కుటుంబ పాలన మీద మోజు. ఎమర్జెన్సీ అది చాటిచెప్పింది.” “ఎమర్జెన్సీ అనేది కేవలం ఒక చారిత్రక ఘటన కాదు %-% అది మనకు నిత్యం గుర్తుంచుకోవాల్సిన గుణపాఠం కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే, ప్రజాస్వామ్యానికి మళ్లీ ప్రమాదమే!” ఇది చరిత్ర కాదు %-% హెచ్చరిక రాజ్యాంగాన్ని కాపాడాలంటే, కాంగ్రెస్‌ను తిరస్కరించండి బీజేపీని బలపరచండి %-% ప్రజల పరిరక్షణకు అది ఏకైక మార్గం. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు వేముల నరేందర్ రావు గారు,బిజెపి నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ గారు, జిల్లా ఇంచార్జ్ మాదాగాని శ్రీనివాస్ గౌడ్ గారు, రాష్ట్ర అధికార ప్రతినిధి కట్ట సుధాకర్ రెడ్డి గారు, మాజీ జిల్లా అధ్యక్షులు ఎల్లేనీ సుధాకర్ రావు గారు, బిజెపి రాష్ట్ర , జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్షర కాన్సెప్ట్ స్కూల్ పైన చర్యలు తీసుకోవాలి




**వెల్దండ జూన్25 (పల్లె వెలుగు దినపత్రిక):** వెల్దండ మండల కేంద్రంలో ఈరోజు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో వెల్దండ అక్షర ప్రైవేట్ స్కూల్ వద్ద నిరసన తెలియజేయడం జరిగింది. వెల్దండ %వీజూ% చంద్రుడు గారు స్కూల్ దగ్గర చేరుకొని పరిశీలన చేశారు. ఈ సందర్భంగా %ూణూఖ% రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంతోష్ మాట్లాడుతూ బుక్స్ అమ్మే అనుమతి లేకున్నా వెల్దండ అక్షర కాన్సెప్ట్ స్కూల్లో ప్రిన్సిపాల్ రూమ్లో బహిరంగంగా పుస్తకాలు పెట్టుకొని అమ్ముతున్నారని, కావున ఎంఈఓ గారు స్పందించి స్కూల్ పైన చర్యలు తీసుకోవాలని అన్నారు. మండలంలో గల మిగతా అన్ని ప్రైవేట్ స్కూల్లను %వీజూ% గారు తనిఖీ చేసి అధిక ధరలకు పాఠ్య పుస్తకాలు నోట్ బుక్స్ అమ్ముతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. %వీజూ% గారు స్కూల్ యాజమాన్యానికి సోకాజ్ నోటీస్ ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు కార్తీక్ నితిన్ రామ్ తదితరులు పాల్గొన్నారు.

# అచ్చంపేట మండలం రంగాపూర్ గ్రామంలో బీజేపీ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం






**అచ్చంపేట జూన్ 25 (పల్లె వెలుగు దినపత్రిక) :** అచ్చంపేట మండలం రంగాపూర్ గ్రామంలో మండల అధ్యక్షురాలు కాట్రావత్ జ్యోతి గారి అధ్యక్షతన బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బీజేపీ సంస్థగత తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారి గారుబి పాల్గొన్నారు పార్టీ బలాన్ని గ్రామస్థాయిలో పెంచేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలపై పూర్తి దృష్టి పెట్టాలని నేతలకు సూచించారు. సమావేశంలో నాయకులు, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరాన్ని వారు వివరించారు. బిప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన: పేదలకు గృహ నిర్మాణ సహాయం బిఉజ్వల యోజన: మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు బిస్వచ్ఛ భారత్ మిషన్: గ్రామాల్లో శు భ్రత, పారిశుద్ధ్యం బిజల్ జీవన్ మిషన్: ప్రతి ఇంటికి తాగునీరు అందించే లక్ష్యంతో బిఅయుష్మాన్ భారత్: లక్షలాది పేదలకు ఉచిత ఆరోగ్య సేవలు కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వేముల నరేందర్ రావు గారు, జిల్లా ఇంచార్జి మదగని శ్రీనివాస్ గౌడ్ గారు,పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ గారు, మాజీ జిల్లా అధ్యక్షులు ఎల్లేనీ సుధాకర్ రావు గారు, రాష్ట్ర అధికార ప్రతినిధి కట్ట సుధాకర్ రెడ్డి గారు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంగ్య నాయక్ గారు, రాష్ట్ర కాన్సిల్ సభ్యులు మొక్తల రెనయ్యా గారు, జిల్లా ప్రధాన కార్యదర్శి గంగి శెట్టి నాగరాజు గారు, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు జానకి గారు రంగపూరు గ్రామ 141 బూత్ అధ్యక్షులు సీతారాం నాయక్ సమావేశంలో గ్రామస్థులు, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాలాలో లేఅవుట్

## కూల్చివేసిన రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు



**జూన్ 25. పల్లె వెలుగు దినపత్రిక** దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని అహ్మద్‌గూడ రెవెన్యూ సర్వే నంబర్ 34లో సహజ నీటి ప్రవాహ నాలాని ఆక్రమించి లేఅవుట్ చేశారు. దీంతో కీసర మండల రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు బుధవారం కూల్చివేతలు చేపట్టారు. నాలాని దారి మళ్లిస్తూ ఏర్పాటు చేసిన పైపులను తొలగించారు. నాలాపై నుండి రోడ్డు వేయడంతో రోడ్డుని తవ్వి పైపులను తొలగించారు. చెరువులు నాలాలు కబ్జా చేస్తే కఠిన చర్యలు తప్పవని రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు హెచ్చరించారు.



# బఫర్ నిర్మాణాలు కూల్చేవేసిన అధికారులు




**జూన్ 25. పల్లె వెలుగు దినపత్రిక.**నాగారం మున్సిపాలిటీ పరిధిలోని గోధుమ కుంట రెవెన్యూ సర్వే నంబర్‌లు 144, 145లలో ఎర్రమల్లి వాగు బఫర్‌ని ఆక్రమించి నిర్మించిన నిర్మాణాలను కీసర మండల రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు బుధవారం కూల్చివేశారు. చెరువులు నాలాలు కబ్జా చేస్తే కఠిన చర్యలు తప్పవని రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు హెచ్చరించారు.




# రేపటి నుంచి ఆషాఢ మాసం బోనాలు..!!

## గోల్కొండ అమ్మవారికి మొదటి బోనం

## వచ్చే నెల 21 వరకు జాతర ఉత్సవాలు

## సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళికి పట్టు వస్త్రాలు సమర్పించనున్న సీఎం

## చార్మినార్: ఆషాఢ మాసం బోనాల జాతర

ఉత్సవాలు గురువారం గోల్కొండ శ్రీ జగదాంబ అమ్మవారికి సమర్పించే మొదటి బోనంతో ప్రారం భమవుతున్నాయి. జూలై 13న సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి కి భక్తులు బోనాలు సమర్పించనున్నారు. జూలై 20న పాతబ స్తీతో పాటు నగరంలో అంగరంగ వైభవంగా బోనాల జాతర ఉత్సవాలు జరగనున్నాయి. జూలై 21న పాతబస్తీలో భక్తిశ్రద్ధలతో అమ్మవారి సామూ హిక ఘటాల ఊరేగింపు, తదనంతరం మారు బోనంతో ఈసారి ఆషాఢ మాసం బోనాల జాతర ఉత్సవాలు ముగియనున్నాయి. ఉత్సవాలకు ప్రభుత్వం రూ.20 కోట్ల నిధులను ఇప్పటికే మం జూరు చేసింది. పాతబస్తీలో నిర్వహించే బోనాల జాతరకు మరో రూ.10 కోట్ల నిధులను అదనంగా కేటాయించాలని భాగ్యనగర్ శ్రీ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ ప్రతినిధులు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను కోరారు.

**బంగారు బోనమెత్తనున్న శ్యామల, నిషా క్రాంతి, అవిక** ఉత్సవాల్లో భాగంగా సప్త మాతృకల- సప్త బంగారు బోనం పూజా కార్యక్రమాలను కన్నుల పండువగా నిర్వహించడానికి భాగ్యనగర్ శ్రీ మహ కాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాల యాల ఊరేగింపు కమిటీ సిద్ధమైంది. కాగా.. ఈసారి బంగారు బోనం ఏడు గుళ్లకు కాకుండా.. కేవలం మూడు దేవాలయాలకు మాత్రమే పరిమి తమవుతోంది. గోల్కొండ జగదాంబ అమ్మవా రితో పాటు సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారు, బల్కంపేట ఎల్లమ్మ తల్లికి నిషా క్రాం తి బంగారు బోనాన్ని సమర్పించనుంది. ఇక విజ యవాడ శ్రీ కనకదుర్గమ్మ తల్లికి జోగిని శ్యామల బంగారు బోనాన్ని ఎత్తనుండగా... మరో జోగిని అవికా పెద్దమ్మ తల్లి, చార్మినార్, లాల్ దర్వాజా అమ్మవార్లకు బంగారు బోనాలు ఉమ్మడి దేవాల యాల ఊరేగింపు కమిటీ నిర్వహకుల ద్వారా సమర్పించనున్నారు.

**బంగారు బోనం షెడ్యూల్ ఇలా..**
?? : జూన్ 26న గోల్కొండ అమ్మవారికి సమర్పించే మొదటి బంగారు బోనంతో ఈసారి ఆషాడ మాసం బోనాల జాతర ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. సప్తమాతృకల సప్త బంగారు బోనం కార్యక్రమంలో భాగం గా గోల్కొండ ఆ మ్మవారికి మొదటి బోనం సమర్పించనున్నారు.



# మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం అవగాహన సదస్సు




**మనూరు మండలం జూన్/25/ పల్లె వెలుగు** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండల పరిధిలోని బోరంచ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ ఆధ్వర్యం లో మాదకద్రవ్యాల నిర్మూలన వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు నర్సప్ప,నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టీస్ కమిషన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బైండ్ల కృష్ణ, న్యాలకల్ మండల అధ్యక్షులు నవీన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ ముఖ్య అతిథిగా కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ రాష్ట్ర చైర్మన్ అబ్దుల్ రహీం,మండల విద్యాశాఖాధికారి రాజశేఖర్, స్థానిక ఎస్ఐ కోటేశ్వరరావు, పాల్గొన్నారు.అనంతరం మాదకద్రవ్యాల నిర్మూలన వ్యతిరేక దినోత్సవం పై పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రథమ బహుమతి, ద్వితీయ బహుమతి మండల విద్యాశాఖాధికారి రాజశేఖర్, స్థానిక ఎస్ఐ కోటేశ్వరరావు,నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టీస్ కమిషన్ రాష్ట్ర చైర్మన్, గ్రామ పంచాయతీ కార్యదర్శి చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది.అనంతరం నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టీస్ కమిషన్ రాష్ట్ర చైర్మన్ అబ్దుల్ రహీం,మండల విద్యాశాఖాధికారి రాజశేఖర్, స్థానిక ఎస్ఐ కోటేశ్వరరావు, మాట్లాడుతూ...సమాజంలో ఒక వ్యక్తి చెడు వ్యసనాలకు అలవాటు పడితే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్నేహితులు ఎప్పటికప్పుడు వారిలో వస్తున్న మార్పులను గమనిస్తూ ప్రాథమిక స్థాయిలో గుర్తించినట్లతే వాటి బారి నుంచి వారికి కాపాడవచ్చు అన్నారు. ప్రస్తుత రోజుల్లో అన్ని ప్రాంతాల్లో మత్తు పదార్థాల వినియోగం అధికంగా కావడంతో నేడు ఇది సామాజిక సమస్యగా పరిగణించబడుతోంది. ఇలాంటి సామాజిక. సమస్యను రూపుమాపడంతో అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావల్సి వుంటుందని ఇందులో భాగంగా ఎవరైన గంజాయి లేదా మత్తు పదార్థాల విక్రయాలు, రవాణా, వినియోగం. లాంటి చర్యలకు పాల్పడినట్లుగా.ఎవరిలోనైనా ఉపాధ్యాయులు గమనిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు, సమాచారం అంధించిన వారి వివరాలు గోప్యంగా.ఉంచబడతాయని, కావున గంజాయి రహిత ప్రాంతంగా గుర్తింపబడటంలో ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఎస్ఐ కోటేశ్వరరావు అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బృందం, పాఠశాల విద్యార్థులు, పోలీస్ సిబ్బంది సీనియర్ జర్నలిస్టు విఠల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి దేవాలయానికి అనుబంధంగా భజన మండలి భక్తమండలి రిజిస్టర్ కావాలి



18 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల యువతీ యువకులు సభ్యులు కావాలి దేవాలయ కేంద్రంగా ఆధ్యాత్మిక ధార్మిక సాంస్కృతిక సేవా కార్యక్రమాలు చేయాలి

స్వామి వివేకానందుల వారి బోధనలతో చైతన్యవంతులై హిందూ వీరులుగా కదులుదాం దేవాలయాలు రక్షించుకోవడం ద్వారానే హిందూ ధర్మాన్ని రక్షించుకోగల రాజకీయ జోక్యం లేని స్వతంత్ర దేవాలయ వ్యవస్థ హిందువులకు కావాలి దేవాదాయ ధర్మాదాయ శాఖ స్థానంలో స్వతంత్ర ధార్మిక మండలి ఏర్పాటు చేయాలి దేవాలయ స్థిర చరస్తులను కాపాడాలి దేవాలయాల భూముల ఆక్రమణలను తొలగించాలి ప్రభుత్వం దేవాలయ భూములకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలి రాజకీయ నాయకుల కారణంగానే దేవాలయాలకు భూములు ఆక్రమణలకు గురవుతున్నాయి ప్రతి దేవాలయం ధూపదీప నైవేద్యాలతో కలకలాడాలి %ర %దళితుల దేవాలయ ప్రవేశాన్ని అడ్డుకోవడం హిందూ ధర్మానికి ద్రోహం చేయడమే. అన్ని దేవాలయ ల పరిసరాల్లో అన్యమత ప్రచారాన్ని నిషేధించాలి హిందూ ధార్మిక సంస్థలను విద్యార్థి వసతి గృహాలుగా అనాథ శరణాలయాలుగా మార్చాలి ప్రతి దేవాలయం ధూపదీప నైవేద్యాలతో కళకళలాడాలి అర్చకులు క్షేమంగా ఉంటే సమాజం క్షేమంగా ఉంటుంది

దళితుల దేవాలయ ప్రవేశాన్ని అడ్డుకోవడం హిందూ ధర్మానికి ద్రోహం చేయడమే మనమంతా హిందువులమే అయినా దేవాలయాలు శిథిలమవుతున్నాయి మన బాధ్యతారహితమే అందుకు కారణం కాదా దేవాలయమే ఒక సాంఘిక సంక్షేమ పథకం దేవాలయాల పైన మాత్రమే ప్రభుత్వాల పెత్తనం వద్దు ప్రతి దేవాలయం%ొ %హిందూ ధర్మ రక్షణ ప్రచారం చేయాలి – హిందూ అధ్యయన కేంద్రం కావాలి బాల సంస్కార కేంద్రం విధిగా నిర్వహించాలి పండగ సెలవులలో ఆటల పోటీలు భజన పోటీలు నిర్వహించాలి గ్రామంలో ఏదో ఒక సేవా కార్యక్రమాన్ని నిర్వహించాలి – గ్రామానికి దేవాలయం సర్వరోగ నివారిణి అమృతభాండం హిందూ దేశ ధర్మసాహిత్య కేంద్రం కలిగి ఉండాలి – ఆయుర్వేద మందులు అందుబాటులో ఉండాలి దళితుల దేవాలయ ప్రవేశాన్ని అడ్డుకోవడం ధర్మాన్ని ద్రోహం చేయడమే అస్పృశ్యత పాపం కాకపోతే ప్రపంచంలో మరిది పాపం కాదు దళితులు త్రికరణ శుద్ధిగా హిందువులు ప్రతి దేవాలయంలో %ొ%పురాణ ప్రవచనం జరగాలి – భజన జరగాలిపూలతోట ఉండాలి – మంచినీటి వసతి ఉండాలిగ్రామ సమాచారం ఉండాలి అంటే వృత్తులు వంశాలు గోత్రాలు కుటుంబాలు మొదలగునవి ప్రథమ చికిత్స వసతి ఉండాలి – అంబులెన్స్ ఉండాలికుల దైవాన్ని కొలుచుకుందాం ఇలవేల్పున నిలుపుకుందాం గ్రామదేవతలను పూజించుకుందాం – వనదేవతలకు వందనమందంహిందువుగా జన్మించాం హిందువుగా జీవిద్దాం హిందువుగానే జన్మిద్దాం హిందువుగానే మరణిద్దాంమా ధర్మం గంగనీరు – పరధర్మం ఎండమావివేంకటాద్రిని మించిన క్షేత్రం లేదు – వేంకటేశ్వరునిని మించిన దైవం లేదుకలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వ రుడే మన అందరి ఇలవేల్పు శ్రీనివాసుడేహిందువుగా జీవిద్దాం హిందువుగా మరణిద్దాం యుగయుగాల ధర్మం ఇది తరతరాల మతం మనది ఇలాగే జీవిద్దాం ఇందులోనే కలిసి పోదాం మాతృభాషలో మాట్లాడుకుందాంప్రకృతిని పూజించుకుందాం – పర్యావరణాన్ని రక్షించుకుందాం

# సింగరేణి భవిష్యత్తు కోసం కృషి చేస్తా.





## మందమర్రిలో 14 మంది డిపెండెంట్ లకు నియామక పత్రాల పంపిణీ.

## కార్మిక శాఖ మంత్రి డా", వివేక్ వెంకటస్వామి.

**మంచిర్యాల బ్యూరో జూన్ 25, పల్లె వెలుగు** మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియా జీఎం కార్యాలయంలో ఈరోజు జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మైనింగ్, కార్మిక శాఖ మంత్రి డా. వివేక్ వెంకటస్వామి. 14 మంది బొగ్గుగని కార్మికుల డిపెండెంట్లకు కారుణ్య నియామక పత్రాలను అందజేశారు. మందమర్రి ఏరియా జీఎం దేవేందర్, ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య ల తో కలిసి వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ......"బొగ్గుగని కార్మికులంటే మా కాకా డా. వెంకటస్వామి కి అమితమైన ప్రేమ ఉండేది. ఆయన కేంద్ర కార్మిక మంత్రిగా ఉన్న సమయంలో, నష్టాల్లో ఉన్న సింగరేణి సంస్థ మూసివేయకుండా అప్పటి ప్రధాన మంత్రి పీవీ నరసింహారావు తో చర్చించి, ఎన్టీపీసీ నుంచి రూ.400 కోట్లు రుణం ఇప్పించి సంస్థను ఆదుకున్నారు. లక్షలాది కార్మిక కుటుంబాలకు బాసటగా నిలిచారు." "ఈరోజు సింగరేణి సంస్థ లాభాల బాటలోకి రావడానికి, కార్మికుల క్రమశిక్షణ, కష్టపడి పనిచేయడం ప్రధాన కారణం. తెలంగాణలోనే అతి పెద్ద ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణిని కాపాడుకోవడం మనందరి బాధ్యత"అని మంత్రి అన్నారు. "గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో, సంస్థ అభివృద్ధికి తగిన ప్రయత్నం జరగలేదు. కేవలం నిధుల వాడకానికే పరిమితమైందనీ,ఇకపై కొత్త గనులు, కొత్త ఉద్యోగ అవకాశాలు తీసుకురావడంపై ప్రత్యేక దృష్టి పెడతామని, కేంద్ర ప్రభుత్వం చేపట్టే టెండర్లలో సింగరేణి సంస్థ నేరుగా పాల్గొనగలిగే విధంగా చర్యలు తీసుకుంటామని."మంత్రి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ నియామక పత్రాలు అందుకున్న కుటుంబాలు మంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగావకాశం వారి జీవితాలకు మేలు చేస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.






## హైదరాబాద్‌లో విషాదం.. నిశ్చితార్థమైన టెకీ ఆత్మహత్య

హైదరాబాద్ నగరంలో విషాదకర సంఘటన చోటుచేసుకుంది. మరికొద్ది నెలల్లో వివాహం జరగాల్సిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హఫీజ్‌పేటలో జరిగింది. మృతుడిని అనిల్ అమిత్ చౌద (30)గా గుర్తించారు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, అనిల్ అమిత్ చౌద స్థానికంగా ఉన్న ఒక సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తూ,

హఫీజ్‌పేటలో తన తల్లిదండ్రులతో కలిసి నివసిస్తున్నాడు. అతనికి ఇటీవల ఓ యువతితో నిశ్చితార్థం జరిగింది. ఈ ఏడాది నవంబర్‌లో వారి వివాహం జరిపించేందుకు కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. మంగళవారం రాత్రి అనిల్ తన గదిలోకి వెళ్లిన తరువాత ఎంతకీ బయటకు రాకపోవడంతో తల్లిదండ్రులకు అనుమానం కలిగింది.

తలుపు తట్టినా స్పందన లేకపోవడంతో, వారు తలుపులు బద్దలుకొట్టి లోపలికి వెళ్లి చూడగా, అనిల్ సీలింగ్ ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించాడు. ఆ దృశ్యం చూసిన తల్లిదండ్రులు తీవ్ర దిగ్భ్రాంతికి గురై, కన్నీరుమున్నీరుగా విలపించారు.

# విద్యతోటే విద్యార్థులకు భవిష్యత్తు.

## కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి.



**మంచిర్యాల బ్యూరో జూన్ 25, పల్లె వెలుగు** మంచిర్యాల జిల్లా, మందమర్రి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో స్వర్గీయ అసోసియేట్ ప్రొఫెసర్ జి. లింగయ్య, స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఈరోజు నిర్వహించిన విద్యాభివృద్ధి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, గనుల శాఖ మంత్రి డా. గడ్డం వివేక్ వెంకటస్వామి, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ... విద్యతోనే ప్రతి ఒక్కరు తమ జీవిత లక్ష్యాలను చేరుకుంటారని, విద్యాభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందనీ మంత్రి అన్నారు. లింగయ్య స్థాపించిన స్వచ్ఛంద సంస్థ నిరంతరంగా విద్యాసేవల పరంగా చేస్తున్న కృషి ప్రశంసనీయం. ఈ సంస్థ ద్వారా వేలాది మంది విద్యార్థులకు మానవీయతతో పాటు సమాజసేవ భావన కలుగుతోందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాల మెరుగుదల, బాలికల విద్యపై ప్రత్యేక దృష్టి సారించడం ద్వారా సమానత్వాన్ని కాపాడేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, బోధన సిబ్బంది, లింగయ్య స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



## మాజీ సర్పంచ్ దాసరి శంకరయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### శంకరయ్య కుటుంబానికి ప్రభుత్వం 1 కోటి రూాలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలి

### రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి



**నాగర్ కర్నూల్ జిల్లా జూన్ 25 (పల్లె వెలుగు దినపత్రిక)** గ్రామపంచాయతీలలో ఎన్నో అభివృద్ధి పనులు చేసి పెండింగ్ బిల్లులు అందక మాజీ సర్పంచులు పడుతున్న బాధలు వర్ణనాతీతం అని సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెండింగ్ బిల్లుల విడుదలకు రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకునే నాధుడు కరువయ్యారని వాపోయారు. జగిత్యాల జిల్లా, గొల్లపల్లి మండలం, బి బి రాజు పల్లి మాజీ సర్పంచ్ తన గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసి సుమారు 10 లక్షల వరకు అప్పుల పాలయ్యాడు. పెండింగ్ బిల్లుల విడుదలకు అధికారుల,ప్రభుత్వ పెద్దల చుట్టూ ఎన్ని ప్రదక్షిణలు చేసిన ఫలితం దక్కకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. చికిత్స పొందుతూ చివరకు మృత్యువాత పడ్డాడు. గ్రామాలలో సర్పంచులు చేసిన పనులకు మాత్రమే బిల్లులు అడుగుతున్నారని ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. తెలంగాణ వ్యాప్తంగా నేటికీ బిల్లులు అందక ఎందరో సర్పంచులు తీవ్ర నిరాశకు గురవుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. దాసరి శంకరయ్య కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని మృతుడి కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

## కీసర 108 అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ

### – నూతన ప్రొగ్రాం మేనేజర్ భూమా నాగేందర్

**జూన్ 25. పల్లె వెలుగు దినపత్రిక** మేడ్చల్ జిల్లా కీసర మండల పరిధిలోని కీసర ప్రభుత్వ హాస్పిటల్ లో ఉంటున్న 108 వాహనాన్ని మేడ్చల్ జిల్లా నూతన ప్రొగ్రాం మేనేజర్ భూమా నాగేందర్ గారు ఆకస్మిక తనిఖీ చేశారు, కీసర ప్రభుత్వ హాస్పిటల్ ఆవరణలో ఉన్న 108 వాహన సిబ్బంది పనితీరును పరిశీలించారు, అత్యవసర సమయంలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించే పరికరాలు, వాటి పనితీరును గురుంచి 108 సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు,అత్యవసర మందుల స్టాక్ రికార్డును పరిశీలించారు, క్షత–గాత్రులకు మరియు రోగాలకు వైద్యం అందిస్తున్నా వైద్య పరికరాలను పరీక్షించి వాటి పనితీరును తెలుసుకున్నారు, కీసర 108 అంబులెన్స్ లో అన్ని రకాల వైద్య పరికరాలు, మరియు అత్యవసర మందులు అందుబాటులో ఉన్నాయి అని వారు తెలిపారు, కీసర 108 సిబ్బంది పనితీరు బాగుందని మెచ్చుకున్నారు, అత్యవసర పరిస్థితుల్లో ఉన్న డెలివరీ మహిళలకు అంబులెన్స్ లోనే ప్రసవము చేయటం, మరియు క్షత–గాత్రులకు సరైన సమయంలో చికిత్స చేసి ప్రాణాలు కాపాడిన కీసర 108 సిబ్బంది ఈ.ఏం.టి చిత్రం రవి, పైలట్. రాంబాను అభినందించారు,



## తాడ్వాయి మండల ఆంధ్రజ్యోతి రిపోర్టర్ శ్రీకాంత్ రెడ్డి పై కాంగ్రెస్ నాయకులు దాడిని తీవ్రంగా ఖండించిన ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు .



**ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 25 ( పల్లె వెలుగు న్యూస్)**

ఇందిరమ్మ ఇండ్ల మంజూరిలో అవకతవకల గురించి ఆంధ్రజ్యోతి పత్రికలో వార్త రాసినందుకు కాంగ్రెస్ నాయకులు జీర్ణించుకోలేక ఆంధ్రజ్యోతి రిపోర్టర్ శ్రీకాంత్ పై దాడి చేయడం చానా దారుణమని ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని లక్ష్మణ్ బాబు అన్నారు. అనంతరం లక్ష్మణ్ బాబు ఆంధ్రజ్యోతి రిపోర్టర్ శ్రీకాంత్ రెడ్డి కి ఫోన్ ద్వారా మాట్లాడి విషయాలు తెలుసుకోవడం జరిగింది.. అధికారంలో ఉండి ప్రతిపక్షాలను గొంతు నొక్కాలని చూస్తున్న కాంగ్రెస్ నాయకులు, సమాజంలో జరుగుతున్న అవకతవకలను, లోపాలను వెలికి తీసే జర్నలిస్టులపై సైతం దాడులు చేయడం హేయమైన చర్యఅని మండిపడ్డారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, రాబోవు రోజులలో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. విధి నిర్వహణలో ఉండే జర్నలిస్టులపై దాడులు చేయడం అప్రజాస్వామ్యక చర్య అని దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని లక్ష్మణ్ బాబు డిమాండ్ చేశారు.

# ఐజీ ఆగ్రహం దేనికి? ఇల్లెందు సీఐ సస్పెన్షన్ వెనుక కారణం ఏంటి..!?

**ములుగు జిల్లా బ్యూరో )( పల్లె వెలుగు జూన్ 25 :**

విధినిర్వహణలో అవినీతి, అక్రమాలకు పాల్పడిన అనేక మంది ప్రభుత్వ ఉద్యోగులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవడం సహజమే. ఈ అంశంలో ఒక్కో ఉన్నతాధికారి తీసుకునే చర్య ఒక్కోరకంగా ఉంటుంది. ముఖ్యంగా పోలీస్ శాఖలో తీసుకునే చర్యలు ప్రజల్లో తీవ్ర చర్చనీయాంశమవుతుంటాయి. బుధవారం సస్పెన్షన్ వేటు పడిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు సీఐ బత్తుల సత్యనారాయణ ఏం చేశారు? మల్టీ జోన్-1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి ఆగ్రహానికి కారణమేంటి? ఇదీ ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే కాదు మల్టీ జోన్-1 పరిధిలోని పోలీసు వర్గాల్లో సాగుతున్న చర్చ. సత్యనారాయణ సస్పెన్షన్ కు దారి తీసిన కారణాన్ని వివరిస్తూ.. 'భార్యాభర్తల మధ్య వివాదం కేసులో భర్త తల్లిదండ్రులతో దురుసుగా ప్రవర్తించి వారి హక్కులకు భంగం కలిగించినందుకు గాను' సీఐపై ఈ చర్య తీసుకున్నట్లు భద్రాద్రి జిల్లా ఎస్పీ కార్యాలయం స్పష్టం చేసింది. ఇంతకీ ఇల్లెందు సీఐ సత్యనారాయణ దురుసు ప్రవర్తన ఏమిటి? అసలేం జరిగింది? అసలు విషయంలోకి వెడితే.. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. డల్లాస్ లో ఉండే ఇల్లెందుకు చెందిన ఎన్ఆర్ఐ నవీన్ రెడ్డితో హైదరాబాద్ చెంగిచెర్లకు చెందిన శ్రావ్య అనే యువతికి 2022లో వివాహం జరిగింది. వీరి దాంపత్య జీవనంలో ఇప్పటివరకు సంతానం కలగలేదు. దీంతో శ్రావ్యను నవీన్ రెడ్డి పుట్టింటికి పంపాడు. సంతానం కలిగే అవకాశం లేదని కారణం చెబుతూ ఆమెను ఇండియాకు పంపాడు. ఈ అంశంలో శ్రావ్య 'వరకట్న వేధింపుల' పేరుతో పాల్వంచ పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసును అక్కడి పోలీసులు కొత్తగూడెం పోలీసులకు బదిలీ చేసినట్లు తెలిసింది. ఇదే సమయంలో శ్రావ్య బంధువుగా ప్రచారం జరుగుతున్న కొత్తగూడేనికి చెందిన ఓ రాజకీయ నాయకుడి జోక్యంతో ఫిర్యాదుపై ఇల్లెందు సీఐ సత్యనారాయణ తీవ్రస్థాయిలో స్పందించినట్లు తెలుస్తోంది.

**ఇల్లెందు సీఐ సత్యనారాయణ** ఇందులో భాగంగానే నవీన్ రెడ్డి తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి, వాళ్లను లాకప్ లో బంధించినట్లు సమాచారం. లాకప్ లోనే గల కొందరు దొంగలకు 'పోలీసు మర్యాద'ను స్వయంగా వీళ్లకళ్ల ముందే చూపించడంతో నవీన్ రెడ్డి తల్లిదండ్రులు తీవ్రంగా భీతిల్లినట్లు తెలుస్తోంది. ఓ రోజు మొత్తం లాకప్ లో తమకు జరిగిన పోలీసు 'మర్యాద'పై, హక్కుల భంగంపై ఆ తల్లిదండ్రులు ఐజీ చంద్రశేఖర్ రెడ్డిని కలిసి వివరిస్తూ భోరున విలపించినట్లు సమాచారం. తమ కుమారుడు తప్పు చేస్తే తమకు ఈ శిక్ష ఏమిటని ఐజీ ముందు ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. దీంతో తీవ్రంగా ఆగ్రహించిన ఐజీ చంద్రశేఖర్ రెడ్డి నవీన్ రెడ్డి తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చిన రోజునాటి సీసీ ఫుటేజీని తెప్పించుకుని పరిశీలించి, విచారణకు ఆదేశించారు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్ కు చెందిన ఓ ఉన్నతాధికారి సైతం ఈ విషయంలో విచారణ జరిపి ఐజీకి నివేదిక సమర్పించినట్లు తెలుస్తోంది. మొత్తంగా నవీన్ రెడ్డి తల్లిదండ్రుల విషయంలో అతిగా స్పందించిన సీఐ సత్యానారాయణను ఈ పరిణామాల్లోనే సస్పెండ్ చేస్తూ ఐజీ ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం. సస్పెన్షన్ వంటి చర్యలు తీసుకున్న సందర్భాల్లో అందుకు కారణాలను పోలీసు శాఖ బహిర్గతం చేయడం అరుదు. ఈ ఉదంతంలో తీసుకున్న చర్య నేపథ్యాన్ని వెల్లడిస్తూ 'భార్యాభర్తల మధ్య వివాదం కేసులో భర్త తల్లిదండ్రులతో దురుసుగా ప్రవర్తించి వారి హక్కులకు భంగం కలిగించినందుకు గాను' ఐజీ చంద్రశేఖర్ రెడ్డి సీఐ సత్యనారాయణను సస్పెండ్ చేసినట్లు ఎస్పీ కార్యాలయం స్పష్టంగా తన ప్రకటనలో తెలియచేయడం జరిగింది



## పాత్రికేయుడు . శ్రీకాంత్ రెడ్డి గారిపై దాడి బాధాకరం.

### గ్రామాల్లో కాంగ్రెస్ నాయకుల పెత్తనమే కొనసాగుతుంది.

### తాడువాయి మండల ఆంధ్రజ్యోతి పత్రిక విలేకరి శ్రీకాంత్ రెడ్డి పై దాడి హేయమైన . చర్య..



**ములుగు జిల్లా ప్రతినిధి వెంకటాపూర్ ( రామప్ప) జూన్ 25 ( పల్లె వెలుగు న్యూస్)** వెంకటాపూర్ బారాస పార్టీ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి ములుగు జిల్లా. తాడువాయి మండల కేంద్రం. . ఇందిరమ్మ ఇండ్ల వ్యవహారంలో అవకతవకలు జరిగాయని ఆంధ్రజ్యోతి వార్తా పత్రికల్లో వార్త ప్రచురణ చేసినందుకు జీర్ణించుకోలేని కాంగ్రెస్ నాయకులు ఆంధ్రజ్యోతి రిపోర్టర్ శ్రీకాంత్ రెడ్డి పై దాడి బాధాకరం. బుధవారం వెంకటాపూర్ మండల కేంద్రంలో పత్రికా విలేకరుల సమావేశంలో లిమండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి మాట్లాడుతూ శ్రీకాంత్ రెడ్డి పై దాడి చేయడం హేయమైన చర్య అని ఈ దాడిని మండల పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. విధి నిర్వహణ లో ఉన్న విలేకరులపై దాడులు చేయడం సిగ్గుచేటని దాడికి పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలని రమణారెడ్డి మండిపడ్డార ఈ సమావేశానికి హాజరైన ములుగు జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ గోవింద నాయక్ మాట్లాడుతూ సమాజంలో ఎవరు తప్పు చేసినా ప్రజలకు తెలిపే బాధ్యత పాత్రికేయులపై ఉంటుందని అన్నారు. ప్రజాస్వామ్యంలో పాత్రికేయులకే స్వేచ్ఛ లేక పోతే సామాన్య ప్రజల పరిస్థితి ఈ ప్రభుత్వంలో ఏమిటని ఆయన ప్రశ్నించారు. రౌడీ పరిపాలన కొనసాగిస్తుంటే చూస్తూ ఊరుకోలేమని తప్పును సరిదిద్దుకోకపోతే ప్రజలతో కలిసి ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. రాబోవు రోజుల్లో ములుగు జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలుతగిన గుణపాఠం చెప్తారని అన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు సాద యాదగిరి. భాష వేణి జ్ఞానేందర్. గడ్డమీద దేవేందర్ .మాజీ ఎంపీటీసీలు దగ్గు ప్రభాకర్ రావు . పి వీరమల్లు గౌడ్. ఎస్సీ సెల్ ములుగు జిల్లా అధ్యక్షులు రామిండ్ల రాజేందర్. సీనియర్ మెట్టు సురేష్. మండల మాజీ కోఆప్షన్ సభ్యులు జహీర్ పాషా .ప్రముఖులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# ప్రజలు మనపై బాధ్యత పెట్టారు, కష్టపడి ప్రజా సమస్యలు పరిష్కరించాలి

**మచిలీపట్నం అంటే టీడీపీ, టీడీపీ అంటేనే మచిలీపట్నం**

**పార్టీ నేతలు కష్టకాలాన్ని మర్చిపోకూడదు**

**కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమాన్ని జులై 2 నుంచి ఇంటింటికీ తీసుకెళ్లాలి**

**ఈ ఏడాది నిరుద్యోగ భృతి అందిస్తాం**

**వైసీపీ నేతలు ఇప్పటికీ అహంకారపూరితంగా మాట్లాడుతున్నారు**

**మచిలీపట్నం నియోజకవర్గ టీడీపీ నేతలు, కార్యకర్తలతో సమన్వయ సమావేశంలో మంత్రి నారా లోకేష్**



**మచిలీపట్నం: చీఫ్ బ్యూరో జూన్ 25 పల్లె వెలుగు**

ప్రజలు మనపై బాధ్యత పెట్టారని, కష్టపడి ప్రజాసమస్యలు పరిష్కరించాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మచిలీపట్నం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నేతలతో మంత్రి నారా లోకేష్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మచిలీపట్నం అంటే తెలుగుదేశం పార్టీ, తెలుగుదేశం పార్టీ అంటేనే మచిలీపట్నం. ఇక్కడ ఎప్పుడైతే గెలిచామో అప్పుడే రాష్ట్రవ్యాప్తంగా విజయం సాధించాం. మంత్రి కొల్లు రవీంద్రపై గత ప్రభుత్వంలో ఎన్ని అక్రమ కేసులు పెట్టి వేధించినా టీడీపీ కోసం, చంద్రబాబునాయుడు కోసం నిలబడ్డారు. మచిలీపట్నంలో అక్రమ కేసులతో ఎంత వేధించినా పార్టీ పిలుపునిచ్చిన అన్ని?? కార్యక్రమాల్లో పాల్గొని విజయాన్ని సాధించి పెట్టిన కార్యకర్తలకు నమస్కారాలు.

**పార్టీ నేతలు కష్టకాలాన్ని మర్చిపోకూడదు** నేను ఈ రోజు మచిలీపట్నం వస్తుంటే అడుగడుగునా పోలీసులు ఉన్నారు. మనపై అక్రమ కేసులు పెట్టిన వారే మనకు సెల్యూట్ కొట్టారంటే అదీ ప్రజాస్వామ్య గొప్పదనం. చంద్రబాబు గారి మొండిధైర్యం మామూలుది కాదు. 1996లో రాజమండ్రి సెంట్రల్ జైలును ఆధునీకరించిన వ్యక్తి. 2014-19 మధ్య చంద్రబాబు గారు కట్టిన బ్లాక్ లోనే ఆయనను అక్రమంగా నిర్బంధించారు. జైలు నుంచి చంద్రబాబునాయుడు గారు పులిలా బయటకు వచ్చారు. అధికారంలో ఉన్నప్పుడు మనకు సెల్యూట్ లు కొడతారు. పార్టీ నేతలు కష్టకాలాన్ని మర్చిపోకూడదు. పార్టీ కోసం కంటిచూపు పోగొట్టుకున్న చెన్నుపాటి గాంధీ, మంజులారెడ్డి, అంజిరెడ్డి తాత, తోట చంద్రయ్యలే మనకు ఆదర్శనం. అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలా వ్యవహరించాలి. మన సమస్యల్ని మనమే పరిష్కరించుకుందాం. అంతర్గతంగా పోరాడాలి. జగన్ రెడ్డిపై కంటే మూడు రెట్లు ఎక్కువగా పార్టీలో పోరాడా. పార్టీ ఒక్కసారి నిర్ణయం తీసుకున్న తర్వాత అందరూ కట్టుబడి ఉండాలి.

**ఈ ఏడాది నిరుద్యోగ భృతి అందిస్తాం** దేశంలో ఏ పార్టీకి రానివిధంగా 94శాతం సీట్లు కూటమి కైవసం చేసుకుంది. ప్రజలకు మనం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చెప్పుకోవాలి. మెగా డీఎస్సీ ద్వారా 16వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తున్నాం. పెద్దఎత్తున కంపెనీలను తీసుకువచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం. ఈ ఏడాది నిరుద్యోగ భృతి మొదలుపెడుతున్నాం. భూమి కన్నా ఎక్కువ భారం మోసేది మహిళ. వారిని గౌరవించాలనేది టీడీపీ నినాదం. మహిళలను గౌరవించాలనేది ముందు మన ఇంట్లో మొదలవ్వాలి. 50శాతం పనులు మగవారు, 50శాతం పనులు ఆడవారు చేయాలని పాఠ్యాంశాల్లో పెట్టాం. జులై 5న మెగా పేరెంట్స్-టీచర్ మీటింగ్ లో తల్లుల ఆశీర్వాదం తీసుకోవాలి. ఏటా 3 సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నాం. ఇప్పటి వరకు 2 కోట్ల సిలిండర్లు అందించాం. ప్రతి నాలుగు నెలలకు ఒకసారి సబ్సీడీ మొత్తాన్ని మహిళల అకౌంట్లలో జమచేస్తాం. దేశంలో ఎక్కడా ఇవ్వని విధంగా వృద్ధాప్య పెన్షన్ రూ.4వేలు, దివ్యాంగ పెన్షన్ రూ.6వేలు, పూర్తిగా అంగవైకల్యం ఉన్నవారికి రూ.15వేలు పెన్షన్ అందిస్తున్నాం.

**కూటమి ప్రభుత్వ అభివృద్ధిని జులై 2 నుంచి ఇంటింటికీ తీసుకెళ్లాలి**

కూటమి ప్రభుత్వ అభివృద్ధిని గడపగడపకు తీసుకెళ్లాలి. జులై 2 నుంచి సుపరిపాలనలో-తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా డోర్ టూ డోర్ ప్రచారం చేయాలి. పార్టీ కోసం పనిచేసిన వారికి తగిన గుర్తింపు ఇస్తాం. ఇకపై ప్రతి ఒక్కరు నియోజకవర్గ పర్యటనల్లో ముందుగా కార్యకర్తలతో సమావేశం నిర్వహించాలి. కృష్ణా యూనివర్సిటీ స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన నేను అది చూసుకుని వెళ్లకుండా ముందుగా కార్యకర్తలతో సమావేశం అయ్యాను. ఇకపై నేతలందరూ నియోజకవర్గ పర్యటనల్లో కార్యకర్తలతో భేటీ కావాలి. వైసీపీ నేతలు ఇప్పటికీ అహంకారపూరితంగా మాట్లాడుతున్నారు వైసీపీ నేతలు ఇప్పటికీ అహంకారపూరితంగా మాట్లాడుతున్నారు. ప్రతిపక్ష నేత ఇప్పటికీ ప్రజలను కలుసుకోవడం లేదు. కార్యకర్తలను కలవడం లేదు. రెడ్ బుక్ పేరు చెబితేనే ఒకరికి గుండెపోటు వచ్చింది, మరొకరికి బాత్ రూమ్ లో జారి చేయి విరిగింది. మేం చట్టప్రకారం ముందుకు వెళ్తున్నాం. పార్టీ నేతలు, కార్యకర్తలకు అహంకారం వద్దు. సౌమ్యంగా ఉండాలి. అందరికీ అందుబాటులో ఉండాలి. ప్రజలు మనపై బాధ్యత పెట్టారు. ఒళ్లు దగ్గర పెట్టుకుని పనిచేయాలి. కష్టపడి ప్రజల సమస్యలను పరిష్కరించాలి.

**ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్ నడుస్తోంది**

ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్ నడుస్తోంది. కేంద్ర సహకారం వల్లే మనం ముందుకు వెళ్లగలుగుతున్నాం. ఏపీ అన్ని కోరికలను ప్రధాని నరేంద్ర మోదీ గారు తీరుస్తున్నారు. ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖలో 3 లక్షల మంది యోగసనాలతో గిన్నీస్ బుక్ రికార్డ్ సృష్టించి మోదీ గారికి కానుకగా ఇచ్చాం. కూటమి పార్టీలు కలిసికట్టుగా పనిచేస్తాయి. కూటని బలోపేతం చేద్దాం. ప్రభుత్వం, పార్టీ జోడెద్దుల బండి. రెండింటినీ నడిపేందుకు కష్టపడి పనిచేస్తున్నామన్నారు. మాటల్లో కాకుండా చేతల్లో కార్యకర్తలను గౌరవిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్రతో పాటు మచిలీపట్నం పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, జిల్లా ఇంఛార్జ్ మంత్రి వాసంశెట్టి సుభాష్, జోనల్ ఇంఛార్జ్ మంతెన సత్యనారాయణ రాజు, మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్, నియోజకవర్గ పరిశీలకులు ఎల్. సాయిరాం ప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**కీసర. జూన్ 25 పల్లె వెలుగు దినపత్రిక.** వానాకాలం రైతు భరోసా రైతుల ఖాతాల్లో తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు జమ చేసి రికార్డు సృష్టించిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం 'రైతు పండుగ ' పేరుతో సంబురాలు నిర్వహిస్తున్న సందర్భంగా కీసర మండలంలోని ప్రధాన చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి రైతు భరోసా సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వారు మాట్లాడుతూ.. ఇచ్చిన మాట ప్రకారం 9 రోజుల్లో రూ. 9 వేల కోట్లు నగదు బదిలీ చేయడం రాష్ట్ర చరిత్రలోనే అరుదైన రికార్డు అని, ఈ ఘనత సీఎం రేవంత్ రెడ్డి కే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కీసర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోళ్ల కృష్ణ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రామిడి విజయ్ రెడ్డి, జూపల్లి రవీందర్, తుంగ ధర్మేందర్, రమేష్ గుప్తా, పన్నాల బుచ్చిరెడ్డి, ముద్దం వెంకటేష్ యాదవ్, పోషవైన రాజు యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




## వైపిపిఎం విద్యార్థుల విజయకేతనం



**ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 25 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ పట్టణంలోని వైపిపీఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2025 - పదవ తరగతి విద్యార్థులు ఎస్ అలీ అబ్బాస్ షేక్ ఉమర్ లు ఐ ఐ ఐ టీ ఇడుపులపాయ మరియు శ్రీకాకుళంలో సీట్లు సాధించారని ప్రధాన ఉపాధ్యాయులు పి వీర రాఘవయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపా ఉపాధ్యాయులు ఆ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మరియు ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.

# పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఈఓ కాలేరు యాదగిరి.





## విద్యార్థుల నమోదు మరింత పెంచాలని పిలుపు.

## వెంక్య తండాలో విద్యార్థుల ప్రత్యేక నమోదు కార్యక్రమం నిర్వహణ.

కేసముద్రం, జూన్ 25(పల్లె వెలుగు :కేసముద్రం మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి బుధవారం మండలంలోని యుపీఎస్ అన్నారం, ఎంపీపీఎస్ ధర్మారం తండ, ఎంపీపీఎస్ తాళ్లపూసపల్లి పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్నారం పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతం మరింత పెంచేందుకు పాఠశాల ప్రధానోపాధ్యా యులు బత్తుల శ్రీధర్, ఉపాధ్యాయులతో కలిసి ఉదయం గంటలకు గ్రామ శివారులోని వెంక్య తండాకు వెళ్లి ప్రైవేటు పాఠశాలలకు వెళుతున్న పిల్లల తల్లిదండ్రులను కలిసి సమావేశపరిచి, ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మధ్యాహ్న భోజనంతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు అందించబడతాయని తెలిపారు. సకల సౌకర్యాలు ఉన్న ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులను పంపించి ప్రైవేటు పాఠశాలల ఆర్థిక దోపిడి నుండి రక్షించుకోవాలని ఎంఈఓ కాలేరు యాదగిరి తల్లిదండ్రులను కోరగా తల్లిదండ్రులు మద్దతు పలికి ప్రభుత్వ పాఠశాలకే పిల్లలను పంపిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎంఈఓ కాలేరు యాదగిరి యుపిఎస్ అన్నారం, ఎంపీపీఎస్ ధర్మారం తండ, తాళ్లపూసపల్లి పాఠశాలల రికార్డులు, బడిబాట కార్యక్రమాల నివేదికలను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్ఎంలు బత్తుల శ్రీధర్, నాగనబోయిన వెంకటేశ్వర్లు, బి.ప్రమీల, ఉపాధ్యాయులు శ్రీనివాస శర్మ, భద్రయ్య, సోనీ, సత్యనారాయణ, రత్నకుమారి, దీపిక, డి.విజయ్ కుమార్, రణదీప్, రవి తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో చీకటి అధ్యాయానికి 50 ఏళ్ళు.





## సంవిధాన్ హత్యా దివస్ సందర్భంగా అంబేద్కర్ కు వినతి పత్రం అందజేత.

కేసముద్రం, జూన్ 25పల్లె వెలుగు భారత ప్రజాస్వామ్య చరిత్రలో నాటి ప్రధాని ఇందిరా గాంధీ దేశంలో విధించిన ఎమర్జెన్సీ చీకటి అధ్యాయానికి సరిగ్గా బుధవారంతో 50 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు ఉప్పునూతుల రమేష్ ఆధ్వర్యంలో 'రాజ్యాంగ హనన దినం' (సంవిధాన్ హత్యా దివస్) కార్యక్రమం బుధవారం మండల కేంద్రంలో నిర్వహించారు. రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి, అధికార దుర్వినియోగంతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి, ప్రజాస్వామ్యవాదుల గృహ నిర్బంధంతో 50 ఏళ్ళ నాటి కాంగ్రెస్ రచించిన దమనకాండను నిరసిస్తూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి లాంగ్ లివ్ డెమోక్రసీ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు ఉప్పునూతుల రమేష్ మాట్లాడుతూ 1975 జూన్ 25న అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ దేశంలో తన అధికారాన్ని కాపాడుకోవటం కోసం న్యాయస్థానం ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా ఎమర్జెన్సీ విధించి అనేక నల్ల చట్టాలు తీసుకొచ్చి ప్రజలను క్రూరహింసలకు గురిచేసి దేశం మొత్తాన్నే జైళ్లుగా మార్చిన రోజులని అన్నారు. అన్ని ప్రాథమిక హక్కులను రద్దు చేసి, ప్రతిపక్ష నాయకులందరిని రాత్రికి రాత్రే మీసా కింద అరెస్ట్ చేసి 21 నెలల పాటు వాళ్లను జైళ్లలో పెట్టి, రాజ్యాంగాన్ని, పార్లమెంట్ ను తన చెప్పుచేతల్లో ఉంచుకుని రాజ్యాంగాన్ని దుర్వినియోగం చేసారని, అంబేద్కర్ రాజ్యంగా స్ఫూర్తికి విఘాతం కల్పించారని అన్నారు. దేశంపై అత్యవసర పరిస్థితిని విధించడం ద్వారా ప్రజాస్వామ్య ఆత్మ గొంతు కోశారని, అలాంటి కాంగ్రెస్ నాయకులు రాజ్యాంగాన్ని పట్టుకొని ఊరంతా తిరగడం సిగ్గు చేటన్నారు. సంవిధాన్ హత్య దివస్ పాటించడం వల్ల ప్రతి భారతీయుడిలో వ్యక్తిగత స్వేచ్ఛ, ప్రజాస్వామ్య రక్షణ యొక్క శాశ్వత జ్వాల వెలుగులో నిలిచి ఉంటుందని, తద్వారా కాంగ్రెస్ వంటి నియంతృత్వ శక్తులు ఆభయానక సంఘటనలు పునరావృతం కాకుండా నిరోధిస్తుందని కూడా అన్నారు. చట్టాలను గౌరవిద్దాం – రాజ్యాంగాన్ని కాపాడుకుందాం – దేశాన్ని ప్రేమిద్దాం – సంఘటితంగా ఉందాం – అంతర్గత, బహిర్గత, శత్రువులను ఎదుర్కొందాం – భారతమాతకు వందనమందాం అని పిలిపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా కోశాధికారి ఓలం శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు రడం వెంకన్న, సహాయ కార్యదర్శి ఆర్ వెంకటాచారి, మండల ప్రధాన కార్యదర్శులు బోగోజు నాగేశ్వరచారి, బోనగిరి ఉపేందర్, గాంతి వెంకట్ రెడ్డి, కోశాధికారి లెంకలపల్లి శ్రీనివాస్, నాయకులు జుజ్జూరు వీరభద్రచారి, బొల్లోజు వీరన్న , సింగంశెట్టి మధుకర్, కాసోజు కృష్ణమాచారి, వేం సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజ్, టీచింగ్ హాస్పిటల్ లో సౌకర్యాలను పరిశీలించిన...





## ఎండి టిజిఎంఎస్ఐడిసి జి. ఫణిందర్ రెడ్డి, ఐ ఏ ఎస్

ములుగు జిల్లా బ్యూరో( పల్లె వెలుగు ) జూన్ 25: బుదవారం ప్రభుత్వ వైద్య కళాశాలలో తనిఖీలలో భాగంగా స్థానిక ప్రభుత్వ మెడికల్ కాలేజీ, ఆస్పత్రిని రాష్ట్రం నుండి విచ్చేసిన పరిశీలక బృందం ఎండి టిజిఎంఎస్ఐడిసి జి. ఫణిందర్ రెడ్డి, ఐ ఏ ఎస్, డాక్టర్ రాజారావు ప్రిన్సిపాల్ ఉస్మానియా మెడికల్ కాలేజ్ , మెంబర్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ వరంగల్,టీజీ ఎమ్మెస్ ఐ డి సి ఇంజనీర్, జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ తో కలసి సౌకర్యాల గురించి సేవలను పరిశీలించారు. ఈ యొక్క పరిశీలక బృందం వైద్య కళాశాలలో ఎన్ ఎం సి నిబంధన సంబంధించి అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఉన్నాయా లేవా విషయాలపై క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలోని బయోక్ కెమిస్ట్రీ , డిమాన్స్ట్రేషన్ రూమ్, ఫిజియాలజీ ,ఫిజియాలజీ ల్యాబ్, హిస్టాలజీ ల్యాబ్ , డిస్సెక్షన్ హాల్, మ్యూజియం, ఎంబ్లెమింగ్ రూమ్, ఇస్టో పేతాలజీ ల్యాబ్, గర్ల్స్ బాయ్స్ హాస్టల్స్ ,లెక్చర్ హాల్ వన్ ,లెక్చర్ హాల్ టు , లైబ్రరీ మొదలగు అన్ని డిపార్మెంట్లను ప్రత్యేకంగా పరిశీలించి వాటికి సంబంధించి వివరాలను ప్రిన్సిపల్ డాక్టర్ మోహన లాల్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ లక్పతి అన్ని రంగాల వివరాలను తెలిపారు. వైద్య కళాశాలలో లేని సౌకర్యాలను గురించి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని, ఎన్ ఎం సి నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని ఆదేశించారు. ఆస్పత్రిలో సేవల గురించి ఆరా తీశారు. జనరల్ ఆస్పత్రిలోని అన్ని ఒపీ, ఐ పి ప్రసవ సేవలను, ల్యాబ్లను, పిల్లల వార్డు పురుషుల మరియు శ్రీల సాధారణ వార్డులను, క్యాజువాలిటీని, ఆపరేషన్ థియేటర్లను వివిధ స్పెషలిస్టుల సేవలను మరియు విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించి ఎన్ ఎం సి నిబంధనలను అనుసరించి లేని సౌకర్యాల కోసం గాను ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని తెలిపారు.

## సింగయ్య మృతి.. జగన్ ర్యాలీలపై నిషేధం విధించాలని వైఎస్ షర్మిల డిమాండ్

జగన్ పర్యటనలు, ప్రదర్శనలు నిషేధించాలని డిమాండ్

రెంటపాళ్ల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో సింగయ్య అనే వ్యక్తి మృతి చెందిన ఘటనపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మరోమారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తీవ్రంగా విమర్శలు గుప్పించారు. ఈ దుర్ఘటనకు వైఎస్ జగన్ మోహన్ రెడ్డిదే బాధ్యత అని ఆమె ఆరోపించారు. గుంటూరులో బుధవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ, సింగయ్య మృతికి జగన్‌కు బాధ్యత లేదా అని షర్మిల ప్రశ్నించారు. "పోలీసులు కేవలం మూడు కార్లకు మాత్రమే అనుమతి ఇచ్చినప్పుడు, వేల మందితో కలిసి జగన్ ఎలా పర్యటన నిర్వహించారు?" అని ఆమె నిలదీశారు. ప్రమాదంలో కారు కింద పడిపోయిన వ్యక్తిని ఏమాత్రం పట్టించుకోకుండా జగన్ తన పర్యటనను కొనసాగించడం దారుణమని షర్మిల అన్నారు. జగన్ గతంలో కూడా అనేక తప్పులు చేశారని, అందుకే ఆయనపై కేసులు నమోదయ్యాయని ఆమె గుర్తు చేశారు.

ఈ ఘటనలో పోలీసుల వైఖరిని కూడా షర్మిల తప్పుపట్టారు. "వేల మందితో నిబంధనలకు విరుద్ధంగా వస్తుంటే పోలీసులు ఎందుకు అడ్డుకోలేదు?" అని ఆమె ప్రశ్నించారు. జగన్ నిర్వహించే ప్రతి పర్యటన జన సమీకరణ, బలప్రదర్శన కోసమేనని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కాదని ఆమె విమర్శించారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు జగన్ ఏ ఒక్క సమస్యను కూడా పట్టించుకోలేదని ఆరోపించారు.

## త్రిబుల్ ఐటీ కి ఎంపికైన కల్వల విద్యార్థిని వెన్నెల



కేసముద్రం, జూన్ 25 పల్లె వెలుగు కల్వల గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని యాసారపు వెన్నెల ఆంధ్ర త్రిబుల్ ఐటీకి ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం బండారు నరేందర్ తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో 600 మార్కులకు గాను 567 మార్కులు సాధించిన వెన్నెల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఒంగోలు క్యాంపస్ కు ఎంపికైందని, జూన్ 23 న ఎంపికైన జాబితా విడుదల చేసినట్లు హెచ్ఎం తెలిపారు. ప్రాథమిక స్థాయి నుండి పదవ తరగతి వరకు కల్వల పాఠశాలలో చదివిన వెన్నెల త్రిబుల్ ఐటీ సీట్ సాధించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ హర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ బృందం రాచకొండ ఏకాంబరం, తండా సదానందం, వి నాగేందర్, రాగి బిక్షపతి,ఎం యాకాంబరం, బి బాలశివరెడ్డి, వి రాజేంద్ర చారి, కే రాములు, మార్గం శ్రీనివాస్, కే పార్వతి, ఎండి జుబేర్ అలీ, ఓడపల్లి రాము, ఫిజికల్ డైరెక్టర్ కొప్పుల శంకర్, జి నాగరాజు, ఏ లింగయ్య తదితరులు వెన్నెలను అభినందించారు.

# కురిసిన వర్షం... రైతన్న హర్షం.



కేసముద్రం, జూన్ 25పల్లె వెలుగు ఎట్టకేలకు కేసముద్రం మండల కేంద్రంలో, గ్రామాలలో బుధవారం కురిసిన వర్షానికి రైతన్నలు హర్షం వ్యక్తం చేశారు. నెల రోజుల క్రితం కురిసిన వర్షానికి రైతులు విత్తనాలు నాటుకున్నారు. తర్వాత వరణుడు ముఖం చాటే చేయడంతో వర్షాలు లేక, విత్తనాలు మొలకెత్తగా రైతులు ఆందోళన చెందారు. వ్యవసాయ బావుల్లో నీరు సౌకర్యం ఉన్నవాళ్లు నీళ్లు పారిస్తూ పంటలను కాపాడుకునే ప్రయత్నం చేశారు. నిలుపారించే వీలు లేని రైతులు వర్షం కోసం ఇప్పటివరకు నిరీక్షించారు. పలు గ్రామాలలో వన భోజనాలు, ఉయ్యాల పాటలతో కోలాటాలు నిర్వహించి వర్షాలు కురవాలని కోరుకున్నారు. బుధవారం కురిసిన వర్షానికి ప్రతి ఒక్కరు సంతోషిస్తూ, పంటలకు అవసరమైన మేరకు వర్షాలు కురవాలని వరుణ దేవుడిని, ప్రకృతిని ప్రతి ఒక్కరు వేడుకున్నారు. వర్షం కురవడంతో నాటిన విత్తనాలు మొలకెత్తుతాయని ప్రతి ఒక్కరు ధీమా వ్యక్తం చేశారు.

# జర్నలిస్టుల పై దాడి హేయమైన చర్య...

## ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడం తప్ప!

ములుగు జిల్లా బ్యూరో :, జూన్ 25( పల్లె వెలుగు : ప్రజా సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కష్టపడుతున్న జర్నలిస్టులపై దాడికి పాల్పడడం హేయమైన చర్య అని ములుగు జిల్లా ఆంధ్రజ్యోతి స్టాఫ్ రిపోర్టర్ బొమ్మనబోయిన పృథ్వీరాజ్ అన్నారు.తాడ్వాయి మండలం ఆంధ్రజ్యోతి రిపోర్టర్ చల్లగొండ శ్రీకాంత్ రెడ్డిపై జరిగిన దాడిని నిరసిస్తూ జిల్లా కేంద్రం లోని కలెక్టర్ కార్యాలయం ఎదుట బుధవారం నల్ల బ్యాడ్జీలు ధరించి జిల్లాలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ జర్నలిస్టులు యూనియన్లకు అతీతంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ... ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి గడపకు చేరవేస్తూ, ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ... ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారదులుగా పనిచేస్తున్న విలేకరులపై దాడి చేయడం అనైతికమైన చర్య అని అన్నారు. నిజాలను నిర్భయంగా రాయడం పత్రికా ధర్మం అని, అలాంటి పత్రిక విలేకరులపై దాడి చేయడం సరికాదన్నారు. సమాజ హితం కోసం విలేకరులు స్వేచ్ఛపూరిత వాతావరణంలో పని చేసే విధంగా ప్రభుత్వాలు పనిచేయాలని కోరారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతరం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో షఫీ అహ్మద్, పిట్టల మధు, బొమ్మనబోయిన పృథ్వీ రాజ్, బైకాని నట్రాజ్, గాధం దేవేందర్, దూడబోయిన రాకేష్, రామ్మూర్తి, గంద్రకోట విష్ణు,సంపత్ సిహెచ్ సి హెచ్.రాజువర్ధన్,సంగ రంజిత్,ఆవుల వెంకన్న,సతీష్, గజ్జి రాజేష్, బానోతు వెంకన్న, గాదె సుమన్, బిక్కునూరి సుమన్, యువరాజ్, భిక్షపతి,సంజీవ్, తడుక హరీష్,పొన్నాల స్వామి బైకని వేణు పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు

# పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇవ్వాలంటూ కలెక్టరేట్ ఎదుట నారాయణపురం గ్రామ రైతుల నిరసన.

## అదనపు కలెక్టర్(రెవెన్యూ) కు వినతి పత్రం అందజేసిన రైతులు.



కేసముద్రం, జూన్ 25(పల్లె వెలుగు :మా గ్రామానికి పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలంటూ మహబూబాబాద్ కలెక్టరేట్ ఎదుట నారాయణపురం గ్రామ రైతులు బుధవారం ఆందోళన చేపట్టి ధర్నా నిర్వహించారు. ఈ మేరకు కలెక్టర్ కి వ్యతిరేకంగా రైతులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ తాము గత 60 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న 1827 ఎకరాల భూములను 2017లో గత ప్రభుత్వం భూ రికార్డుల ప్రక్షాళనలో భాగంగా అటవీ భూములుగా పేర్కొంటూ పట్టాలు రద్దు చేసిందని, 1959 సంవత్సరం లోని 2384 జీవో నెంబర్ ప్రకారం నారాయణపురం గ్రామంలోని భూములను 2021 ఫిబ్రవరిలో రెవెన్యూ పట్టా భూములుగా తేలింది. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో జూన్ 2021లో ఎంజాయ్మెంట్ సర్వే చేసి 1827 ఎకరాల్లో 1633 ఎకరాలు సాగుభూమిగా తెల్చి ఇందులో 633 ఎకరాలకు పట్టాలు ఇచ్చిందని, అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక జీవో 94 జారీ చేసి రైతు పేరు, తండ్రి పేరు అనే చోట వస్తున్న అడవి అనే పదం తొలగించారని కానీ, గ్రామంలో ఎంజాయ్మెంట్ సర్వే నిర్వహించి ఆరు నెలలు గడుస్తున్న అధికారులు పాస్ పుస్తకాల జారీ విషయాన్ని పట్టించుకోవడంలేదన్నారు. ప్రజా ప్రభుత్వం పట్టించు కోవాలని, మా గ్రామంలో రైతులకు పాసుపుస్తకాలు లేకపోవడంతో దాదాపు 700 మంది రైతులకు పంట రుణాలు, రుణమాఫీ, రైతుబంధు, రైతు భీమా ఇతర ప్రభుత్వ పథకాలు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, కలెక్టరేట్ లో సమస్య చెప్పడానికి వస్తే కలెక్టర్ వినకుండా జీవోలు అడుగుతున్నారని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యం వీడి రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు వచ్చేలా ప్రత్యేక చొరవ చూపాలని, ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నూతన భూభారతి చట్టం కింద తమ భూముల సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని, తమ భూములకు పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ అదనపు కలెక్టర్ (రెవెన్యూ)కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ధరావత్ రవి నాయక్, వెంకట్ రెడ్డి, యాకుబ్ రెడ్డి, సంపత్ రెడ్డి, వెంకన్న, భాష, శ్రీను రమేష్, జాను, రాములు, రవికుమార్, రమేష్, వీరన్న, లచ్చు, మాత్రు, జాదు, బాల చందర్, శంకర్, వీరన్న, కిషన్, లక్ పతి, వెంకన్న, లచ్చు, రాంజీ, చందూలాల్, రవీందర్, భీమా, దేవ, రమేష్, బాలాజీ, భాస్కర్, తేజు, రమేష్, శంకర్, బద్య రైతులుపాల్గొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com